ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ : fb.com/vaartha
PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
31-1-2023 మంగళవారం సంపుటి : 28 సంచిక : 361, పేజీలు : 10+4 వెల : 6.50

గ్రూప్-4 దరఖాస్తు గడువు పెంపు 3లో

పాక్ మసీదులో బాంబు పేలుడు: 44 మంది మృతి 5లో

# 3కాదు.. 6న బడ్జెట్



గాంధీ వర్థంతి సందర్భంగా సోమవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ

## నేటి నుంచి పార్లమెంటు

### ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

**న్యూఢిల్లీ, జనవరి 30:** కేంద్ర బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సోమవారం పార్లమెంట్ లైబ్రరీ భవనంలో అఃలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి 27 పార్టీల నుంచి 37మంది నేతలు హాజరయ్యారని పార్లమెంటరీ వ్యవహారాలశాఖమంత్రి ప్రహ్లాద్‌జోషి తెలిపారు. నిబంధనలకు లోబడి తాము ఏ అంశంపైనైనా చర్చకు సిద్ధమని ఆయన అన్నారు. సభా కార్యకలాపాలు సాఫీగా సాగేందుకు ప్రతిపక్ష పార్టీలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అఖిలపక్ష సమావేశంలో ఆయా పార్టీలు పలు అంశాలను ప్రతిపాదించి, వాటిపై చర్చ జరగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. అదానీ గ్రూప్ ≫2



సోమవారం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను ఆహ్వానిస్తున్న మంత్రి వేముల

### అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం షురూ

ప్రభుత్వం, రాజ్‌భవన్ న్యాయవాదుల మధ్య చర్చలు సఫలం

రాజ్‌భవన్‌కు వెళ్లి తమిళిసైని ఆహ్వానించిన మంత్రి వేముల

సమావేశాల్లో మార్పులు, చేర్పులపై సిఎం కెసిఆర్ సమాలోచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి30:** అసెంబ్లీలో బడ్జెట్ సమర్పణపై ఉత్కంఠ వీడింది. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం చేసే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చింది. రాష్ట్ర హైకోర్టు సూచనలతో ప్రభుత్వం,రాజ్‌భవన్ న్యాయవాదుల మధ్య జరిగిన చర్చలు సఫలమయ్యాయి. ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ ప్రవేశపెట్టే అంశం, గవర్నర్ ప్రసంగంపై ఓ స్పష్టత వచ్చింది. బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి అంగీకరించినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. ఫలితంగా రాష్ట్ర బడ్జెట్ సభలో ప్రవేశపెట్టేందుకు ఆమోదం తెలిపే విషయంలో తెలంగాణ ప్రభుత్వం, గవర్నర్ మధ్య ఏర్పడిన సందిగ్ధతకు తెరపడింది. యథావిధిగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడో తేదీ నంచి ప్రారంభం కానున్నాయి. అదే రోజు మధ్యాహ్నం 12.10 గంటలకు అసెంబ్లీలో గవర్నర్ తమిళిసై ప్రసంగించనున్నారు. ఫిబ్రవరి 6వ తేదీన ఉదయం 10-30 గంటలకు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు బడ్జెట్ సమర్పణ చేస్తారు. గవర్నర్ ప్రసంగం ఉండాలన్న తాజా నిర్ణయం నేపథ్యంలో మంత్రులు, అధికారులతో ప్రగతి భవన్‌లో సోమవారం మధ్యాహ్నం నుంచి ముఖ్యమంత్రి ≫2



2లో

శ్రీనగర్‌లో సోమవారం భారత్‌జోడోయాత్ర ముగింపు సభలో రాహుల్ గాంధీ

## ప్రజల బాధలు చూస్తే కన్నీళ్లొచ్చాయి

భారత్‌జోడో యాత్ర ముగింపు సభలో రాహుల్ గాంధీ

# తెలంగాణకు లేని రైల్వే ప్రాజెక్టులు

ఎనిమిదేళ్లుగా కేంద్రం శూన్యహస్తమే

గవర్నర్లను రాజకీయంగా వాడుకుంటున్నారు..

ఐటి మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త:** విభజన హామీలను ఈ చివరి బడ్జెట్‌లోనైనా నెరవేర్చాలని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు డిమాండ్ చేశారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఎన్నో రకాల వాగ్దానాలను కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిందన్నారు. అందులో తెలంగాణకు సంబంధించి ఖచ్చితమైన వాగ్దానాలు చేసిందని వరంగల్ ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, బయ్యారంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు, విద్యా సంస్థల ఏర్పాటు, పారిశ్రామిక కారిడార్‌లు, రాయితీలు ఇస్తామని అనేక రకాల వాగ్దానాలను 2013లో బిల్లు పాసయినపుడు పార్లమెంట్ సాక్షిగా చట్టంలో రూపొందించడం జరిగిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశలో సీట్లు పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సారి ప్రధానమంత్రి మోడి ఫిబ్రవరి ఒకటిన 9వ బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారని ఈ చివరి బడ్జెట్‌లోనైనా నిధులు కేటాయించాలని మంత్రి డిమాండ్ చేశారు. గతప్రభుత్వం మంజూరుచేసిన హైదరాబాద్‌నుంచి సిద్దిపేట,సిరిసిల్ల, మనోహరబాద్ ≫2



సోమవారం సిరిసిల్లలో మీడియాతో మంత్రి కెటిఆర్

### జగిత్యాల మునిసిపల్ చైర్‌పర్సన్ రాజీనామా ఆమోదం

బిఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నట్లు శ్రావణి వెల్లడి 3లో



## నేటి నుంచి పార్లమెంటు

సంస్థల విషయంలో హిండెన్‌బర్గ్ నివేదకపై చర్చ జరగాలని ఆమ్ ఆద్మీ పార్టీ, ఆర్‌జెడి, డిఎంకె, వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. దేశ జనాభాలో 50శాతానికిపైగా వెనకబడిన కులాలవారున్నారని,కులగణన చేపడ్తే వారిఆర్థిక పరిస్థితి అర్థమవుతుందని ఆ పార్టీ పేర్కొంది. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని బిజెడి ప్రతిపాదించింది. దీనికి బిఆర్‌ఎస్, టిఎంసి మద్దతు తెలిపాయి. చైనా దురాక్రమణపై చర్చించాలని బిఎస్‌పి ప్రతిపాదించింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం..భద్రతా కారణాల వల్ల చైనా అంశాన్ని పార్లమెంట్‌లో చర్చించలేమని స్పష్టం చేసింది. బడ్జెట్ తొలి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ప్రారంభమవుతున్నాయి. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రసంగిస్తారు. అదేరోజు దేశ ఆర్థిక సర్వేను ప్రభుత్వం పార్లమెంట్ ముందుంచ నున్నది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెడ్తారు. తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 14 వరకు జరగనున్నాయి. రెండో విడత మార్చి 12న ప్రారంభమై ఏప్రిల్ 6న ముగియనున్నాయి. మొత్తం 27 పని దినాల్లో పార్లమెంట్ సమావేశాలు జరగనున్నట్లు ప్రహ్లాద్‌జోషి పేర్కొన్నారు. గురువారంనుంచి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చజరగనున్నది. ఉభయసభల్లో చర్చ అనంతరం ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై ప్రధాని సమాధానాలివ్వనున్నారు. సోమవారం నిర్వహించిన అఖిలపక్ష భేటీకి కాంగ్రెస్ తరఫున సభ్యులెవరూ హాజరు కాలేదు. మల్లికార్జున్‌ఖర్గే తదితరులు భారత్‌జోడో యాత్ర ముగింపు సభలో పాల్గొనేందుకు వెళ్లినందున హాజరు కాలేకపోయారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

# ప్రజల బాధలు చూస్తే కన్నీళ్లొచ్చాయి

## భారత్‌జోడో యాత్ర ముగింపు సభలో రాహుల్ గాంధీ



సోమవారం శ్రీనగర్‌లో భారత్‌జోడోయాత్ర ముగింపు సందర్భంగా అభిమానులతో రాహుల్



సోమవారం శ్రీనగర్‌లో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ

**శ్రీనగర్, జనవరి 30:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ముగిసింది. గడ్డకట్టే చలి వాతావరణంలో భారత్ జోడో యాత్ర ముగింపు సభను శ్రీనగర్‌లో నిర్వహించారు. ఓవైపు మంచు కురుస్తున్నా లెక్క చేయకుండా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ముగింపు సభ సందర్భంగా శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ..పాదయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సహకారం చూసి తనకు కళ్లవెంట నీళ్లు వచ్చాయన్నారు. ఒకదశలో యాత్ర పూర్తి చేయగలనా అని అనుమానించానన్నారు. చలిని లెక్కచేయకుండా ప్రజలు సభకు హాజరవడం చూస్తే తనకు ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. ప్రజల సహకారం లేకుండా ఏ పనీ సాకారం కాదు, పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు, మహిళలు తమ బాధలు నాతో పంచుకున్నారు. ఈ పాదయాత్ర నాకు ఎన్నో పాఠాలు నేర్పింది. ప్రజల దీనస్థితి చూసి టీషర్టుతోనే యాత్ర చేయాలని నిర్ణయించుకున్నాను. యాత్రలో భాగంగా ఓ రోజు నలుగురు చిన్నారులు నా వద్దకు వచ్చారు. వారు యాచకులు. వారి ఒంటిపై దుస్తులు కూడా లేవు. వారు చలిలో వణికిపోతున్నారు. నాకు తెలిసి వారికి తగిన ఆహారం కూడా ఉండి ఉండదు. వారు జాకెట్స్, స్వెట్టర్లు వేసుకోలేదు. అప్పుడే అనుకున్నా నేను కూడా వేసుకోకూడద్దు అని రాహుల్ వెల్లడించారు.

భారత్ జోడో యాత్రకు తాను ఊహించినదానికన్నా అనూహ్య స్పందన లభించిందని రాహుల్ అన్నారు. ఈ యాత్ర తనకెన్నో పాఠాలు నేర్పిందన్నారు. కాశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని ఈ సందర్భంగా రాహుల్ హామీ ఇచ్చారు. కాశ్మీర్ ప్రజలకు దేశమంతా అండగా ఉంటుందన్నారు. ఈ ముగింపు సభలో ప్రియాంకా గాంధీ, మల్లికార్జునఖర్గేతోపాటు కాశ్మీరీ అగ్రనేతలు ఫరూక్ అబ్దుల్లా, మెహబూబా ముఫ్తీ పాల్గొన్నారు. భారత్ జోడో యాత్ర దేశవ్యాప్తంగా 145 రోజులపాటు సాగింది. తమిళనాడు నుంచి కాశ్మీర్ వరకు ఈ యాత్రను కొనసాగించారు. గతేడాది సెప్టెంబర్ 7న తమిళనాడులోని కన్యాకుమారిలో రాహుల్ ఈ యాత్రను ప్రారంభించారు. దాదాపు ఐదు నెలలపాటు నాలుగు వేల కిలోమీటర్లమేర ఈ యాత్ర సాగింది. ఈ యాత్ర ద్వారా 12 రాష్ట్రాల ప్రజల్ని రాహుల్ ప్రత్యక్షంగా కలుసుకున్నారు. చివరగా జనవరి 30న శ్రీనగర్‌లో ముగింపు సభను నిర్వహించారు.

**భారీగా మంచు కురుస్తుండగా...**

కాశ్మీర్‌లో సోమవారం రికార్డుస్థాయిలో మంచు కురిసింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఇదే రికార్డని అధికారులు చెబుతున్నారు. హిమపాతం ఎక్కువ ఉండడంతో పలు విమానాలు రద్దయ్యాయి. మంచు పేరుకుపోవడంలో శ్రీనగర్-జమ్మూ జాతీయ రహదారిని అధికారులు మూసేశారు. మంచు ఎక్కువగా కురుస్తుండడంతో ముగింపు సభ ఎలా నిర్వహించాలని కాంగ్రెస్ నేతలు ఓ దశలో ఆందోళన చెందారు.

**సోదరి ప్రియాంకతో సరదాగా...**

ముగింపు సభ సందర్భంగా రాహుల్ తన సోదరి ప్రియాంకతో కాసేపు సరదాగా గడిపారు. ఆమెతో మంచుతో ఆటలాడుతూ సందడి చేశారు. స్నో బాల్స్ తీసుకొని ఆమె తలపై వేశారు. ప్రియాంక కూడా తన సోదరుడి చేతులు వెనక్కి లాగి పట్టుకొని తలపై మంచు ముద్దలు వేసి ఆటపట్టించారు. ఆ తర్వాత ఇద్దరూ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. రాహుల్ తన పక్కనున్న మరికొందరిపైనా స్నోబాల్స్ వేసి సరదా చేశారు. అందమైన ఉదయం అంటూ ఇందుకు సంబంధించిన దృశ్యాలను రాహుల్ ట్వీట్ చేశారు. దాంతో, అవి వైరల్ అయ్యాయి.

## తెలంగాణకు లేని రైల్వే ప్రాజెక్టులు

రైల్వేలైన్ కూడ పూర్తి చేయలేదని విమర్శించారు. ఎనిమిది సంవత్సరాలలో తెలంగాణలో వేసిన రైల్వేలైన్ పొడవు కేవలం వంద మీటర్లు మాత్రమేనని ఇంతకంటే సిగ్గుచేటు ఉంటుందా...?అని ప్రశ్నించారు. రైల్వేలైన్‌ను చూసి నత్తలు కూడ సిగ్గు పడుతున్నాయని ఆరోపించారు. తెలంగాణకు కోచ్ ప్యాక్టరీ లేదని మహరాష్ట్ర, గుజరాత్‌లో కోచ్ ప్యాక్టరీలు పెట్టారని కెటిఆర్ తెలిపారు. ఇప్పటికైనా మోడి, నిర్మలాసీతరామన్, కేంద్ర రైల్వేమంత్రి స్పందించి కొత్త రైల్వే లైన్‌లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఆఖరి బడ్జెట్‌లో నేతన్నల కోసం సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్, హైదరాబద్‌లో పార్మాసిటీ, వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను ఇవ్వాలని అడిగినా కేంద్ర ప్రభుత్వంలో స్పందన లేదని ధ్వజమెత్తారు. రైల్వేలో సీనియర్ సిటిజన్‌లకు ఇస్తున్న రాయితీలను కూడ కేంద్రం రద్దు చేసిందని వెంటనే రాయితీని పునరుద్దరించాలని మంత్రి కెటిఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ నుంచి 3 లక్షల 68 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చామని, తిరిగి తెలంగాణకు కేంద్రం నుంచి కేవలం లక్షా 68 వేల కోట్లు వచ్చాయని తాను చెప్పింది తప్పని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమేనని వెల్లడించారు. 8 సంవత్సరాలలో కేవలం 100 కిలోమీటర్ల రైల్వేలైన్ వేశారని ఇది సిగ్గు చేటని విమర్శించారు. ఈ చివరి బడ్జెట్‌లో బిజెపి ఎంపీలు బండి సంజయ్, అరవింద్, సోయం బాబురావు, మంత్రి కిషన్‌రెడ్డిలు నిదులు తేవాలని డిమాండ్ చేశారు. ఇక్కడి బిజెపి సన్నాసులను కేంద్ర ప్రభుత్వం గంజిలో ఈగాలాగా తీసివేస్తుందని ఆరోపించారు. వెంటనే చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బడ్జెట్‌లో నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రులను, ప్రధానమంత్రులను ప్రజలు ఎన్నుకుంటారని గవర్నర్‌ను ఎవరు ఎన్నుకుంటారని మంత్రి ప్రశ్నించారు. మోడి సిఎంగా ఉన్న సమయంలో రాజకీయాల్లో ఉన్న వారికి రెండు సంవత్సరాలు దూరంగా ఉంటేనే గవర్నర్ వదవులు ఇవ్వాలని చెప్పారని మోడి ప్రధానమంత్రి అయ్యాకా పాటించడం లేదని విమర్శించారు. గవర్నర్‌లను రాజకీయపరమైన ఒక టూల్‌లాగా వాడుకునే ముందు ప్రధానమంత్రి అన్ని ఆలోచించాలన్నారు.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:30/01/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 734195
2nd Prize Rs.7000/- 24721
3rd Prize Rs.3500/-
15478 17203 39817 52818 68130
74275 80396 86544 91225 99462
4th Prize Rs.200/-
3149 4121 4617 5075 5580 6546 8300
9390 9765 9806
5th Prize Rs.100/-
0016 1642 2367 3522 3959 4294 4775
4972 5912 8629
6th Prize Rs.50/-
0022 1708 2828 5021 6492 7442 9238
0118 1761 3047 5226 6539 7678 9289
0214 1817 3053 5513 6563 7752 9389
0240 2119 3084 5593 6574 7879 9499
0337 2184 3549 5642 6617 7895 9522
0370 2198 3568 5727 6737 7965 9615
1014 2246 3744 5742 6813 8033 9662
1025 2257 3825 5942 6907 8066 9686
1038 2305 3872 6002 6908 8112 9831
1186 2382 4068 6126 7079 8299 9928
1384 2443 4090 6236 7084 8559
1464 2513 4217 6278 7259 8689
1507 2516 4474 6365 7333 8887
1530 2546 4506 6443 7344 9172
1583 2702 4673 6445 7385 9228

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 336682
2nd Prize Rs.7000/- 51766
3rd Prize Rs.3500/-
06583 06942 14362 19689 65520
69896 70851 82803 83988 98594
4th Prize Rs.200/-
0301 0584 2893 3414 4284 4992 6254
8247 9435 9595
5th Prize Rs.100/-
0578 1147 2163 3836 3968 4145 4265
6539 7878 8587
6th Prize Rs.50/-
0018 1049 2651 4443 5794 7260 8613
0029 1349 2733 4473 5877 7339 8708
0069 1374 3050 4514 6056 7354 8991
0131 1435 3106 4639 6206 7500 9138
0187 1449 3114 4929 6404 7636 9212
0226 1504 3219 4978 6580 7748 9454
0279 1670 3228 5003 6598 7815 9520
0304 1886 3308 5035 6736 7826 9624
0529 1917 3336 5066 6783 7888 9861
0586 1943 3415 5115 6844 7968 9870
0659 1982 3552 5298 6863 8094
0803 1997 3575 5318 6988 8413
0841 2077 3719 5331 7121 8463
0934 2202 3800 5496 7173 8536
0956 2408 4154 5689 7234 8550

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:30/01/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 689124
2nd Prize Rs.7000/- 63020
3rd Prize Rs.3500/-
23956 25967 27096 37867 79460
85250 88732 90815 96421 96628
4th Prize Rs.200/-
0342 2559 3986 4106 5651 8145 8555
8733 9200 9700
5th Prize Rs.100/-
1353 2222 3768 4022 4298 5135 5991
7705 7853 9619
6th Prize Rs.50/-
0221 1823 3047 4346 6524 7837 9126
0452 1913 3108 4540 6526 7983 9408
0486 1989 3163 4793 6667 8098 9597
0830 2000 3333 4848 6704 8111 9624
0917 2188 3434 4962 6748 8174 9677
1051 2195 3493 5212 6763 8218 9710
1056 2282 3577 5289 6843 8284 9884
1246 2464 3618 5328 6952 8316 9889
1268 2554 3638 5441 6979 8367 9957
1284 2650 3786 5505 7306 8378 9975
1334 2699 3813 5980 7371 8389
1364 2719 3958 5988 7436 8419
1374 2807 4292 6169 7490 8578
1590 2815 4306 6448 7535 8584
1628 3008 4312 6484 7684 9033

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 539251
2nd Prize Rs.7000/- 12762
3rd Prize Rs.3500/-
02756 03411 19822 38297 41479
52621 63788 73515 82425 92503
4th Prize Rs.200/-
0501 4931 5417 5465 7815 8594 8755
9274 9401 9577
5th Prize Rs.100/-
3053 3243 3626 3637 3944 4237 5314
6523 7519 8900
6th Prize Rs.50/-
0056 1316 2785 4384 6222 8381 9398
0127 1357 2950 4458 6236 8382 9413
0242 1430 3027 4565 6383 8408 9467
0247 1466 3054 4646 6578 8424 9529
0445 1471 3267 4654 6649 8472 9551
0485 1749 3497 4783 6867 8583 9583
0607 1957 3608 5054 7020 8616 9717
0689 1984 3829 5186 7021 8692 9823
0861 2074 3834 5426 7149 8696 9835
0903 2143 4054 5615 7227 9023 9908
0934 2270 4151 5801 7281 9054
1047 2278 4244 5872 7565 9131
1126 2343 4312 5883 7848 9248
1140 2364 4326 6180 8104 9284
1267 2410 4334 6204 8210 9385

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:30/01/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 163837
2nd Prize Rs.7000/- 44159
3rd Prize Rs.3500/-
05770 07653 09626 12627 44405
48118 76863 80567 93405 97402
4th Prize Rs.200/-
0589 3680 4278 5405 6851 7514 7767
9038 9605 9876
5th Prize Rs.100/-
1921 2612 2688 2763 3187 4126 4286
7529 7818 9809
6th Prize Rs.50/-
0055 1400 2792 4544 6460 7891 9302
0222 1458 2808 4619 6775 8016 9368
0424 1606 2971 4638 6777 8060 9390
0629 1621 3182 4649 6834 8074 9419
0641 1782 3254 4705 7036 8288 9610
0653 1923 3275 5195 7104 8307 9630
0657 1931 3489 5421 7157 8311 9704
0762 1948 3515 5469 7182 8343 9786
0855 1958 3611 5486 7221 8388 9795
0859 2041 3782 5716 7304 8444 9970
0927 2069 3809 5779 7368 8652
1179 2231 3908 5781 7403 8838
1269 2374 3928 5788 7476 8938
1349 2666 4198 5943 7679 8976
1389 2785 4342 6373 7870 9068

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 256479
2nd Prize Rs.7000/- 94986
3rd Prize Rs.3500/-
05441 13046 22039 28338 30550
43072 68733 93559 94315 94387
4th Prize Rs.200/-
0954 2715 3919 5059 6274 7498 8063
9090 9605 9649
5th Prize Rs.100/-
0476 1113 3032 3047 3499 4938 6616
8052 9348 9819
6th Prize Rs.50/-
0142 1699 3363 5261 6812 7796 9000
0209 1704 3364 5339 6830 7846 9049
0335 1821 3651 5344 6885 7859 9180
0422 1827 3738 5408 6900 7909 9230
0534 1943 4027 5446 6929 8300 9399
0566 2098 4194 5669 7052 8348 9419
0610 2224 4207 5771 7073 8363 9442
0784 2301 4623 5792 7128 8412 9641
0831 2394 4829 5887 7190 8440 9692
0880 2433 4870 5930 7250 8521 9818
0883 2546 4878 5956 7317 8558
1185 2680 5042 6061 7370 8616
1382 2683 5137 6085 7401 8633
1607 3041 5143 6595 7540 8702
1637 3334 5180 6722 7542 8867

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:30/01/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 371128
2nd Prize Rs.7000/- 49131
3rd Prize Rs.3500/-
02228 24691 37507 48175 50248
59167 61616 65604 70004 90435
4th Prize Rs.200/-
0099 0584 3956 4952 5198 5518 6420
7312 9631 9759
5th Prize Rs.100/-
1563 2665 2980 3274 3285 3809 4208
6456 7258 7462
6th Prize Rs.50/-
0020 1326 3150 4587 5748 7652 9201
0085 1427 3230 4651 5808 7790 9205
0284 1447 3366 4778 5967 7907 9212
0297 1577 3446 4871 6203 7941 9272
0339 1656 3478 4942 6370 8048 9340
0762 1993 3557 4965 6422 8317 9526
0786 2008 3563 5004 6651 8361 9610
0910 2037 3922 5030 6686 8505 9789
0914 2148 4047 5032 6696 8515 9872
0979 2171 4090 5071 6705 8884 9888
1129 2459 4141 5166 6881 8914
1199 2897 4280 5339 7002 8986
1261 2922 4343 5450 7269 9003
1262 3064 4429 5451 7420 9067
1323 3137 4484 5689 7510 9080

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 583535
2nd Prize Rs.7000/- 31730
3rd Prize Rs.3500/-
21516 28501 28998 51171 56105
56862 76054 76074 79302 81795
4th Prize Rs.200/-
0191 0499 0601 0677 2504 2827 2866
3457 5040 6246
5th Prize Rs.100/-
0077 0613 1684 3473 5943 7746 7940
8503 9200 9272
6th Prize Rs.50/-
0268 2238 3285 4526 5968 7219 8858
0388 2306 3409 4569 6063 7264 9262
0603 2346 3527 4587 6134 7719 9276
0686 2393 3538 4658 6137 7795 9392
0869 2463 3568 5091 6222 8126 9423
0987 2512 3639 5109 6268 8181 9468
1058 2596 3683 5242 6318 8315 9529
1301 2629 3799 5259 6411 8469 9611
1611 2651 3817 5302 6420 8489 9733
1650 2721 4096 5412 6485 8492 9946
1792 2734 4193 5526 6507 8703
1828 2814 4232 5539 6671 8705
2115 3002 4334 5775 6787 8785
2150 3082 4467 5851 6950 8793
2227 3220 4516 5946 7179 8797

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:30/01/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 445243
2nd Prize Rs.7000/- 37517
3rd Prize Rs.3500/-
01459 19819 25508 28390 37945
46197 59159 68636 71641 91535
4th Prize Rs.200/-
0674 0786 1760 3712 5293 5975 7233
7555 7637 7796
5th Prize Rs.100/-
1731 1808 1984 4588 4914 5051 5225
7646 8252 9784
6th Prize Rs.50/-
0025 0859 2390 4076 5258 6592 8682
0034 0863 2564 4151 5340 6642 8714
0083 0931 2606 4227 5363 6699 8972
0146 1001 2807 4369 5396 6722 9010
0193 1122 2868 4371 5654 6738 9018
0222 1169 3077 4472 5804 6892 9058
0360 1265 3085 4502 5809 7239 9208
0376 1302 3107 4931 5985 7366 9429
0418 1309 3109 4942 6096 7549 9531
0532 1711 3487 4959 6124 7886 9959
0558 1754 3566 4994 6179 8244
0601 1900 3592 5036 6292 8266
0624 2034 3932 5068 6320 8307
0648 2080 3967 5120 6326 8411
0661 2373 4023 5230 6383 8527

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 857758
2nd Prize Rs.7000/- 52331
3rd Prize Rs.3500/-
00158 12575 13199 30225 30912
32339 40515 42826 65821 85724
4th Prize Rs.200/-
0804 1337 2249 3096 3467 3650 4650
8075 8616 9959
5th Prize Rs.100/-
2293 3743 4476 5591 6204 6652 9102
9482 9637 9745
6th Prize Rs.50/-
0187 1352 2811 4360 5794 7173 8855
0231 1491 2835 4383 5798 7191 8987
0337 1527 2838 4407 5828 7252 9087
0646 1884 3017 4590 5883 7467 9214
0701 1925 3101 4660 5946 7475 9259
0902 2159 3115 4774 6023 7514 9405
0975 2167 3340 4890 6072 7594 9506
0981 2320 3397 4927 6377 7657 9561
1004 2369 3430 4956 6383 7681 9795
1089 2396 3661 5445 6413 7682 9897
1123 2424 3709 5481 6445 7748
1165 2524 3927 5575 6807 7812
1289 2578 3965 5602 6978 8013
1327 2588 4017 5622 7056 8549
1328 2670 4061 5789 7059 8836

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:30/01/23

DAY - SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 719835
2nd Prize Rs.7000/- 87534
3rd Prize Rs.3500/-
19604 21325 32189 43525 54225
54796 65849 76641 87932 98300
4th Prize Rs.200/-
0114 1502 1670 2651 2714 3942 5087
5983 9112 9953
5th Prize Rs.100/-
0449 1588 2492 4242 4462 5506 6654
7450 8768 9336
6th Prize Rs.50/-
0105 1737 3273 4615 5568 7607 9056
0213 1749 3284 4650 6354 7778 9153
0524 1844 3572 4660 6394 7910 9171
0534 1975 3677 4757 6471 7919 9185
0575 2209 3752 4766 6565 7983 9259
0729 2249 3790 4840 6760 8090 9317
0841 2252 3793 5023 6775 8117 9455
0872 2409 3869 5128 6776 8120 9509
0906 2652 3898 5198 6876 8173 9608
1062 2929 3913 5263 6948 8383 9753
1257 2950 4136 5328 7006 8721
1354 2974 4270 5358 7009 8857
1519 3070 4286 5428 7079 8941
1657 3150 4290 5429 7325 8962
1663 3151 4607 5513 7449 9033

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 153612
2nd Prize Rs.7000/- 31807
3rd Prize Rs.3500/-
18488 29120 29553 31416 42200
53347 64933 75446 86314 97773
4th Prize Rs.200/-
0483 1652 3501 4477 5986 7133 7343
7991 9149 9251
5th Prize Rs.100/-
1510 3173 4923 4942 5451 5598 6342
7545 9847 9987
6th Prize Rs.50/-
0015 1104 2826 4167 5441 7059 9155
0060 1256 2949 4189 5621 7150 9262
0067 1280 2954 4194 5716 7526 9284
0122 1476 3019 4224 5912 7582 9289
0163 1492 3072 4280 6060 7659 9334
0193 1642 3138 4313 6116 7862 9455
0197 1827 3239 4524 6218 7926 9468
0246 1877 3261 4574 6229 8028 9564
0247 1910 3262 4764 6397 8197 9672
0274 2075 3471 4919 6554 8414 9816
0410 2199 3541 4922 6577 8568
0437 2295 3771 5037 6646 8633
0551 2412 3899 5218 6837 8846
0987 2558 4058 5314 6935 8885
1002 2724 4059 5425 7013 8969

# 3 కాదు.. 6న బడ్జెట్

కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమాలోచనలు చేశారు. ఈ క్రమంలోనే పుదుచ్చేరి పర్యటనకు వెళ్లిన గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకోగా, ఆ వెంటనే అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలిశారు. ప్రగతి భవన్ నుంచి రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ తమిళిసైతో సమావేశమయ్యారు. ఉభయ సభల ప్రోరోగ్,తిరిగి సమావేశమయ్యేందుకు నోటిఫికేషన్,గవర్నర్ ప్రసంగం,ర బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిఫారసు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం మంత్రితో పాటు అధికారులు తిరిగి ప్రగతి భవన్‌కు వెళ్లారు. అంతకు ముందు బడ్జెట్‌ను గవర్నర్ ఇప్పటి వరకు ఆమోదించలేదంటూ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. బడ్జెట్ సమావేశాలకు గడువు దగ్గర పడుతున్నా... గవర్నర్ ఆమోదం లభించలేదంటూ... సోమవారం ప్రభుత్వం హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసింది. ఉదయం విచారణ ప్రారంభమైన తర్వాత మధ్యాహ్నం లంచ్ మోషన్ విచారణ చేపట్టేందుకు హైకోర్టు సన్నద్ధవమైంది. ఈ సమయంలో ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం,రాజ్‌భవన్ తరఫు న్యాయవాదులు దుష్యంత్ దవే, అశోక్ ఆనంద్‌లు జరిపిన చర్చలు ఫలించాయి. చర్చల్లో పరిష్కారం లభించిందని ఇరు పక్షాల న్యాయవాదులు ఆ తర్వాత ఉన్నత న్యాయస్థానానికి తెలిపారు. అసెంబ్లీ సమావేశాలను రాజ్యాంగ బద్ధంగా నిర్వహణకు నిర్ణయించుకున్నామని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి అంగీకరించినట్లు ఇరుపక్షాల న్యాయవాదులు తెలిపారు. ఈసారి గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు గవర్నర్ అనుమతిస్తారన్నారు. ఇరువైపుల న్యాయవాదుల సమ్మతితో హైకోర్టు విచారణ ముగించింది.

అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం చేసేందుకు ప్రభుత్వం వైపు నుంచి, సభలో రాష్ట్ర బడ్జెట్ పెట్టేందుకు గవర్నర్ వైపు నుంచి అంగీకారం కుదిరినందున పరిస్థితులు మారిపోయాయి. బడ్జెట్ సమావేశాల నిర్వహణ విషయమై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సోమవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ప్రగతి భవన్‌లో మంత్రులు,అధికారులతో సమాలోచనలు చేశారు. ఆర్థిక, అసెంబ్లీ వ్యవహారాల మంత్రులు హారీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి,అధికారులు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. సమావేశాల నిర్వహణ, గవర్నర్ ప్రసంగం,బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీ,సంబంధిత అంశాలపై సిఎం నిర్ణయం తీసుకోనున్నారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుందన్న ప్రభుత్వ తాజా నిర్ణయంతో సమావేశాల షెడ్యూల్‌లో మార్పులు,చేర్పులు జరిగాయి. గత సమావేశాలకు కొనసాగింపుగానే ఉభయసభలను వచ్చే నెల 3వ తేదీన మధ్యాహ్నం 12 గంటల 10 నిమిషాలకు సమావేశపరుస్తూ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు అసెంబ్లీ సచివాలయం మొదట సమాచారం ఇచ్చింది. ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించాలంటే ఈ ఏడాది మొదటి సమావేశం కావాల్సి ఉంటుంది. దీంతో అసెంబ్లీ,కౌన్సిల్‌ను మొదట ప్రోరోగ్ చేసి ఆ తర్వాత సమావేశపరుస్తూ సమనింగ్ నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. నిర్ణయించిన తేదీ రోజు ఉభయ సభల ఉమ్మడి సమ్మావేశంలో గవర్నర్ ప్రసంగం ఉంటుంది. మొత్తంగా ఉభయ సభలను ఉద్దేశించి వచ్చే నెల 3న గవర్నర్ ప్రసంగం అసెంబ్లీలో ఉండనుంది. 6వ తేదీన ఉదయం బడ్జెట్ ప్రసంగం ఉంటుంది.

**ప్రభుత్వం,రాజ్‌భవన్ మధ్య కుదిరన రాజీ.... సర్కార్ ఇచ్చిన ప్రసంగాన్నే గవర్నర్ చదవాలి**

బడ్జెట్ సమావేశాలపై ప్రగతి భవన్,రాజ్‌భవన్ మధ్య తలెత్తిన వివాదం... హైకోర్టు, సీనియర్ న్యాయవాదుల చొరవతో సద్దుమణిగింది. ఫిబ్రవరి 3న బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు అనుమితివ్వాలని కోరుతూ ఈనెల 21న ప్రభుత్వం గవర్నర్‌కు లేఖ పంపించింది. గవర్నర్ నుంచి స్పందన రాకపోవడంతో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు... గవర్నర్ కార్యాలయానికి వెళ్లి కలిసి అనుమతివ్వాలని కోరారు. ఈనెల 27న ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు మరో లేఖ రాశారు. స్పందించిన రాజ్‌భవన్ కార్యాలయం... గవర్నర్ ప్రసంగం ఉందా? లేదా ఉంటే వెంటనే ప్రసంగం పంపించాలని సిఎంవోకు లేఖ పంపించింది. ఈ పరిణామాల నేపథ్యంలో గవర్నర్ బడ్జెట్ సమావేశాలకు అనుమతి ఇవ్వడం లేదంటూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆశ్రయించింది. శుక్రవారం సమావేశాలు ప్రారంభం కానున్నందున అత్యవసర విచారణ జరిపి అనుమతిచ్చేలా గవర్నర్‌ను ఆదేశించాలని ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ కోరారు. అంగీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారం ధర్మాసనం మధ్యాహ్నం లంచ్ మోషన్ విచారణ చేపట్టింది.

**న్యాయవ్యవస్థను ఎందుకు లాగుతున్నారు**

రాష్ట్ర ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దుశ్యంత్ దవే వాదనలు వినిపించారు. ఆర్థిక బిల్లులు, బడ్జెట్‌కు గవర్నర్ తప్పనిసరిగా అనుమతివ్వాల్సిందేనని ప్రభుత్వం వాదించింది. గవర్నర్ విచక్షణాధికారం రాజ్యాంగ పంగానే ఉంటుంది కానీ, వ్యక్తిగతంగా కాదని పేర్కొంది. విచారణపై స్పందించిన ధర్మాసనం వివాదంలోకి న్యాయవ్యవస్థను ఎందుకు లాగుతున్నారని వ్యాఖ్యానించింది. రాజ్యాంగ వ్యవస్థలను కోర్టు ముందుకు తీసుకురావడం ఎందుకని వ్యాఖ్యానించింది. గవర్నర్ విధులపై న్యాయ సమీక్ష జరిపే పరిధి... నోటీసు ఇచ్చే అధికారం కోర్టులకు ఉంటుందా? ఈ వివాదంలో తాము ఏమని ఆదేశాలు ఇవ్వగలమని పేర్కొంది. వీలైతే ప్రభుత్వం,రాజ్‌భవన్ తరఫు న్యాయవాదులు చర్చించి పరిష్కరించుకోవాలని సూచించింది.



గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## వారం - వర్జ్యం

**31-1-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
దశమి మ.02-21; రోహిణి రా.02-41
వర్జ్యం సా.06-15 ల 07-56
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బ్యాంకు రుణాలు మంజూరు.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. విదేశీ ప్రయాణ సూచన.

**మిథునం:** శుభ కార్యాలకు హాజరవుతారు. కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.

**కర్కాటకం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** సామాన్యంగా ఉంటుంది. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. వృధా ఖర్చులను నియంత్రిస్తారు. గృహ ప్రాప్తి.

**తుల:** శత్రువులు మిత్రులవుతారు. అనుకోని సంఘటనలు జరుగుతాయి.చర్చలు వాయిదా.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఆలోచనలు ఫలిస్తాయి. వాహన యోగం.

**ధనుస్సు:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మకరం:** చిరు వ్యాపారులకు లాభం. ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి.

**మీనం:** ఊహించని ఖర్చులు వచ్చిపడతాయి. భూ తగాదాలు తీరుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



బెంగళూరులో మీడియాతో రామకృష్ణ

## కోలుకుంటున్న తారకరత్న

### శరీర అవయవాలు స్పందిస్తున్నాయి..

### లైఫ్ సపోర్ట్‌లు తగ్గించారు: రామకృష్ణ

**కుప్పం, జనవరి 30 ప్రభాతవార్త:** బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నటుడు నందమూరి తారకరత్న కోలుకుంటున్నట్లు దివంగత ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం బెంగళూరులో తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై ఆయన మీడియాతో మాట్లాడారు. తారకరత్న శరీర అవయవ భాగాలైన గుండె, కిడ్నీ, లివర్ బాగానే పనిచేస్తున్నాయన్నారు. వెంటిలేటర్‌పైనే ఉన్నా కొంత మేర అతనేశ్వాస తీసుకుంటున్నాడని పేర్కొన్నారు. తారకరత్నకు లైఫ్ సపోర్ట్స్ సైతం కొంత తగ్గించి వైద్యులు పర్యవేక్షిస్తున్నారన్నారు. న్యూరాలజిస్ట్ వైద్య నిపుణులు దగ్గరుండి వైద్యం అందిస్తున్నారన్నారు. నారాయణ హృదయాలయకు చెందిన వైద్య బృందం సమిష్టి కృషితో బాగా పనిచేస్తున్నారన్నారు. సోమవారం మధ్యాహ్నం 1.30గంటలకు సిటి స్కాన్ చేశారని అయితే ఇంకా రిపోర్ట్ రావాల్సి ఉందన్నారు. ఈ రిపోర్ట్ రాగానే వైద్యులు తదుపరి చికిత్సలు నిర్వహిస్తారన్నారు. న్యూరాలజీకి సంబంధించిన సమస్యలనుంచి కోలుకునేందుకు కొంత సమయం పడుతుందన్నారు. తాను కూడా 1987లో ప్రమాదానికి గురై న్యూరాలజీ సమస్యలు ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. తారకరత్నను ఎక్మో ద్వారా చికిత్స అందించడం లేదన్నారు. తారకరత్న త్వరగా కోలుకోవాలని అతనికి అందరి ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. తారకరత్న కోలుకుంటుండడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కాగా ఆదివారం రాత్రి సినీ నటుడు మంచు మనోజ్‌కుమార్ కూడా బెంగళూరు చేరుకుని తారకరత్న ఆరోగ్య పరిస్థితులపై వైద్యులతో మాట్లాడారు. తన స్నేహితుడు తారక్ త్వరగా కోలుకోవాలని మంచు మనోజ్ ఆకాంక్షించారు. కాగా ఈనెల 27న కుప్పంలోతారకరత్న తీవ్ర గుండెపోటుకు గురైన విషయం పాఠకులకు విదితమే.

## ఫిబ్రవరి మొదటి వారంలో సెట్స్ తేదీలు ప్రకటన

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నత విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ పరీక్షలకు సంబంధించి కొన్ని సెట్స్ కమిటీల సమావేశం సోమవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది.
ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్ కమిటీ సమావేశంతోపాటు 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోరున ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్ కమిటీ సమావేశంలో పీజీ లా కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీ లాసెట్ కమిటీ సమావేశాలు సోమవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అధ్యక్షతన జరిగింది.
ఫిబ్రవరి మొదటి వారంలో మిగిలిన సెట్స్ కమిటీల సమావేశాలను నిర్వహిం చనున్నారు. కమిటీల సమావేశాలు ముగిసిన అనంతరం వివిధ సెట్స్‌ను నిర్వహించే తేదిలను ఉన్నత విద్యా మండలి ప్రకటించ నుంది. రెండు, మూడు రోజు ల్లోన ఎంసెట్, ఎడ్‌సెట్ కమిటీల సమావేశాలు జరగ నున్నాయి.

# పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఇతోధిక ప్రోత్సాహకాలు

- మంత్రి కెటిఆర్

**మనోహరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** పలు పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం అనేక ప్రోత్సహకాలు అదిస్తుందని, సీఎం కేసీఆర్ నియయోజకవర్గమైన గజ్వేల్‌లోని మనోహరాబాద్‌లో భారీ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేయడం గర్వకారణమని తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. మనోహరాబాద్ మండల కేంద్రంలో రూ.460 కోట్లతో ఏర్పాటు చేసిన ఐటీసీ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమను సోమవారం ఐటీసీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజీవ్ పూరితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీసీ ఫుడ్ పరిశ్రమ ప్రపంచ శ్రేణి బ్రాండ్‌లు అయిన ఆశీర్వాద్ ఆటా, సన్‌ఫీస్ట్ బిస్కెట్లు, బింగో చిప్స్, న్యూడిల్స్ వంటి మరెన్నో వాటిని తయారు చేస్తుందన్నారు. ఫుడ్ పరిశ్రమకు అవసరమైన వాటిని స్థానిక రైతుల దగ్గర కొనడం వల్ల తక్కువ ఖర్చుతో ఉత్పత్తులు తయారుచేయవచ్చ న్నారు. స్పెషల్ ఫుడ్ ప్రాజెక్టుల కోసం 1400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం కేటాయించిందన్నారు. పెద్ద సంస్థలకు స్థానిక ప్రజాప్రతినిధులు సహకారం అందించాలన్నారు. పరిశ్రమల స్థాపనతో రాష్ట్ర ఆధాయం పెరగడంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ఐటీసీ చైర్మన్ సంజీవ్ పూరి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలకు అందిస్తున్న తోడ్పా టుతో ఇక్కడ ఉన్న అవకాశాలతో భారీ పరిశ్రమలను ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, మెదక్ జెడ్పీ చైర్మన్ హేమలత శేఖర్‌గౌడ్, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఫుడ్ కార్పోరేషన్ చైర్మన్ ఎలక్షన్‌రెడ్డి, మనోహరాబాద్ ఎంపీపీ పురం ననవీత రవి, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, మనోహరాబాద్ సర్పంచి చెట్కుల్ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పురం మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఐటిసి ఇంటిగ్రేటెడ్ ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమను ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్

## కెజిబివిలో 40 మంది విద్యార్థినులను చితకబాదిన టీచర్లు

ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థులకు రక్షణ కరువు

**తిరుమలాయపాలెం,జనవరి 30, ప్రభాతవార్త :** తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులను గదిలో బందించి విచక్షణారహితంగా దారుణంగా కొట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఈ సంఘటన జరిగితే విద్యార్థినీలు భయపడుతూ ఆలస్యంగా పత్రిక విలేకరులకు తమ తల్లిదండ్రులు ద్వారా సమాచారం ఇచ్చారు. 9వ తరగతి గదులు పై గదిలో ఉండటంతో టీచర్లు క్లాసులకు వెళ్లకుండా సిలబస్ పూర్తి కాకుండానే పరీక్షలు రాయించి సరైన మార్కులు రాకపోవడంతో దండించేవారని, దీనిలో కొందరు విద్యార్థులు కోపంగా ఆ టీచర్ల పేర్లతో కెమెరాలు లేని గదిలోకి తీసుకువెళ్ళి ఉన్న సీసీ కెమెరాలు బంద్ చేయించి తలుపు గడి పెట్టి విచక్షణ రహితంగా కొట్టడంతో విద్యార్థులకు తీవ్రంగా కాళ్ళు వాపులతో లేవకుండా ఉన్నారు. సోమవారం ఉదయం తల్లిదండ్రులు హాస్టల్‌కి రావడంతో వారిపై పడి ఏడ్చి తమ బాధని చెప్పుకున్నారు. ప్రభుత్వ హాస్టల్‌లో విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ప్రేమగా చూసుకోవాలని ప్రభుత్వాలు చేబుతున్న రూ. లక్షలు జీతాలు తీసుకుంటూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని వివిధ ప్రజా సంఘాల నాయకులు విద్యార్థి సంఘం నాయకులకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల మాదిరిపురంలో గిరిజన గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయుడు విద్యార్థిని కేబుల్ వైర్‌తో కొట్టడంతో విచారించిన అదికారులు సస్పెండ్ చేయగా మళ్ళీ అలంటి సంఘటన జరగగా విద్యారుర్ధలు ప్రభుత్వ హాస్టల్‌లో ఉండాలంటే భయపడుతున్నారు. ఇప్పటికైనా విద్యార్థులు కొట్టిన టీచర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ని కోరారు.

## ఉరివేసుకొని ఆటోడ్రైవర్ ఆత్మహత్య

**ఘట్‌కేసర్, జనవరి 30, ప్రభాతవార్త:** కుటుంబ తగాదాలతో ఓఆటో డ్రైవర్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న స ంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఘట్‌కేసర్ సీఐ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..పోచారం మున్సిపల్ యంనంపేట్‌కు చెందిన చింతల మహేశ్‌రెడ్డి ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి 2005 నవంబర్ 27న రజినితో వివాహం జరుగుగా ఇద్దరు పిల్లలు కలిగారు. ఈనెల 29న మహేశ్‌రెడ్డి భార్య రజిని తన తల్లి, కుమారుడితో కలిసి యాదగిరిగుట్టకు వెళ్లి సాయంత్రం 5:45 గ ంటలకు తిరిగి ఇంటికి వచ్చారు. మహేశ్‌రెడ్డి కూడా రాత్రి 8 గంటలకు ఇంటికి చేరుకొని ఇంట్లో 15 నిముషాలపాటు తన సెల్‌పోన్ కోసం వెతికి బెడ్‌రూమ్‌లోకి వెళ్లి నిద్రించాడు. రజిని వంట రూమ్‌లో వంట చేసి బెడ్ రూమ్‌లోకి వెళ్లిచూడగా మహేశ్‌రెడ్డి చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకోగా భయంతో ఆమె చుట్టుపక్కన వారిని పిలిచి కిందకు దించి చూడగా మృతిచెంది ఉన్నాడు. మహేశ్‌రెడ్డి (40) ఇంట్లో గొడవ జరగడంతోనే అతను ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. మృతుని తల్లి స్వరూప, సోదరుడు శేషరెడ్డితో ఇంటి పంపకం విషయమై గొడవ పడ్డారని ఇల్లు ఖాళీ చేయాలని వేధించడంతోనే తీవ్ర మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య రజిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ

## ఆన్‌లైన్ గేమింగ్‌లతో కోట్లు కొల్లగొడుతున్న ముఠా అరెస్టు

**సైబరాబాద్ ప్రతినిధి, జనవరి 30 ప్రభాతవార:** ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న అంతర్జాతీయ ముఠాను అరెస్టుచేసిన సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు వారివద్ద నుంచి 24కోట్లను సీజ్ చేశారు. తమ సొంత వెబ్‌సైట్లతోపాటు సోషల్‌మీడియాను ఉపయోగించుకొని ఆన్‌లైన్ గేమింగ్‌లు, బెట్టింగ్‌లకు ప్రచారం కల్పిస్తూ ఆసక్తిగలవారిని బుట్టలోవేసుకొని కోట్లు కొల్లగొడుతున్నారని తేల్చారు. ఈమేరకు సోమవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సైబరాబాద్ సైబర్‌క్రైమ్ డిసిపి కల్‌మేశ్వర్ శింగెనవర్ వివరాలు వెల్లడించారు. కర్నాటకకు చెందిన మోయిన్‌పాష, ఉత్తరాఖండ్‌కు చెందిన కరణ్ అరోరా, సంజీవ్‌కుమార్, గోకుల్‌సింగ్, దినేష్‌సింగ్, న్యూఢిల్లీకి చెందిన కరన్‌మల్‌హోత్ర, సోనులోకేష్, మోహిత్ వీరంతా ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాను కేంద్రంగా చేసుకొని ఆన్‌లైన్ గేమింగ్‌లు, బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఇందుకోసం వీరు కొందరు నిరుపేదల బ్యాంకు అకౌంట్లను సైతం వినియోగించుకుంటున్నారు. వీరిచ్చే కమిషన్లకు ఆశపడి వారి బ్యాంకు అకౌంట్లను, మొబైల్ సిమ్‌కార్డులను సైతం వీరికి అప్పగిస్తున్నారు. ముందుగా వీరు తమ వెబ్‌సైట్ వివరాలను ఆన్‌లైన్‌లో ప్రదర్శించి గేమింగ్ ద్వారా డబ్బులు సులభంగా సంపాదించుకోవచ్చనే ఆశను కల్పిస్తారు. ముందుగా వారు గెలుచుకునే విధంగా ఎరవేసి తర్వాత మొత్తం కాజేస్తారు. ఇందులో భాగంగానే నగరానికి చెందిన ఒక మహిళకు చెందిన బ్యాంకు అకౌంట్‌లోంచి ఉన్నట్టుండి 44లక్షల రూపాయలు మాయమవడంతో ఆమె సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రించారు. సదరు మహిళ డబ్బులతోపాటు ఆమె కొడుకుకు చెందినవి కలుపుకొని రూ.98.47లక్షల రూపాయలను ఈ ముఠా కొల్లగొట్టిందని గ్రహించారు.

# 2వ తేదీ నుంచి ముచ్చింతల్‌లో సమతాకుంభ్ వేడుకలు

- లీడర్లు సరిగ్గా పనిచేయడం లేదంటూ పార్టీల తీరుపై చినజీయర్‌స్వామి అసంతృప్తి





మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చినజీయర్‌స్వామి

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ప్రతిరాజకీయ పార్టీకి ఏదో ఒక సిద్దాంతం ఉంటుందని ..దానికి అనుకూలంగానే పరిపాలన ఉంటుందని చిననజీయర్ స్వామి అన్నారు. ఎన్నికల్లో ఎవరు గెలిచినా ప్రజల రక్షణ కోసమే పరిపాలన సాగిస్తారని .. ఏరాజకీయ పార్టీ అయినా సరే ఎన్నికల తర్వాత రాజకీయాలు చేయడం ఆపేసి ..ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తాయని ..కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అలాంటి వాతావరణం కనిపించడం లేదని రాజకీయ పార్టీల నేతలు ప్రజల సమస్యలపై కాకుండా.. ఒకరిని ఒకరు దూషించుకోవడంపై ఎక్కువ ఫోకస్ పెడుతున్నారని చినజీయర్ చెప్పారు. కేవలం ప్రజాసంక్షేమం కోసమే అన్ని రాజకీయ పార్టీలు పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ముచ్చింతల్‌లో 216 అడుగుల పంచలోహ రామానుజాచార్యుల విగ్రహంతో సమతామూర్తి (స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ కేంద్రం ఏర్పాటై ఫిబ్రవరి 2నాటికి ఏడాది కావస్తుంది. ఈతరుణంలో చిన్నజీయర్ స్వామి కీలకప్రకటన చేశారు. సోమవారం ముచ్చింతల్‌లోని ఆశ్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 2నుంచి 12వరకు సమతా కుంభ్ -2023 జరగనుందని అదే సమయంలో రామానుజాచార్య 108 దివ్యదేశాల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమతామూర్తికేంద్రం గత ఏడాది ఫిబ్రవరి 2న ప్రారంభమై ..216అడుగుల పంచలోహ విగ్రహం అందుబాటులోకి వచ్చిందన్నారు. 108 దివ్యదేశాలు సమతామూర్తి కేంద్రంలో ఉన్నాయని ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది సమతామూర్తి కేంద్రాన్ని సందర్శించి అనేకమంది గత బ్రహ్మోత్సవాలను చూశారన్నారు. ఈఏడాది కూడా అదే క్రమంలో కార్యక్రమం సాగుతుందని కాకపోతే ఈఏడాది 9కుండాలతో ఉండే యాగశాలను ఏర్పాటు చేసి యాగం నిర్వహించనున్నామని వెల్లడించారు. సమతా కుంభ్ పేరుతో ప్రతిసంవత్సరం వేడుకలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. 11వతేదీన లక్షమందితో భగవద్గీత పారాయణం ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే చినజీయర్‌కు భారత అత్యున్నత పురస్కారం పద్మభూషణ్ రావడంపై ఆయన స్పందించారు. ఆయన మాట్లాడుతూ ముందురోజు నాకు ఫోన్ చేసి ..లిస్టులో మీపేరు పెడుతున్నామని చెప్పారు. మీకు ఏమైనా అభ్యంతరమా ?అని అడిగారు. నాకేమీ అభ్యంతరం లేదని నేనే వారికి చెప్పాను. పద్మభూషణ్ రావాలని కోరుకోలేదని అవార్డువచ్చినందుకు అనందంగా ఉందని అన్నారు.

# జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ రాజీనామా ఆమోదం

**కలెక్టర్‌కు రాజీనామా లేఖ అందజేత**

**బిఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదని స్పష్టీకరణ**

**వైస్‌చైర్మన్ గోలి శ్రీనివాస్‌కు చైర్మన్‌గా బాధ్యతలు**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి రాజీనామా జిల్లా కలెక్టర్ జి.రవి సోమవారం ఆమోదించారు.ఈనెల 25వ తేదినా జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి భోగ శ్రావణి రాజీనామా చేసి,జిల్లా కలెక్టర్ రవికి తన రాజీనామా పత్రాన్ని అందించిన విషయం తెలిసిందే.అయితే భోగ శ్రావణి రాజీనామాపై జిల్లా కలెక్టర్ రవి తుది నిర్ణయం తీసుకున్నారు.ఈ నేపథ్యంలో మరోసారి రాజీనామపై క్లారిటీ కోసం భోగ శ్రావణిని జిల్లా కలెక్టరేట్‌కు సోమవారం అధికారులు పిలిపించారు. కలెక్టర్ సమక్షంలో భోగ శ్రావణి రాజీనామా పత్రాన్ని అందజేశారు.ఈ మేరకు కలెక్టర్ రవి,భోగ శ్రావణి రాజీనామాను ఆమోదిస్తూ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌కు చైర్మన్‌గా బాధ్యతలు అప్పజెప్తూ ఉత్తర్వులు జారీ చేశారు.జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి మా ట్లాడుతూ చైర్‌పర్సన్ పదవిని బడా కాంట్రాక్టర్లకు ఇస్తారా..? లేక తెలంగాణ ఉద్యమ కారులకు ఇస్తారో వేచి చూడాలని అన్నారు.తాను మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికే రాజీనామా చేశానని,బిఆర్ఎస్ పార్టీకి మాత్రం కాదని స్పష్టం చేశారు.జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ రాజకీయ వేధింపులు తట్టుకోలేక పదవికి రాజీనామా చేస్తున్నానంటూ భోగ శ్రావణి రిజైన్ చేసిన విషయం తెలిసిందే. కాగా మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిం చిన గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్టణ కౌన్సిలర్ల అందరి సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని పట్టణంలోని 48 వార్డులలో పట్టణ చివరిగా ఉన్న వార్డులు అభివృద్ధిలో వెనుకంజలో ఉన్నాయని వాటి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెడతారని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రతి వార్డులో మొక్కల పెంపకంతో పాటు రోడ్లు డ్రైనేజీలు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం జరగకుండా ప్రత్యేక దృష్టి పెడతారని పేర్కొన్నారు.



చైర్మన్ నూతన బాధ్యతలు స్వీకరిస్తున్న గోలి శ్రీనివాస్

# చట్టాన్ని మార్చడానికి ప్రభుత్వం కుట్ర : కెఎపాల్

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 30, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ చట్టాన్ని మర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపన్నుతున్నాయని ప్రపంచ శాంతి దూత, ప్రజా శాంతి పార్టీ అధ్యక్షులు డాక్టర్ కె.ఏ.పాల్ ఆరోపించారు. సోమవారం సాయంత్రం సికింద్రాబాద్ హరిహార కళాభవన్‌లో తెలంగాణ సర్పంచులు, ప్రపంచ శాంతి సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిలో రైతుల భూములు దోచుకుంటుందన్నారు.
దళితులతో వెట్టిచాకరి చేయించుకోవడం సరైంది కాదన్నారు. వందల కోట్ల ఆస్థులు ఉన్న ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రులకు లక్షల జీతాలు ఉన్నాయన్నారు. గ్రామ సర్పంచులకు జీత భత్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు సర్పంచులు ఆర్థిక ఇబ్బందుల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో 12 వేల సర్పంచులు ఉన్నారని, ఒక్కొక్క గ్రామాభివృద్ధికి కోటి రూపాయలు వెచ్చిసస్తే ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్య మంత్రి కేసిఆర్ 5 లక్షల కోట్లు అప్పు చేశాడన్నారు. కేసిఆర్ అప్పులు చేయడం తప్పా తీర్చాలనే ఆలోచన లేదన్నారు. ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే సార్వత్రిక ఎన్నికలో తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

# అనాథలకు కెసిఆర్ హామీలు అమలుచేయాలి

- ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనాధలను ప్రభుత్వ బిడ్డలుగా గుర్తించి, వారిని అన్ని విధాల ఆదుకుంటామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సోమ వారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో వేలాదిమంది అనాధలతో కలసి అనాధల అరిగోస పేరుతో దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్య అతిధిగా హాజరై మందకృష్ణ మాట్లాడుతూ అనాధలకు కేసీఆర్ హామీలు ఇచ్చి నేటికి ఏడు సంవత్సరాల, ఏడు నెలల, ఏడు రోజులు అయిందని, అందులో ఏ ఒక్క హామీని కూడా కేసీఆర్ అమలు చేయలేదని ఆరోపించారు. ప్రతి జిల్లాలో అనాధలకు ఒక రెసిడెన్షియల్ పాఠశాల నిర్మిస్తామని, అనాధలకు రిజర్వేషన్లు కల్పించే అంశాన్ని పరిశీలిస్తామని, అనాధ శరణాలయాలను సంద ర్శించి, వారికి అండగా ఉంటామంటూ ఆనాడు కేసీఆర్ ఇచ్చిన హామీలను గుర్తు చేయటానికే ఈ దీక్ష చేపట్టామని అన్నారు. అనాధల గురించి మంత్రివర్గ ఉపసంఘం కూడా కొన్ని తీర్మానాలు చేసిందని, వాటికి కేటీఆర్ స్వయంగా ప్రకటించినప్పటికీ అవికూడా నేటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనాధలకు కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ వంటి పత్రాలతో పనిలేకుండా స్మార్ట్ కార్డు ఇచ్చి, కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వమే ఉచితంగా విద్యను అందిస్తుందని కేటీఆర్ తెలిపారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అనాధలు ఉండరని, అనాధలందరూ రాష్ట్ర బిడ్డలుగా గుర్తించి, వారి సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకువస్తామని చెప్పిన కేటీఆర్ కూడా ఆ మాటలు మర్చిపోయారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న అనాధశరణాలయాలను ప్రభుత్వ పరిధిలోకి తెచ్చి, ప్రభుత్వమే వాటిని నడిపే విధంగా చర్యలు తీసుకుంటామన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా అది కేవలం ఓట్ల కోసమే నని స్పష్ట మవుతోందని, అందుకే ఎస్సీల ఓట్ల కోసం ఎస్సీ గురుకులాలు, బీసీ ల ఓట్ల కోసం బీసీ గురుకులాలు, మైనారిటీల కోసం మైనారిటీ గురుకులాలు నిర్మించిన కేసీఆర్ అనాధలకు మాత్రం ఒక్క రెసిడెన్షియల్ కూడా కట్టలేదని, ఎందుకంటే వారివల్ల ఓట్లు రావు అనే ఉద్దేశ్యంతో హామీ ఇచ్చి కూడా పట్టించుకోలేదని విమర్శించారు. 18 సంవత్సరాల వరకు అనాధ శరణాలయాలలో ఉండే అనాధలు తరువాత ఎక్కడకు వెళ్లాలి, వారి భవిష్యత్తు ఏమిటి అన్నది ప్రభుత్వం పట్టించు కోకపోవటం విచారకర మని అన్నారు. రాజ్యాం గం అమలులోకి వచ్చి 74 వసంతాలు పూర్తి అయినప్పటికీ రాజ్యాంగ ఫలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవీ అనాధలకు దక్కటం లేదని అన్నారు. ఈ దీక్ష ద్వారా కేవలం కేసీఆర్ ఇచ్చిన హామీలు, కేటీఆర్ మంత్రివర్గం చేసిన సిఫార్సులను మాత్రమే గుర్తు చేస్తున్నామని, కొత్త డిమాండ్లు ఏవీ అడగటం లేదని అన్నారు. తక్షణమే రాబోయే అసెంబ్లీ సమావేశాలలో అనాధల కు ఇచ్చిన హామీలపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలని, అనాధలపై నిర్లక్ష్యం వీడి, వారిని ఆదుకోవాలని లేనిపక్షం మేధావులను, ప్రజాస్వా మిక వాదులను, ఇతర రాజకీయ పార్టీలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. ఈ దీక్షలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాసగౌడ్, లోక్‌సత్తా మహిళా నాయకురాలు ఇందిరా శోభన్ పాల్గొని మద్దతు తెలుపగా, అనాధశరణాలయాల నిర్వాహ కులు, అనాధ పిల్లలు పెద్దఎత్తున హాజరయ్యారు.



దీక్షనుద్దేశించి ప్రసంగిస్తున్న మందకృష్ణ మాదిగ

## మహాత్ముడికి గవర్నర్ తమిళిసై ఘననివాళులు

**హైదరాబాద్ (మెహిదీపట్నం), జనవరి 30, ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మాగాంధీ వర్థంతి వేడుకలు లంగర్‌హౌస్ బాపూఘాట్ వద్ద సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.హనుమంతారావు, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎమ్మెల్సీ వాణీదేవి, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ లతాశోభన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీకుమార్ పాల్గొని పుష్పాంజలి ఘటించారు. గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సర్వమత ప్రార్థనలు, ప్రభుత్వ మ్యూజిక్, బాపూజీకి ప్రియమైన భజనగీతాలను ఆలపించారు. రెండు నిమిషాలుపాటు మౌనం వహించి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ సెక్రటరీ అరవింద్ సింగ్, జీహెచ్‌ఎంసీ కమీషనర్ లోకేష్ కుమార్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, హైదరాబాద్ ఆర్డీఓ వెంకటేశ్వర్లు, గోల్కొండ, ఆసీఫ్‌నగర్ తహశీల్దార్‌లు హసీనా, ఫర్హీన్‌షేక్ వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.



సోమవారం లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్ వద్ద గవర్నర్ తమిళిసై, మంత్రులు మహమూద్ అలీ, తలసాని తదితరులు

## గ్రూప్-4 దరఖాస్తు గడువు పెంపు

ఫిబ్రవరి 3 వరకు అవకాశం

ఇప్పటి వరకు 8.47 లక్షల దరఖాస్తులు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** గ్రూప్-4 ఉద్యోగాల దరఖాస్తు గడువును పెంచుతూ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) నిర్ణయం తీసుకుంది. సోమవారం(జనవరి 30)తో గ్రూప్-4 దరఖాస్తు ముగిసినప్పటికీ ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోవడానికి ఆసక్తి చూపడంతో సోమవారం సర్వర్ కొంతసేపు మొరాయించింది. దీంతో దరఖాస్తు చేసుకోవాలనుకున్న నిరుద్యోగులు ఆందోళన చెందారు. గ్రూప్-4లో రెండు రోజుల క్రితం అదనంగా 141 పోస్టులను చేర్చిన నేపథ్యంలో ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోవడానికి సుముఖత చూపుతారని భావించిన టీఎస్‌పీఎస్‌సీ దరఖాస్తు గడువును ఫిబ్రవరి 3 వరకు పొడిగిస్తున్నట్టు ప్రకటించింది. ఇప్పటి వరక రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి 8,47,277 మంది దరఖాస్తు చేసుకున్నట్టు కమిషన్ ప్రకటించింది. ఆదివారం రోజున 58,845 మంది దరఖాస్తు చేసుకోగా.. సోమవారం 34,247 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే 8.47 లక్షల మంది దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో సుమారు 9 లక్షల మంది వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

**వివిధ పోస్టులకు రాత పరీక్షల తేదీలను ప్రకటించిన టిఎస్‌పిఎస్‌సి**

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ వివిధ నోటిఫికేషన్లను జారీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆయా నోటిఫికేషన్లకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించిన నేపథ్యంలో సోమవారం నిర్వహించిన కమిషన్ సమావేశంలో ఆయా నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలను నిర్వహించడానికి తేదిలను నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన తేదిలను కమిషన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. వ్యవసాయ శాఖలోని 148 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులకు జారీ చేసిన నోటిఫికేషన్ నంబర్ 27-2022, 28-2022కు సంబంధించి పరీక్షను ఏప్రిల్ 24న ఉదయం, మధ్యాహ్నాం నిర్వహించను న్నారు. డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ పోస్టులకు నిర్వహించే పరీక్షను మే 7న, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లోని లెక్చరర్ పోస్టులకు మే 13న, సాంకేతిక విద్య శాఖ, ఇంటర్ విద్య శాఖలోని ఫిజికల్ డైరక్టర్ పోస్టులకు మే 17న, ఇవే శాఖ ల్లోని లైబ్రేరి యన్ల పోస్టులకు మే 17న పరీక్ష ను కంప్యూ టర్ బేస్డ్‌గా నిర్వహిం చనున్నట్టు టీఎస్‌పీఎస్‌సీ ప్రకటించింది.


తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (LA) శాఖ

ఫారం-VII
కలెక్టర్ వారి కార్యాలయం, మహబూబ్‌నగర్
డిక్లరేషన్
(చట్టం-30 ఆఫ్ 2013 యొక్క సెక్షన్ 19(1) మరియు రూల్ 25 యొక్క సబ్ రూల్ (1) చూడండి)
నెం. Rev/G1/LAG/0030/2022-G-Section తేది: 05.01.2023

మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలము, వెలుగోముల గ్రామములో గల ఎ. 1.16గుం.ల విస్తీర్ణం గల భూములు ప్రజోపయోగ అవసరాల నిమిత్తం అనగా మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు యందు డిస్ట్రిబ్యూటరీ-46 దాసెల్ కి.మీ. 0.000 నుండి కి.మీ. 0.332 వరకు ఆవసరమైయున్నవని తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ వారు భావించుచున్నారు.
కావున మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలము, వెలుగోముల గ్రామము యందలి ఎ.1.16 గుం.ల విస్తీర్ణం గల భూములు ప్రామాణిక కొలతల ప్రకారం కొద్ది హెచ్చుతగ్గులతో విస్తీర్ణము కోసం డిక్లరేషన్ జారీ చేయబడినది.

గ్రామం: వెలుగోముల మండలం: మిడ్జిల్ జిల్లా : మహబూబ్‌నగర్

| క్ర. సం | సర్వే నెం. | మెట్ట ఐ.డి/ తరి | భూమి రకం | సేకరించ బడుచున్న ప్రతిపాదిత విస్తీర్ణము (ఎకరము లలో) ఎ.గుం. | ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | కట్టడ ములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 145 | మెట్ట | పట్టా | 0.23 | మట్ట స్వాతి భర్త : బాల్‌రాజ్‌గౌడ్ | | | | | | |
| | | | | 0.07 | చెర్ర బాల్‌రెడ్డి తండ్రి: లక్ష్మారెడ్డి | | | | | | |
| | | | | 0.20 | చెర్రవిజేందర్‌రెడ్డి తండ్రి: వెంకట్ నారాయణరెడ్డి | | | | | | |
| 2 | 160 | మెట్ట | పట్టా | 0.06 | చెర్ర రవీందర్‌రెడ్డి తండ్రి: సుధాకర్‌రెడ్డి | | | | | | |
| | | మొత్తం: | | 1.16 | | | | | | | |

ఈ డిక్లరేషను యాక్టు నెం.30 ఆఫ్ 2013 యొక్క విభాగము 15 క్రింద ఆసక్తిగల వ్యక్తుల నుండి అభ్యంతరములు విన్న మీదట జారీ చేయబడినది. భూసేకరణ ద్వారా ఏ కుటుంబాలు కూడా పునరావాసం పొందలేదు.
సేకరించబడుచున్న భూముల యందు త్రవ్వి తీయదగిన గనులు మరియు ఖనిజములు లేదా ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైనవి అనగా బొగ్గు, ఇనుప ఖనిజం, సుద్దరాయి లేదా ఇతర ఖనిజములు త్రవ్వి తీయనవసరం లేదు.
భూముల యొక్క ప్లానును ప్రత్యేక ఉప కలెక్టరు, LA R&R, యూనిట్ -II, సీటిపారుదల ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ వారి కార్యాలయములో అన్ని పని దినాలలో పరిశీలన నిమిత్తం ఉంచబడినది.

సం/- ప్రత్యేక ఉప కలెక్టరు LA R&R, యూనిట్-II, సీటిపారుదల ప్రాజెక్టులు, మహబూబ్‌నగర్.
సం/- అదనపు కలెక్టరు (Rev) మహబూబ్‌నగర్
సం/-ఎస్.వెంకటరావ్,ఐఏఎస్., జిల్లా కలెక్టరు మహబూబ్‌నగర్

DIPR.NO: 1149/LA/PP/Advt/Pub/2022-23

వార్త

కవులూ రచయితలూ బతికినంత కాలం చచ్చినట్లు పడుండి, చనిపోయిన తర్వాత బతకడం ప్రారంభిస్తారు.

-ముని మాణిక్యం

# ఆర్థిక విధానాలపై ఆత్మపరిశీలనేది?


భారత్ ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేన్నట్లు, ఇది మరింత దిగజారే అవకాశాలున్నట్లు ఆర్థికనిపుణుల అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. అటుకేంద్రం, ఇటు రాష్ట్రాలు అప్పులఊబిలో దిగబడిపోతున్నాయి. రానురాను పరిస్థితి మరింత విషమించే అవకాశాలున్నట్లు ఆర్థిక నిపుణులు చేస్తున్న హెచ్చరికలను పాలకులు పరిగణనలోకి తీసుకుంటున్నట్లు కన్పించడంలేదు. దేశ వ్యాప్తంగా రాష్ట్రాల పరిస్థితి పరిశీలిస్తే అప్పుల్లో పంజాబ్ అగ్రస్థానంలో ఉంటే, రాజస్థాన్ రెండోస్థానంలో, ఆంధ్రప్రదేశ్ ఐదోస్థానంలోనూ, చివరి స్థానంలో కర్ణాటక ఉన్నట్లుచెప్తున్నారు. భారతేకాదు ప్రపంచవ్యాప్తంగా కూడా అనేక దేశాలు రుణభారంతో క్రుంగిపోతున్నాయి. యేడాదియేడాదికి అప్పులు పెరిగిపోతున్నాయి. 2019తో పోలిస్తే ప్రపంచవ్యాప్తంగా దాదాపు ముప్ఫై శాతంపైగా పెరిగినట్లు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నివేదికలో వెల్లడించింది. అయితే కొవిడ్ సంక్షేమ సమయంలో ప్రపంచవ్యాప్తంగా దేశాలు ఆదాయాలను మించి భారీగా అప్పులు చేయాల్సి వచ్చింది. అభివృద్ధి చెందిన దేశాల్లో దాదాపు నలభైవరకు అధికరుణభారాన్ని మోస్తున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా వరుసగా కొవిడ్ విజృంభణతో ప్రభుత్వాలపై పెనుభారం పడింది. ప్రజారోగ్య సంరక్షణకు, పేదల ఆర్థికఅవసరాలకు ప్రాధాన్యత ఇవ్వడంతో వ్యయం ఊహించిన దానికంటే రెండురెట్లుగా పెరిగిపోయింది. 2018నాటికి జిడిపిలో 70.44 శాతం ఉన్న రుణభారం 2022 నాటికి 90.6శాతానికి చేరుకున్నది. ఇందులో కేంద్ర రుణాలు 60శాతం కాగా మిగిలినది రాష్ట్రాలవి. దేశంలో సగానికిపైగా రాష్ట్రాలు అప్పులో కూరుకుపోయాయని రిజర్వుబ్యాంకు నివేదికలు వెల్లడిస్తున్నాయి. 2019 మార్చి నాటికి రాష్ట్రాలు చెల్లించాల్సిన అప్పులు దాదాపు 48 లక్షల కోట్లుకాగా మొన్న 2022 నాటికి డెబ్భైలక్షల కోట్లకుపైగా చేరుకున్నాయి. ఇలాగే కొనసాగితే తీవ్ర ఆర్థికమాంద్యానికి దారితీస్తుందని మొన్న ప్రధానితో జరిగిన సమావేశంలో ఉన్నతాధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక తెలుగు రాష్ట్రాలపరిస్థితికి వస్తే ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ పరిస్థితి తీవ్రఆందోళనకరంగా ఉంది. రాబడి కన్నా ఖర్చు పెరిగిపోతుంది. ఆదాయ, వ్యయాల మధ్య ఉన్న అంతరాయం పూడ్చేందుకు పాలకులు మితిమీరిన అప్పులు చేస్తున్నారు. ఇంకొకపక్క ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మరొకపక్క నిర్మాణాత్మక అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడిపోతున్నాయి. పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా అన్నట్లు నెలనెలా జీతభత్యాలు చెల్లించడమే గగనమైపోతున్నది. ఒకటో తేదీ వస్తున్నదంటే జీతాల డబ్బుకోసం వెతికి ఏఖాతాలో ఉన్నా వెనకా ముందు ఆలోచించకుండా తెచ్చి సరిపెడుతున్నారు. ఇక అప్పిచ్చువారు ఎక్కడున్నారా అని వెతుకుతున్నట్లుగా ప్రభుత్వాల పరిస్థితిఉంది. అప్పులు ఇచ్చేపెద్దలు ఎలాంటి నిబంధనలు విధించినా అప్పులు పుట్టడమేమహాభాగ్యంగా భావించి వాటిని అంగీకరిస్తున్నారు. యేటా ఈ అప్పులకు వేలాది కోట్ల రూపాయలు వడ్డీ రూపేణా చెల్లించాల్సి వస్తుంది. మరొకపక్క కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆదాయాన్ని పెంచుకోవడంకోసం అన్నింటిపై పన్నులు వేస్తున్నారు. తాగే విస్కీపైన, చూసే సినిమాపైన పన్నులు పెంచడానికి ఏమాత్రం వెనుకాడడంలేదు. ఇటు ప్రత్యక్ష పన్నుల్లోనూ, అటు పరోక్ష పన్నుల్లోనూ తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. వాహన పన్నులు, భూముల రిజిస్ట్రేషన్ పన్నులన్నీ ఎప్పటికప్పుడు పెంచుకుంటూనే ఉన్నారు. కొత్త పన్ను గూర్చి మార్గాన్వేషణ నిరంతరం జరుగుతూనే ఉంది. ఇప్పుడు ఎసిడి అంటూ విద్యుత్ వినియోగదారులపై డిపాజిట్లభారం మోపుతున్నారు. పెరిగిన ధరలతో అటు వ్యవసాయరంగం, ఇటు పారిశ్రామిక రంగాలకు కోలుకోలేని దెబ్బతగులుతుంది. వేలాది పరిశ్రమలు మూతపడ్డాయి. గత రెండేళ్లలో క్రిమి సంహారక మందులు, ఎరువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పెట్టుబడులు ఎక్కువై, గిట్టుబాటుకాక వందలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇక కేంద్ర పాలకులు పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలతో ప్రజానీకం జీవనం దుర్భరమవుతున్నది. బతుకుభారం మోయలేనంత అసాధ్యంగా పెంచివేస్తున్నారు. ఈ ఆర్థిక భారంతో సామాన్యుల రాబడి మూడుపూటల తిండితినేందుకు సరిపోవడం లేదు. పేద, మధ్యతరగతి వర్గాల్లో కొనుగోలుశక్తి నశించి పొదుపు అదృశ్యమై సంపదంతా సంపన్నవర్గాల జేబుల్లోకి చేరిపోతుంది. అప్పుల్లో కూరుకుపోతున్నామని బాధ్యత కలిగిన నాయకులు ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడానికి పన్నులు పెంచక వేరే మార్గం లేదనే పాలకులవాదనను పరిశీలించాల్సి ఉందే. మారుతున్న పరిస్థితులు, అవసరాలు పెరుగుతున్న ఖర్చుల రీత్యా ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు ఆదాయం పెంచుకోవాల్సి ఉందే. కానీ అవి ప్రజలకు మోయలేని భారం కాకూడదు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసంప్రవేశపెడుతున్న పథకాలవిషయంలో పాలకులు పునరాలోచించాలి. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ముఖ్యమైన ప్రభుత్వశాఖల్లో నిజాయితీ పరులైన అధికారులను నియమిస్తే రెవెన్యూ రాబడులు మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆర్థికనిపుణులే అంటున్నారు. అప్పులు చేయడంకంటే అనవసరపు ఖర్చులు తగ్గించుకొని నిర్మాణాత్మకమైన అభివృద్ధి కార్య క్రమాలు చేపడితే తప్ప ఎన్నివేల కోట్ల అప్పులుతెచ్చినా, మరెన్ని వేల కోట్లరూపా యలు పన్నుల రూపంలో ప్రజ లపై భారం మోపినా ఆర్థిక సంక్షోభం నుండి బయట పడే అవకాశాలు లేవు. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపకల్పన చేస్తే కొంతలోకొంతయినా ఈ నష్టాల ఊబి నుండి బయటపడగలుగుతారు.

మర్రి విత్తనమంత చిన్న పద్యంలో మహావృక్షమంత అనుభవాన్ని ఇవ్వగలవాడు మహాకవి.



బైరన్

రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### సి.బి.ఐ.విచారణ జరపాలి!

**నకిలీ నోట్ల** కుంభకోణంలో పట్టుబడిన వైకాపా నాయకురాలు రసపుత్ర రజని గారిని బొందిలి కార్పొరేషన్ డైరెక్టర్ పదవి నుంచి తొలగించారు. అయితే ఆవిడ ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలుఇప్పిస్తానని, ఇంకా అనేక మోసాలకు పాల్పడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఆవిడకు ఆదర్శ మహిళ పురస్కారం అవార్డు ఇచ్చి ఘనంగా సత్కరించారు. పాలకపార్టీ మీడియాలో విశేష ప్రాచుర్యం కల్పించారు. పాలకపార్టీ పెద్దల సహాయ సహకారాలు లేకుండా అనేక నేరాలకు పాల్పడటం ఒక మహిళకు అసాధ్యం! పదవి నుంచి తొలగించారు కానీ ఆవిడపై కేసులు నమోద చేసి విచారణ జరిపించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. నేరాల తీవ్ర దృష్ట్యా ఇప్పటివరకు వచ్చిన, వస్తున్న ఆరోపణలపై సి.బి.ఐ విచారణ జరిపించాలి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కీలక పదవుల్లో ఉన్న నేతల మోసాలు బహిర్గతం కావడం అధికార పార్టీకి కోలుకోలేని దెబ్బ.

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ఇసుక ప్రహసనం!

**రాష్ట్రంలో** ఇసుక సరఫరాపై అధికారంలోకి వచ్చిన నాటి నుంచిపాలకుల ఆర్భాటప్రచారం శృతిమించిపోయింది. అంతా పారదర్శకం, అవకతవకల్లేవు. అందరికీ అందుబాటులో ఇసుక అంటూ వారం వారం చిట్‌ఫండ్ కంపెనీ లెక్కన ప్రకటనలు గుప్పిస్తున్నారు. అయితే గత ఆరు నెలలుగా ఇసుక అమ్మకం డబ్బు ప్రభుత్వ ఖజానాకు చేరని వైనం పత్రికల్లో వచ్చింది. దీనిపై పాలకుల్లో ఉలుకూ పలుకూ లేదు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా నదీగర్భాల నుంచి అర్ధరాత్రివరకు అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పాలక పార్టీలోనే ఈ అక్రమ దందాల్లోకొట్లాటలు వెలుగు చూస్తున్నాయి. గత ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేసి, బడాయి కబుర్లు చెప్పిన పెద్దలు ప్రస్తుత దుస్థితిపై పెదవి విప్పాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాఠశాలల్లో పర్యవేక్షణ అవసరం

**ప్రభుత్వ** పాఠశాలలను పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాల్సిన అవసరంఉంది. చాలాచోట్ల ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మార్చుతున్నారు. మద్యం సేవించి విలువైన పాఠశాల సామాగ్రిని ధ్వంసం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు చర్యలు తీసుకొని విద్యాలయాల పటిష్టతను కాపాడాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### అందరూ సహకరించాలి!

**వై.ఎస్.**వివేకానందరెడ్డి హత్యలో నిజం బయటకు రావాలని ఆరోపణలు ఎదుర్కొంటున్నఅవినాష్‌రెడ్డి, ముఖ్యమంత్రితోసహా ఆయన బంధువర్గం మొత్తం కోరుకుంటున్నారు. ఇప్పటికే హత్య జరిగి నాలుగు సంవత్సరాలు కావస్తున్నది. అనేక అడ్డంకులతో కేసు విచారణ ముందుకు సాగని పరిస్థితుల్లో కోర్టు ఆదేశాల మేరకు కేసు విచారణ పక్క రాష్ట్రానికి బదిలీ అయింది. ఈ పరిణామం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా వివేకానంద రెడ్డి బంధువుల కాల్ డేటా మొత్తం లోతుగా విచారిస్తే వాస్తవం బయటకు వస్తుంది. అందుకు సంబంధించిన వారందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి హత్యలో వారి ప్రమేయం లేదని, హంతకులను కాపాడే ప్రయత్నం జరగలేదని నిరూపించుకోవాలి.

-కె.కోటేశ్వరరావు, విశాఖపట్నం

### టిఆర్టీ నోటిఫికేషన్‌పై ఆశలు

**ఎనభైవేల** ఉద్యోగాల్లో భాగంగా ఇప్పటికే వివిధ ఉద్యోగాలకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వడం నోటిఫికేషన్లు జారీకావడం జరుగుతుంది. కానీ టెట్‌ముగిసి ఎనిమిదినెలలు అవుతున్నా ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి టిఆర్టీ నోటిఫికేషన్ జారీకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం వల్ల నాలుగు లక్షల మంది అభ్యర్థులు నిరాశలోఉన్నారు. టీచర్లపదోన్నతులు బదలీలప్రక్రియ రాబోయే 40 రోజుల్లో పూర్తి చేసిన తర్వాత మళ్లీ కొత్తగా టీచర్ల ఖాళీలు వివరాలు వెల్లడిఅవుతాయి. కొత్తఖాళీలకు మార్చ్ లేదా ఏప్రిల్‌లో ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తే మేలో టిఆర్టీ నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఎక్కువ ఉంది. గత సంవత్సరంక్రితం ఆర్థికశాఖ అనుమతికోసం 9600 పోస్టులతో విద్యాశాఖ అధికారులు ఫైల్‌పంపినారు. ఆఫైల్ ఇప్పటికీ పెండింగ్‌లోఉంది.

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### టెట్ నిర్వహించాలి

**తెలంగాణ** ప్రభుత్వం ఇదివరకు చాలా వరకు నోటిఫికేషన్లను ఇవ్వడంజరిగింది. కావున అదేవిధంగా మరో టెట్‌ను నిర్వహించాల్సిన అవసరంఉంది. డిఎస్సీ, గురుకులాలకు సంబంధించి టిజిటి, పిజిటి రాయాలంటే ఖచ్చితంగా టెట్ అవసరం. కాబట్టి ఎన్‌సిఆర్‌టి ప్రకారం టెట్ అనేది సంవత్సరంగాను రెండుసార్లు నిర్వహించాల్సి ఉంటుంది. కానితెలంగాణఏర్పడినతర్వాత టెట్‌ను 2016, 2017, 2022 మాత్రమే నిర్వహించింది. దీనివలన చాలా మంది అభ్యర్థులు క్వాలిఫై కానీ వారు ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరోసారి టెట్ నిర్వహించాలి.

-దేవులపల్లి రమేశ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# మూడు ఈశాన్య రాష్ట్రాలు దక్కేది ఎవరికి?

ఎన్నికలు జరుగుతున్న మూడు ఈశాన్యరాష్ట్రాలలో త్రిపురలో మరొకసారి అధికారాని నిలబెట్టుకొని మేఘాలయ, నాగాలాండ్‌లో బలం పెంచుకోవాలని భారతీయ జనతాపార్టీ ప్రయత్నిస్తుంది. త్రిపురలో తిరిగి అధికారం చేజిక్కించుకోవాలని కమ్యూనిస్టులు మేఘాలయ, నాగాలాండ్‌లో స్థానిక ప్రాంతీయ పార్టీలు తమ ప్రాబల్యాన్ని నిలుపుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. కానీ ఈ మూడు రాష్ట్రాలలో ఏక ఒక్క రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు బలాన్ని సాధించి నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం లేకపోవచ్చు.



డాక్టర్ తిరునావారి శేషు

భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాలు గిరిజన సంస్కృతికి సంప్రదాయాలకు నిలయాలు. భారత్‌కి సరిహద్దు రక్షణ భాగస్వామ్య ప్రాంతాలేకాదు చిన్న రాష్ట్రాలు కావడం వలన రాజకీయ అస్థిరతకు మారుపేరుగా మారిపోయినాయి. ఎనిమిది కీలకమైన ఈశాన్య రాష్ట్రాలు ఒక్కోక రాష్ట్రం ఒక్కొక్క ప్రత్యేకతను కలిగినవే. జనాభా జనసాంద్రత తక్కువగా ఉన్నా, అభివృద్ధిలో వెనుకబడి ఉన్నా, రాజకీయాలకు రాజకీయ పార్టీలకు మాత్రం ఈ ప్రాంతంలో కొదవలేదు. అసాంలో తరుణ్‌గోగోయ్, సిక్కింలో పవన్‌కుమార్ చామ్లింగ్, మేఘాలయ నుండి పిఎ సంగ్మ, నాగాలాండ్‌లో ఎస్‌ఏ జమీర్, త్రిపురలో మాణిక్ సర్కార్, అరుణాచల్ ప్రదేశ్‌లో గెగాంగ్‌అపాంగ్, మణిపూర్‌లో లాల్ తన్వాలా లాంటి వారు ఈశాన్య రాష్ట్రాల నుండి భారతదేశ రాజకీయాల్లో తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్నవారే. ఒకనాడు కాంగ్రెస్‌కి కంచుకోటగా ఉన్న ఈశాన్యరాష్ట్రాల్లో నేడు ఏఒక్క ఈశాన్య రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని దయనీయస్థితిలోకి వెళ్లిపోయింది. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈశాన్య రాష్ట్రాలలో బిజెపి బలం పుంజుకుంటుందనే చెప్పాలి. అసాం, త్రిపుర, మణిపూర్‌లలో బిజెపి సొంతంగా అధికారంలోకి వచ్చింది. అలాగే అరుణాచల్‌ప్రదేశ్ సిక్కిం, నాగాలాండ్, మేఘాలయంలో సంకీర్ణ భాగస్వామ్యం పార్టీగా వ్యవహరిస్తుంది. మిజోరంలో జోరాం తుంగ నాయకత్వంలోని మిజో నేషనల్ ఫ్రంట్ అధికారంలో ఉన్నప్పటికీ ఆపార్టీ కూడా ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షంగా ఉండటంతో ఈశాన్య రాష్ట్రాలపై బిజెపి పూర్తిస్థాయిలో పట్టు సాధించింది అనే చెప్పాలి. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ప్రభుత్వఏర్పాటులో కీలక భాగస్వామ్య పార్టీలుగా మారి రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ శాసనసభ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 2న ఎన్నికల ఫలితాలు వెల్లడికాబోతున్నాయి. త్రిపురలో భారతీయ జనతాపార్టీ అధికారంలో ఉంటే మిగతా రెండు రాష్ట్రాలైన మేఘాలయ, నాగాలాండ్‌లో భారతీయ జనతాపార్టీ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామ్యపక్షంగా కొనసాగుతుంది. కాబట్టి ఈ మూడు రాష్ట్రాలను తిరిగి బిజెపి, బిజెపి భాగస్వామ్యపక్షాలు నిలబెట్టుకుంటాయా లేక త్రిపురలో లెఫ్ట్‌ఫ్రంట్ మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ పాగా వేయబోతున్నాయా అనేది ఎన్నికల ఫలితాలు తేల్చబోతున్నాయి. మూడు ఈశాన్యరాష్ట్రాలకు జరుగుతున్న ఎన్నికలలో త్రిపుర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యత గల ఎన్నికలుగా భావించాలి. ఎందుకంటే 2018లో జరిగిన త్రిపుర శాసనసభ ఎన్నికలలో పాతికేళ్ల వామపక్ష పాలనకు తెరదించి బిజెపి అనూహ్య విజయం సాధించింది. వరుసగా 20 సంవత్సరాలు త్రిపురకు ముఖ్యమంత్రిగా పనిచేసిన మాణిక్‌సర్కార్ నిరాడంబరత, అవినీతిరహిత పాలన అందించినా 2018 త్రిపుర శాసనసభ ఎన్నికలలో ఓడిపోరాటాన్ని కమ్యూనిస్టుపార్టీ జీర్ణించుకోలేపోతుంది. త్రిపురలో కమ్యూనిస్టులు సుదీర్ఘకాలం అధికారంలో ఉండటం వీరి పాలనా కాలంలో త్రిపుర పెద్దగా అభివృద్ధి చెందకపోవడం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడకపోవడంతో యువతలో ఏర్పడిన సంతృప్తి గిరిజనులలో పట్టుకోల్పోవడంతో కమ్యూనిస్టులకు త్రిపురలో అనూహ్య ఓటమి ఎదురైంది. 2018 ఎన్నికలకు ముందు త్రిపురలో ఒక కౌన్సిలర్‌కానీ వార్డు మెంబర్ కానీ లేని బిజెపి శాసనసభ




ఎన్నికలలో మొత్తం 60శాసనసభ స్థానాలకుగాను 36 స్థానాలలో జయకేతనం ఎగురవేసి అధికారంలోకి రావటం సంచలనమే కానీ ఈ ఐదు సంవత్సరాల బిజెపి పాలనలో ముఖ్యమంత్రి బ్లిపవదేవ్ పేలవ పనితీరు పార్టీలో చెలరేగిన అసమ్మతి భాగస్వామ్య గిరిజన పార్టీ ఐ.పి.ఎఫ్.టితో సఖ్యతను కొనసాగించలేకపోవడంతో ముఖ్యమంత్రిని మార్చినా త్రిపురలో బిజెపి పరిస్థితి మెరుగుపడలేదు. కొత్త ముఖ్యమంత్రి మాణిక్ షా కూడా పరిస్థితిని చక్కదిద్దలేకపోయినారు. బిజెపి భాగస్వామ్యపక్షమైన గిరిజన ప్రాంతాలలో ప్రాబల్యం గల ఇండిజీనియస్ పీపుల్స్‌ఫ్రంట్ ఆఫ్ త్రిపుర ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడం బిజెపి విజయ అవకాశాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఎలాగైనా త్రిపురలో గెలిచి దేశంలో తన ఉనికిని కాపాడుకోవాలని కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకుని గెలుపుకోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారు. గ్రేటర్ తిప్రాల్యాండ్ నినాదంతో ఎన్నికలలో ఒంటరిగా బరిలోకిదిగుతున్న ప్రద్యుత్ మాణిక్యదేవ్ బర్మన్ నాయకత్వంలోని తిప్రామోతా పార్టీ తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు బిజెపి కమ్యూనిస్టుల విజయ అవకాశాలను ప్రభావితం చేసే అవకాశంలేకపోలేదు. 1972లో రాష్ట్రంగా ఏర్పాటు అయిన మేఘాలయ రాజకీయ అస్థిరతకు సంకీర్ణ రాజకీయాలకు పెట్టింది పేరు. 60శాసనసభ స్థానాలు ఉన్న ఈ చిన్న రాష్ట్ర రాజకీయాలపై మేఘాలయ ముఖ్యమంత్రిగా లోక్‌సభ స్పీకర్‌గా పనిచేసిన పూర్ణో ఏ సంగ్మ కుటుంబానికి 1988 నుండి బలమైన పట్టు కొనసాగుతుంది. 2018 శాసనసభ ఎన్నికలలో మేఘాలయలో ప్రభుత్వ ఏర్పాటుకి ఏ పార్టీకి మెజార్టీ రాని పక్షంలో ఎన్‌పిపి, యుడిఎఫ్, పిడిఎఫ్, బిజెపిలతో కలిసి మేఘాలయ డెమొక్రటిక్ అలయన్స్ పేరుతో పిఏ సంగ్మా కుమారుడు కాన్‌రాడ్ సంగ్మా ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు అయింది. కానీ ప్రస్తుతం మేఘాలయ శాసనసభకి జరుగుతున్న ఎన్నికలలో బిజెపి, నేషనల్ పుల్స్ పార్టీలు కూటమిగా కాకుండా ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడం మేఘాలయ మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత ప్రతిపక్షనేత ముకుల్ సంగ్మ తృణమూల్ కాంగ్రెస్‌లో చేరటం వలన టిఎంసి బలపడటంతో మరొకసారి శాసనసభ ఎన్నికలలో ఏ పార్టీకి మెజార్టీ వచ్చే అవకాశం కనిపించడం లేదు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో 21 శాసనసభ స్థానాలు గెలిచి ఏకైక పెద్దపార్టీగా నిలిచినా మాజీ ముఖ్యమంత్రి ముకుల్ సంగ్మాతో పాటు అనేకమంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయించడం వలన కాంగ్రెస్ పార్టీ బలహీనపడిందనే చెప్పాలి. ప్రధాన పోటీ మాత్రం ఎన్‌పిపి, తృణమూల్ కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉండే అవకాశం ఉంది. మరొకసారి మేఘాలయలో సంకీర్ణసర్కారు ఏర్పాడే అవకాశం కనిపిస్తుంది. నాగాలాండ్ రాజకీయాలలో ఆది నుండి స్థానిక ప్రాంతీయ పార్టీలదే రాజకీయ ఆధిపత్యం. 2003లో ఏర్పాటు అయిన నాగా పీపుల్స్ ఫ్రంట్ నాగాలాండ్‌లో బలమైన రాజకీయ పార్టీగా కొనసాగుతుంది. 2018 శాసనసభ ఎన్నికలలో 26 శాసనసభ స్థానాలు గెలిచి ఏకైక పెద్దపార్టీగా అవతరించినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. ఎన్‌పిఎఫ్ నుండి బయటకు వెళ్లి నేషనలిస్టు డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్‌పార్టీ నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి నిపురియో బిజెపితో కలిసి సంకీర్ణ సర్కారుని 2018లో ఏర్పాటు చేశారు. తర్వాత జరిగిన పరిణామాలలో ఎన్‌పిఎఫ్ కూడా ప్రభుత్వంలో చేరడంతో రాష్ట్రంలో ప్రతిపక్షంలేని పరిస్థితులు ఏర్పడినాయి. గతంలో ఈ రాష్ట్రంలో ఉనికిలో లేని బిజెపి 2018 శాసనసభ ఎన్నికలలో ఏకంగా 12 శాసనసభ స్థానాలు గెలవడంతో ఈసారి మరిన్నిస్థానాలలో విజయం సాధించిప్రభుత్వ ఏర్పాటులో కీలకం కావాలని భారతీయ జనతాపార్టీ ఆశిస్తుంది. ప్రధాని పోటీ మాత్రం ఎన్‌డిపిపి, ఎన్‌పిఎఫ్ మధ్యలోనే ఉండే అవకాశం ఉంది. 2003 తర్వాత నాగాలాండ్‌లో కాంగ్రెస్ క్రమంగా తన బలాన్ని కోల్పోతుందనే చెప్పాలి. ఎన్నికలు జరుగుతున్న మూడు ఈశాన్యరాష్ట్రాలలో త్రిపురలో మరొకసారి అధికారాని నిలబెట్టుకొని మేఘాలయ, నాగాలాండ్‌లో బలం పెంచుకోవాలని భారతీయజనతాపార్టీ ప్రయత్నిస్తుంది. త్రిపురలో తిరిగి అధికారం చేజిక్కించుకోవాలని కమ్యూనిస్టులు మేఘాలయ, నాగాలాండ్‌లో స్థానిక ప్రాంతీయ పార్టీలు తమ ప్రాబల్యాన్ని నిలుపుకోవడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. త్రిపుర, మేఘాలయలో తృణమూల్ కాంగ్రెస్ కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. కానీ ఈ మూడు రాష్ట్రాలలో ఏక ఒక్క రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ తన పూర్వపు బలాన్ని సాధించి నిర్ణయాత్మక శక్తిగా మారే అవకాశం లేకపోవచ్చు. ●

# కంటి వెలుగుతో అంధత్వ నిర్మూలన

బొల్లం బాలకృష్ణ

సర్వేంద్రియానం నయనం ప్రధానంఅంటారుపెద్దలు. అంటేఅన్ని అవయవాలల్లోకెల్లా కన్ను అత్యంత ప్రధానమైంది. మనకు తెలియకుండానే మన కంటికి పలు సమస్యలు వచ్చిఉంటాయి. అవి దీర్ఘకాలికంగా పట్టించుకోకపోయినట్లయితే అవితీవ్రమైన కంటి సమస్యలుగా మారుతాయి. చాలా మంది కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ గణాంకాల ప్రకారం తెలంగాణా రాష్ట్రంలోని 25 శాతంమంది ప్రజలు కంటిసమస్యలతో బాధపడుతున్నారు. తెలంగాణలో అంధత్వం నిర్మూలన కొరకైతెలంగాణరాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం రాష్ట్ర ప్రజలకు ఒకవరం అని చెప్పవచ్చు. కంటివెలుగు పథకం ద్వారా రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుంది. అంధత్వానికి గురైన అన్నిప్రాంతాల ప్రజలకు, వారు ఎక్కడ నివసిస్తున్నా, ఏమి చేస్తున్నా, ఏ కంటి సమస్య ఉన్నవారైనా, నివారణ మార్గాలను, అత్యున్నత నాణ్యత కలిగిన వైద్యాన్ని ఖర్చులేకుండా అందుబాటులోనికి తేవడమే ఈ పథకం లక్ష్యం. ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులను అందచేస్తున్నారు. అన్నివర్గాల ప్రజలకు ఎటువంటి కంటి సమస్యలు ఉన్నా ఉచితంగా వైద్యం అందించే కార్యక్రమం కంటివెలుగు పథకం. ఈ పథకాన్ని మొదటి విడత 15 ఆగస్టు 2018 మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని మల్కాపూర్‌లో ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ప్రారంభించారు. మొదటి విడతలో ఈ పథకం కోసం దాదాపు 107కోట్లు కేటాయించారు. మొదటి విడత విజయవంతం కావడంతో రెండో విడతకోసం దాదాపు200కోట్లు కేటాయించి2023 జనవరి18న ఖమ్మంజిల్లాలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి తెలంగాణ ముఖ్యమంత్రితోపాటు ఢిల్లీ, పంజాబ్, కేరళ ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. జనాభా లెక్కించినట్లుగా ప్రతి ఇంటింటికి సర్వేకార్యక్రమం జరుగుతున్నది. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా క్యాంపులు నిర్వహించాలని ఇటీవల నిర్ణయించారు. ఎటువంటి అవకతవకలు, అక్రమాలకు ఆస్కారం లేకుండా ఆధార్ నంబర్ నమోదు చేసుకొని సర్వేలో గుర్తించిన బాధితులకు పరీక్షలు, ఉచితంగా మందులు, కళ్లద్దాలు ఇవ్వడం నిజంగా గ్రామీణ, పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరం. గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిగా, పట్టణాల్లో వార్డును పరిధిగా కంటివెలుగు క్యాంపులను నిర్వహిస్తున్నారు. ఈ క్యాంపులో ఒక మెడికల్ ఆఫీసర్, కంటి వైద్యుడు, ఏఎన్‌ఎంలు, సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లతో కూడిన ఆరు నుంచి ఎనిమిది మందితో కూడిన బృందం సేవలందిస్తుంది. ఈ వైద్యబృందం రోజుకు గ్రామీణ ప్రాంతాల్లో 250 మందికి, పట్టణ ప్రాంతాల్లో 300మదికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పథకంలో 799 బందాల్లో 940 మంది మెడికల్ ఆఫీసర్లు, వెయ్యి మంది కంటివైద్యనిపుణులు మొత్తంగా 33వేల మంది సిబ్బందిని ఈ కార్యక్రమం కోసం కేటాయించారు. ఈ కార్యక్రమంలో కంటి ఆరోగ్యానికి, రక్షణ చర్యలు కూడా వైద్యసిబ్బంది సూచిస్తున్నది. ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొనిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ కంటివెలుగు పథకం, ఒడిశా ప్రభుత్వం సునేత్ర అనే పథకాలు రూపొందించాయి. ఇంత మంచి పథకాన్ని మరికొన్ని రాష్ట్రాలు కూడా ప్రారంభించే అవకాశం ఉంది. దేశం మొత్తం కూడా ఈ కార్యక్రమం అమలైతే భారతదేశం అంధత్వరహిత దేశంగా అవతరిస్తుంది. ●

# చైనాకి భారత్ ప్రత్యామ్నాయం అవుతుందా?

బి. లలితానంద ప్రసాద్

ఇటీవల జపాన్ ప్రధాని అమెరికా పర్యటన అనంతరం అమెరికా వారికి ప్రధాన వాణిజ్య భాగస్వామిగా జపాన్ని ఉభయ దేశాలు పరిగణిస్తున్నాయి. కానీ కొందరు విశ్లేషకులు అమెరికాకి జపాన్ కన్నా ఇండియాతోనే పటిష్టమైన సంబంధాల ద్వారా ఇండోపసిఫిక్ ప్రాంతంలో భవిష్యత్తు అంతా భారత్ చేతుల్లో ఉన్నట్లుగా అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక చరిత్ర అంతా భారత్, చైనాలకు సంబంధించినదిగా ఉండేది. ప్రపంచ బ్యాంకు మారే డాలర్ విలువతో 1980లలో ఇండియా జిడిపి చైనా జిడిపిలో 60శాతం. 2001లో చైనా ప్రపంచ వాణిజ్య సంస్థలోచేరింది. అప్పటికి ఇండియా జిడిపి చైనాతో పోల్చితే 28 శాతం. అనేక సంవత్సరాల అనంతరం 21 శతాబ్దంలో వేగవంతంగా వృద్ధి చెందినా 2021 నాటికి మరింత దిగజారి చైనాతో పోల్చినప్పుడు అది 17శాతం మాత్రమే. జనాభాలో చైనాతో పోటీపడినా, అధిగమించనున్నా, ప్రపంచస్థాయి సైబర్ పరిశ్రమ వృద్ధి చెందినా తయారీ రంగంలో మాత్రం చైనా అగ్రగామిగా ఉండి ఆసియాలోనేగాక ప్రపంచంలోనే సుస్థిరమైంది. ఇండియా వెనుకబడింది. అసమతుల్యవృద్ధి, ఆధునిక రాజకీయ చోదకశక్తిగా ఆధునిక ప్రపంచ రాజకీయాలన్నింటినీ నడిపిస్తోంది. ఇది అనేకుల అవగాహన సామర్థ్యం మించిఉంది. తొలినాళ్లలో బ్రిటన్ తన పారిశ్రామిక విప్లవంతో ఏకకాలంలో తయారీలో ప్రపంచస్థాయి అధినేతగా 19వ శతాబ్దంలో గుర్తింపు పొందింది. మిగతా ఐరోపా, బ్రిటన్‌తో గల అనుసంధానంతో పాశ్చాత్య ఆధిపత్యం విశ్వవ్యాప్తమైంది. జపాన్ పారిశ్రామిక ఆరంభ విజయాలతో 19వ శతాబ్దం చివరికి ఆసియాలోని గొప్పశక్తిమంత సామ్రాజ్యంగా రూపొందింది. కొన్ని సార్లు దాన్ని ఆసియా బ్రిటన్‌గా పిలిచారు. ఈ ప్రాంతీయ ఆధికృత వారి తలకెక్కింది. తల బిరుసుతనం పెరిగింది. అది నిర్మూలన దిశగా సామ్రాజ్యవాదంగా పరిణమించింది. ఆధిపత్యానికై అంగలార్చింది. తహతహలాడింది. తగు రీతిలో పరిణామాలు చవిచూసింది. ప్రస్తుతం జపాన్ స్థానంలో అదే రీతిలోచైనా ఆవిర్భవించింది. అంతేగాక అదేవిధంగా వారి మార్గంలో ప్రాంతీయ ఆధిపత్యానికై ఎడతెగని ప్రయత్నాలు నిరంతరం చేస్తూనే ఉంది. గత 40 సంవత్సరాలలో ఇండియా కూడా చైనా లాగా వృద్ధిరేటు సమంగా సాధించగలిగి ఉంటే అది పది ట్రిలియన్ల డాలర్లకు చేరి ఉండేది. ప్రస్తుత 2.73 ట్రిలియన్లకు బదులుగా, ఈస్థాయి ఆర్థిక వ్యవస్థలో ఇక్కడి సైనిక వ్యయం పరిగణించినప్పుడు కొందరు దౌత్య, ఆర్థికవేత్తలు, ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రమాదం ఏమీ లేదు అంటున్నారు. ఈరెండు దేశాల మధ్యసమస్త అంతరాలు ముగియడం ప్రారంభిస్తే అది ప్రాంతీయ ఆధిపత్యాల్లో మార్పుకు దారితీస్తుంది. దానితో చైనా సైతం ప్రపంచ రాకీయాలలో తమ స్థానానికి సంబంధించిన పునర్ఆలోచన చేయకతప్పదు. ఆసియాలో చైనా సంపన్నత అగ్రరాజ్యం అమెరికాకు సమస్యకాదు. వారి సమస్యఅంతా ఇండియా పేదరికంలో ఉండటమే. సమీప కాలంలో మధ్యంతర కాలంలో ఆసియా పెద్ద దేశాల నడుమ అసమత్వం



కారణంగా తమ పొత్తుదార్లతో కలిసి చైనా ఆకాంక్షల్ని, శక్తి సామర్థ్యాన్ని నియంత్రణలో ఉంచడమే. వారి శక్తి కేంద్రీకరణ అంతా తాత్కాలిక ప్రమాదంపైగాక మరింతగా దీర్ఘకాల ప్రాతిపదికగా ఉండాలని కొందరు అక్కడ కోరుకుంటున్నారు. ఇండియా అమెరికాలకు అనేక అంశాలలో పరస్పర అంగీకారం లేదు. ఉండకపోవచ్చు. కానీ అమెరికా జాతీయ ప్రయోజనాలు మాత్రం స్థిరంగా ఇండియా వృద్ధితో ముడిపడి ఉన్నాయనేది కాదనలేని వాస్తవం. ఇండియా ఆర్థికసామర్థ్యం ఇంతవరకు ప్రపంచస్థాయి ఇన్ఫర్మేషన్ సాంకేతికతతో కూడుకొని ఉన్నది. బెంగళూరు, హైదరాబాద్ లాంటి పట్టణాలు వీటికి కేంద్రాలైనా అంతిమంగా ఇవన్నీ నూతనఉన్నత, మధ్యతరగతి ఆవిర్భావానికి ప్రేరకాలైనాయి. అయితే సైబర్ సాంకేతికత ఒక్కటే ఇండియాకు అవసరమైన పునరుద్ధానికి సరిపోదు. ఇక్కడ మన పేదరికం గణనీయంగా తగ్గాలన్నా, పూర్తి నిర్మూలన జరగాలన్నా, అంతర్జాతీయస్థాయి అభివృద్ధి దిశగా పయనించాలన్నా చైనా లాగా ఇండియా కూడా ఒక గొప్ప తయారీ శక్తిగా రూపొందించాలి. ఏ సేవారంగం దీనికి ప్రత్యామ్నాయం ఎన్నటికీ కాబోవు. ప్రపంచ బ్యాంకు 2021లో అంచనాల ప్రకారం మనదేశంలో 360 మిలియన్ల పిల్లలు 14 సంవత్సరంలోపు వారు ఉన్నారు. వీరు చైనా కన్నా 112మిలియన్లు ఎక్కువ. ఐటి రంగం వీరిలో బహుకొద్ది మందికి మాత్రమే ఉద్యోగాలు కల్పించగలదు. కోట్లాదిమంది భారతీయ శ్రామికులు ఇంగ్లీష్‌మాట్లాడలేరు. లెక్కల్లో పరిజ్ఞానం సాపేక్షికంగా తక్కువ. వీరందరికీ తగు శిక్షణలతో పరిశ్రమల్లో పని, వివిధరూపాల ఉపాధి కల్పనలు మాత్రమే దారిద్ర్య నిర్మూలన పరిష్కార మార్గాలు. పెట్టుబడిదారుల గుప్పెట్లో ప్రభుత్వాలు వీటికి ఎంతవరకు సుముఖంగా ఉంటాయనేది ప్రశ్నార్థకం. ప్రపంచమార్కెట్‌కు అనుగుణంగా తయారీ రంగం సంసిద్ధత ప్రయత్నాలు మొదలు పెట్టడానికి ఇంతదాకా ఇండియా పూనుకోలేదు. అరకొర మౌలిక సదుపాయాలు, ఖరీదైన విద్యుత్ సప్లయ్, ప్రేరకరాహిత్య అలసత్వ యంత్రాంగం, సంక్లిష్ట చట్టాలు, సర్వత్ర రాజకీయ జోక్యం, అవినీతి, బంధుప్రీతి, వ్యవస్థల్ని మించి వ్యక్తుల ప్రాబల్యం పెరగడం, సమస్త విలువలరాహిత్యం, సర్వత్ర ద్వంద్వ ప్రమాణాలు, కీలకస్థానాల్లో వారికి దార్శినికతాలోపం, ఉన్నత స్థానాల్లో వారి నడుమ నిరంతరం పరస్పర సంఘర్షణ వైఖరి లాంటివి అనేకం ఆసియా పారిశ్రామికీకరణలో ఇండియాని ముఖ్య భాగ స్వామి కాకుండా నిరోధించాయి. జపాన్, దక్షిణ కొరియా, తైవాన్, సింగపూర్, వియత్నం, చైనాలు అన్నీ ఇండియాని మించిపోయి పోటీలో ముందున్నాయి. ఇండియాకి ఇదంతా అనుకున్నా ప్రస్తుతం దేశీయంగా, అంతర్జాతీయంగా పలు సాలనుకూల అంశాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా అనేక దేశాలు చైనా ఆధారితాన్ని తగ్గించు కోవాలని చూస్తున్నాయి. లేక ఉపసంహారానికి సిద్ధమై ఉన్నాయి. సంవత్సరాల తరబడి జాతీయ రహదారులు, రైల్ రోడ్స్, ఓడ రేవులు లాంటి వాటిపై పెట్టుబడులలో ఆయా నియంత్రణలలో సవరణలు, సంస్కరణలు లాంటి వాటితో దీర్ఘకాల ఆటంకాలను తొలగించే దిశగా పయనిస్తున్నాయి. తద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించే అవకాశాలు మెరుగైనట్లు కనిపిస్తున్నాయి. ఒకపక్క మన దేశం దేశీయ పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రయత్నిస్తుంది. మరోపక్క అమెరికా విధాన నిర్దేశికులు గుర్తుంచు కోవాలి. ఇండియా ఆర్థిక అభివృద్ధి అమెరికాకి, ఇండో పసిఫిక్ ప్రాంతంలో మరింత కీలకంగా పరిగణించాలి. తదనుగుణంగా వారి విదేశీ వాణిజ్య విధానాలను రూపొందించాలి. ఇది ప్రపంచ నూతన బహుముఖ ఆధిపత్యపోరులో వారికి ఎంతైనా అవసరం. ఇందుకు ఇండియా ఉత్పత్తులు అమెరికా మార్కెట్లో అందుబాటులో ఉండేటట్లు ఉభయ దేశాలు చూడాలి. ●



## చావనైనా చస్తా.. బిజెపితో చేతులు కలపను

### బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్

**పాట్నా, జనవరి 30:** చావనైనా చస్తానుగానీ..ఇకముందు బిజెపితో మాత్రం చేతులు కలపనని బీహార్ ముఖ్యమంత్రి,జెడియు అధినేత నితీశ్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు.బిజెపిది బోగస్‌పార్టీ అని నితీశ్ విమర్శించారు. బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్‌పై ఆధారం లేకుండా కేసులు పెడుతున్నారని కేంద్రంలో అధికారంలోఉన్న బిజెపి నేతలనుద్దేశిస్తూ నితీశ్ మండిపడ్డారు. లాలూప్రసాద్ యాదవ్‌పై కేసులు పెట్టి ఆపార్టీ ఏంసాధించిందని నితీశ్ విమర్శించారు. తాము అటల్‌బిహారీ వాజ్‌పేయిని అనుసరించేవారమని నితీశ్ అన్నారు.ఆయనతో తమకుబాగుండేదన్నారు. 2017లో బిజెపితో జట్టుకట్టాం. ఆతర్వాత విడిపోయామని నితీశ్ తనపార్టీకున్న గత అనుబంధాన్ని గుర్తుచేశారు.బిజెపితో కలిసిపోటీ చేయగా, ఆఎన్నికల్లో తమకు తక్కువ సీట్లు వచ్చినా..తనను సిఎం పదవి చేపట్టమని బిజెపివారే కోరారని నితీశ్ పేర్కొన్నారు. అయితే,ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులనే బిజెపి ఓడించిందని నితీశ్ ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్ని కల్లో బీహార్‌లోని 40 సీట్లలో 36 గెలుస్తామని చెబుతున్న బిజెపికి ఒక్క సీటు కూడారాదని నితీశ్ జోస్యం చెప్పారు.కాగా,తాము మరోసారి జెడియుతో పొత్తు పెట్టుకోబో మని, మరోసారి మోసగించే అవకాశం నితీశ్‌కు ఇవ్వమని బిజెపి బీహార్ శాఖ ఆదివారం ప్రకటించింది. మరుసటిరోజే అందుకు నితీశ్ కౌంటరివ్వడం గమనార్హం.

### కత్తితో వీరంగం సృష్టించిన ముర్తజా అబ్బాసీకి

## మరణశిక్ష విధించిన కోర్టు



**లక్నో, జనవరి 30:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రసిద్ధ గోరఖ్‌నాథ్ ఆలయంలోకి చొరబడి కత్తితో భీభత్సం సృష్టించిన ఘటనలో జాతీయ దర్యాప్తు సంస్థ కోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ముర్తాజా అబ్బాసీని దోషిగా తేల్చిన ప్రత్యేక ఎన్ఐఎ కోర్టు అతడికి మరణశిక్ష విధించింది. దాదాపు తొమ్మిది నెలల క్రితం గతేడాది ఏప్రిల్‌లో గోరఖ్‌పుర్‌లోని గోరఖ్‌నాథ్ ఆలయంలో భద్రతా ఉల్లంఘన ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. గోరఖ్‌పుర్‌కు చెందిన ముర్తజా అబ్బాసీ కత్తితో వీరంగం సృష్టించారు. ఆలయంలోకి బలవంతంగా ప్రవేశించేందుకు యత్నించిన అతడు అడ్డొచ్చిన యుపి పిఎసి జవాన్లపై దాడి చేశాడు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయం భక్తులతో నిండిపోయిన సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లుగాయపడ్డారు. అనంతరం పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అబ్బాసీని పోలీసులు పట్టుకుని అరెస్టుచేశారు. ఉగ్రకుట్రలో భాగంగానే నిందితుడు ఈ దాడికి పాల్పడినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అనంతరం ఈ ఘటనపై ఉగ్రవాద నిరోధక బృందం దర్యాప్తు చేపట్టింది. విచారణలో అబ్బాసీ నుంచి కీలక విషయాలుబయటికొచ్చాయి. తనకు ఐసిస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలున్నట్లు అతడు దర్యాప్తులో అంగీకరించాడు. సుదీర్ఘ విచా రణ అనంతరం ఈ కేసులో అబ్బాసీని ఎన్ఐఎ కోర్టు దోషిగా తేల్చింది. అతడికి మరణశిక్ష విధిస్తూ నేడు తీర్పు వెలువరించింది. అబ్బాసీ ఐఐటి ముంబయి నుంచి 2015లో కెమికల్ ఇంజనీరింగ్ పూర్తిచేశాడు.అనంతరం రెండు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం కూడా చేశాడు.అయితే 2017 నుంచి అతడు మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు అబ్బాసీ కుటుంబసభ్యులు ఆ మధ్య తెలిపారు.

## అత్యాచారం కేసులో దోషిగా ఆశారాం బాపూ

**గాంధీనగర్, జనవరి30:** పదహారేళ్ల బాలికపై అత్యాచారం కేసులో అరెస్టయి



ఇప్పటికే జైలు శిక్ష అనుభవిస్తోన్న ఆధ్యాత్మికవేత్త ఆశారాం బాపూ మరో రేప్ కేసులో దోషిగా తేలారు. దాదాపు దశాబ్దకాలం క్రితం నాటి అత్యాచారం కేసు లో గుజరాత్ కోర్టు ఆయన్ను దోషిగా నిర్ధారించింది. 2013లో గుజరాత్ మోతెరాలోని ఆశారాం బాపూ ఆశ్రమంలో పని చేస్తున్న సమయంలో తనపై ఆయన పలు మార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు కాగా దీనిపై విచారణ జరిపిన గాంధీనగర్‌లోని సెషన్స్‌కోర్టు ఈ కేసులో ఆశారాంను దోషిగా తేల్చింది. సూరత్‌కు చెందిన ఒక మహిళ ఆశారాం బాపూతో పాటు మరో ఏడుగురిపై అత్యాచారం, అక్రమ నిర్బంధం కేసు పెట్టారు. వీరిలో ఒకరు విచారణ పెండింగ్‌లో ఉండగానే 2013 అక్టోబర్‌లో మృతి చెందగా, 2014 జులైలో పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో సరైన ఆధారాలు చూపనందున ఆశారాం భార్యతో పాటు మరో ఆరుగురిని గాంధీనగర్‌లోని న్యాయస్థానం దోషులుగా పేర్కొంది. ఈ కేసులో తీర్పును రిజర్వు చేసిన న్యాయమూర్తి దోషులకు శిక్షలను ఖరారు చేయనున్నారు. 2018లో జోధ్ పూర్ ట్రయల్ కోర్టు ఆశారాం బాపూను అత్యాచారం కేసులో దోషిగా తేల్చ డంతో ప్రస్తుతం ఆయన జోధ్‌పూర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. గతంలో జోధ్‌పూర్‌లోని ఆశ్రమంలో 16 ఏళ్ల బాలికపై అత్యాచారం చేశారన్న ఆరోప ణలపై నమోదైన కేసులో దోషిగా తేలడంతో అతడిని ఇండోర్‌లో అరెస్టు చేసిన పోలీసులు అనంతరం జోధ్‌పూర్‌కు తరలించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 80

### దేశంలో మొత్తం బాధితులు 4,46,82,719

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 80 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,46,82,719కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబసంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటివరకు 4,41,50,131మంది కోలుకోగా 1848 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారిసంఖ్య 5,30,740కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగాఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,129కి చేరగా,79,88,631 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్‌కేసుల సంఖ్య 68,29,660కి చేరింది. అందులో 67,56,893మంది కోలుకున్నారు.71,574మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,871 చేరింది.అందులో 40,32,388మంది కోలుకున్నారు.40,309మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,651కి చేరింది. అందులో 35,56,553 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# నోబెల్ గ్రహీత అమర్త్యసేన్‌ను అవమానించకండి

### బిజెపికి మమతా బెనర్జీ హెచ్చరిక

**కోల్‌కతా, జనవరి 30:** నోబెల్ గ్రహీత అయిన అమర్త్యసేన్‌ను అవమానించవద్దని బిజెపికి పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ హెచ్చరించారు. ఆయన సమస్యలను తీర్చకుండా కొత్త సమస్యలు సృష్టించి ఆయన ఇబ్బందులు పడేలా చేయొద్దని సూచించారు. ఇదే సమయంలో విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని కాషాయీకరణ చేయడం మానుకోవాలని హితవు పలికారు. భూ వివాదంలో అమర్త్యసేన్‌కు అండగా మమత బెనర్జీ నిలిచారు. సోమవారం ఆమె శాంతినికేతన్‌లోని అమర్త్యసేన్ ఇల్లును సందర్శించారు. అక్కడ ఆయనతో చాలాసేపు మాట్లాడారు. అనంతరం అమర్త్యసేన్ నివాసానికి సంబంధించిన భూపత్రాలను ఆయనకు అందచేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ అమర్త్యసేన్‌ను అవమానించేలా బిజెపి ప్రయత్నిస్తున్నది అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ద్వారా ప్రతిదీ జరగదని, ప్రజాకోర్టులు కూడా ఉన్నది గుర్తుంచు కోవా లన్నారు. ఈ విషయాన్ని కేంద్ర విద్యాశాఖ పరిశీలిస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. బిజెపి చర్యలను నిరసిస్తూ అమర్త్యసేన్ మాట్లాడిన తర్వాత ఆయనపై బిజెపి కారాలు మిరియాలునూరుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. నోబెల్ గ్రహీతను సన్మానించడానికి బదులుగా ఆయనను బిజెపి నిరంతరం వేధింపులకు గురి చేస్తున్నదని విచారం వ్యక్తం చేశారు. కేవలం 13 డెసిబుల్ భూమికోసం పోరాటం జరుగుతున్నదని చెప్పారు. విశ్వభారతి విశ్వవిద్యాలయం తప్పుడు వాదనలు చేస్తున్నదని మమతా బెనర్జీ ఆగ్రహం



వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే అమర్త్యసేన్‌ను అవమానిస్తున్నారని, దాంతో ఆయనకు అండగా నిలిచి సమస్యను పరిష్కరించేందుకు ఆయన ఇంటికి వచ్చినట్లు తెలిపారు. అమర్త్యసేన్ 13 డెసిబెల్ విశ్వవిద్యాలయం భూమిని ఆక్రమించారని విశ్వభారతి విద్యాలయం ఆరోపించింది. ఆ భూమిని తిరిగి ఇవ్వాలని అమర్త్యసేన్‌కు ఈ నెల 27న పంపిన లేఖలో కోరారు. ఈ నేపథ్యంలో అసలు భూమి రికార్డులను మమతా బెనర్జీ తవ్వితీశారు. ఈ పత్రాలను స్వయంగా అందచేసేందుకు అమర్త్యసేన్ ఇంటికి ఆమె వచ్చారు. మరోవైపు క్యాంపస్‌లో తనకున్న భూమిలో ఎక్కువ భాగం తన తండ్రి మార్కెట్ నుంచి కొనుగోలు చేశారని, మరికొన్ని ప్లాట్లను లీజుకు తీసుకున్నారని అమర్త్యసేన్ పేర్కొంటున్నారు.

# నేటి నుంచి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు, రోడ్ షోలు

### ఢిల్లీకి వెళ్లిన ఎపి పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్



**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక దిగ్గజాలను పెట్టుబడిదారులను ఆహ్వానించేందుకు ఉపకరించే రోడ్ షోలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తొలి రోడ్‌షో మంగళవారం ఢిల్లీలో జరుగనుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఢిల్లీ సోమవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు రాష్ట్రంతో సత్సంబంధాలను కొనసాగిస్తున్న దేశాలు, రాష్ట్రాల నుంచి పెట్టుబడిదారులను పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించేందుకు పలు ప్రాంతాల్లో రోడ్ షోలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా న్యూఢిల్లీలోని లీలా ప్యాలెస్‌లో మంగళవారం కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. సుమారు 40 నుంచి 45 దేశాలకు చెందిన ప్రతినిధులను విశాఖ గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తామని తెలిపారు. పారిశ్రామికంగా వివిధ రంగాలలో ప్రాముఖ్యత చెందిన అమెరికా, సౌత్ కొరియా, జపాన్, యునైటెడ్ అరబ్, ఎమిరేట్స్, సింగపూర్ తదితర దేశాలలోని పారిశ్రామిక వేత్తలకు రాష్ట్రంలోని వనరులను మానవ వనరులను గురించి వివరించనున్నామని మన రాష్ట్రంలో అమలుచేస్తున్న అత్యంత సరళమైన పారిశ్రామిక విధానాన్ని వారికి వివరిస్తామని తెలిపారు. కోవిడ్ కారణంగా గత రెండు సంవత్సరాలుగా ఇటువంటి సదస్సులు నిర్వహించలేకపోయామని మార్చిలో జరిగే సదస్సు రాష్ట్ర ముఖ చిత్రాన్ని మారుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సదస్సుకు 13 రంగాలకు సంబంధించిన పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నామని వీటిలో ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్, ఎగ్రి అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ రెన్యువబుల్ ఎనర్జీ, పెట్రోలియం, పెట్రో కెమికల్స్ హెల్త్ కేర్ అండ్ మెడికల్ ఎక్విప్మెంట్స్ ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ ఇంఫ్రాస్ట్రక్చర్, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎడ్యుకేషన్, ఎమ్మెస్ ఎం ఇ స్టార్టప్స్ అండ్ ఇన్నోవేషన్, టెక్స్టైల్స్ అండ్ అపరల్స్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ, ఫార్మాస్యూటికల్ అండ్ లేఫ్ సైన్సెస్ రంగాలు ఉన్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎంఎస్ఎమ్ఈలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అమర్నాథ్ చెప్పారు. కకోవిడ్ పరిస్థితులను తట్టుకుని కూడా ఎంఎస్ఎమ్ఈలకు ఇన్సెంటివ్ ఇస్తున్న విషయాన్ని అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.


# కన్నడ నటుడు మన్‌దీప్‌రాయ్ కన్నుమూత



**బెంగళూర్, జనవరి 30:** ప్రముఖ కన్నడ నటుడు మన్‌దీప్‌రాయ్(73) కన్నుమూశారు. గత డిసెంబర్‌లో ఆయన గుండె సంబంధ సమస్యలతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. రాయ్ మొదట ముంబయిలో థియేటర్ ఆర్టిస్ట్‌గా నటనారంగంలోకి అడుగుపెట్టారు.

శంకర్‌నాగ్ దర్శకత్వంలో 1980లో విడుదలైన మించిన ఓట్ల అనే కన్నడ చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. శంకర్‌నాగ్ దర్శకత్వంలో వచ్చిన పలు సినిమాల్లో మన్‌దీప్ నటించారు. పుష్పక్, ఆకస్మిక, కుషి, అమృతధారే, గీత, అపూర్వ సంగమ, యేలు సుత్తిన కోటే, అసెగొబ్బ మెసెగొబ్బసహా మొత్తం 500 చిత్రాల్లో మన్‌దీప్ నటించారు. బెంగాలీ అయిన రాయ్ కన్నడ చిత్ర రంగంతో అనుబంధం వల్ల కర్నాటకలో స్థిరపడ్డారు.

# మంచు దుప్పటిలో కేదార్‌నాథ్ ఆలయం



**డెహ్రాడూన్, జనవరి 30:** ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. గతరాత్రి నుంచి అక్కడ మంచు కురుస్తోందని అధికారులు తెలిపారు. కేదార్‌నాథ్ ఆలయం, దాని పరిసర ప్రాంతాల్లో సుమారు 5 అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అక్కడి కొండలన్నీ మంచు దుప్పటిని పరుచుకుని శ్వేతవర్ణంలోకి మారిపోయాయి. కొన్ని చోట్ల హిమపాతం వర్షంలా కురుస్తోంది. ఈ నేపథ్యంలో పర్యాటకులకు అధికారులు మార్గదర్శకాలు జారీ చేశారు. పలు మార్గాల్లో రహదారులు మూసుకుపోయాయని, సూచనలు గమనిస్తూ ప్రయాణాలు సాగించాలని ప్రకటన జారీ చేశారు. వర్షం, మంచు కారణంగా గంగోత్రి జాతీయ రహదారిపై ధారసు బంద్, బందర్‌కోట్ సమీపంలో రహదారిపై శిథిలాలు మేట వేశాయి. యమునోత్రి జాతీయ రహదారిపై జాంకిచట్టి, రాడిటాప్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో రోడ్డు బ్లాక్ అయింది. దయచేసి జాగ్రత్తగా ప్రయాణించండి అని ఉత్తరకాశీ పోలీసులు సూచించారు. చార్‌ధామ్‌గా పేరున్న కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి ప్రాంతాలను యేటా వేలాది మంది భక్తులు సందర్శిస్తారు. ఏటా శీతాకాలంలో ఈ ఆలయాల తలుపులు మూసుకుంటాయి. తిరిగి పరిస్థితులు మెరుగుపడ్డ తర్వాత పర్యాటకులను అనుమతిస్తారు. ఈసారి కేదార్‌నాథ్ థామ్ తలుపులు ఏప్రిల్ 26న, గంగోత్రి, యమునోత్రి తలుపులు ఏప్రిల్ 22న తెరుచుకుంటాయని ఆలయ కమిటీలు జనవరి 27న తెలిపాయి. బద్రీనాథ్ ధామ్ తలుపులు ఏప్రిల్ 27 నుంచి తెరుచుకోనున్నాయి. కేదార్ నాథ్, యమునోత్రి, గంగోత్రి తలుపులు తెరిచే తేదీలను ప్రకటించడంతో చార్ ధామ్ యాత్రకు సన్నాహాలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ నాలుగు పురాతన పుణ్యక్షేత్రాలను సందర్శించుకునేందుకు భక్తులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కోసం ఎదురుచూస్తున్నారు.

## క్షిపణి దాడి చేస్తానని పుతిన్ బెదిరించారు

### బ్రిటన్ మాజీప్రధాని బోరిస్ జాన్సన్



**లండన్, జనవరి 30:** రష్యా అధ్యక్షుడు పుతిన్ తనను బెదిరించారని బ్రిటన్ మాజీప్రధాని బోరిస్‌జాన్సన్ సంచలన ఆరోపణలు చేశారు. తనను వ్యక్తిగ తంగా లక్ష్యంగా చేసుకొని క్షిపణి ప్రయోగం చేయిస్తానని బెదిరించినట్లు జాన్సన్ వెల్లడించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య చేపట్టడానికి ముందు తనకు ఫోన్‌లో ఈ హెచ్చరిక చేసినట్లు జాన్సన్ తెలిపారు.' పుతిన్ వర్సెస్ ది వెస్ట్' పేరుతో మూడు భాగాలుగా తీసిన బిబిసి డాక్యుమెంట్‌లో ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్‌పై యుద్ధానికి ముందు పుతిన్ తనపై బెదిరింపులకు దిగారని జాన్సన్ ఆరోపించారు.' బోరిస్ నిన్ను ఇబ్బంది పెట్టాలని నాకు లేదు. కానీ, క్షిపణితో దాడి చేయాలనుకుంటే ఒక్క నిమి షం చాలు' అని పుతిన్ హెచ్చరించినట్లు జాన్సన్ తెలిపారు. పుతిన్ వ్యాఖ్య లకు తాను బెదిరిపోలేదని, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి మద్దతు ఇవ్వ డానికే మొగ్గు చూపానని జాన్సన్ పేర్కొన్నారు. కానీ, పుతిన్‌తో జరిగిన తన ఫోన్ సంభాషణలో సమీపం భవిష్యత్‌లో ఉక్రెయిన్ నాటోలో చేర బోదంటూ తాను చెప్పానని జాన్సన్ వెల్లడించారు. నాటోలో చేరొద్దని ఉక్రెయిన్‌ను రష్యా హెచ్చరించిన విషయం గమనార్హం. తమ హెచ్చరికను ఉక్రెయిన్ పట్టించుకోనందునే రష్యా దాడులకు దిగింది. యూరప్ ప్రాంతంలో రష్యా ఆధిపత్యానికి అడ్డుకట్ట వేసేందుకే నాటో(నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) కూటమి ఏర్పడిందన్నది అంతర్జాతీయ రాజకీయాల పట్ల అవగాహన ఉన్నవారికి తెలిసిందే. నాటోలో అమెరికా, యుకెసహా పలు పాశ్చాత్య దేశాలు సభ్యత్వం కలిగిఉన్నాయి. నాటోలో చేరేందుకు జెలెన్స్కీ ఎంతో ఆసక్తి చూపారు. అది ఇష్టంలేని రష్యా గతేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై సైనిక చర్యను ప్రారంభించింది.

## బర్త్‌డే పార్టీలో కాల్పులు, 8మంది మృతి

**ఖెబెర్హా, జనవరి 30:** దక్షిణాఫ్రికా ఈస్టర్న్ కేప్ రాష్ట్రంలో ఇద్దరు దుండగులు జరిపిన కాల్పుల్లో 8మంది ప్రాణాలు కోల్పోయారు.



ఖెబెర్హా పట్టణంలోని క్వాజాకేలే ప్రాంతంలోని ఓ ఇంట్లో ఆదివారం సాయంత్రం బర్త్ డే పార్టీ జరుగుతుండగా దుండ గు లు కాల్పులకు తెగబడ్డారు. పార్టీకి హాజరైన వారిలో8మంది చని పోగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. దుండగులను పట్టుకునేందుకు గాలింపు చేపట్టామని పోలీస్ అధికారులు తెలిపారు. కాల్పులకు కారణమేమిట న్నది ఇంకా నిర్ధారణ కాలేదు. గతేడాది జులైలో కూడా ఇలాంటి ఓ ఘటన ఆ దేశంలో జరిగింది. 19మంది ఆ కాల్పుల ఘటనలో మృతి చెందారు. సుమారు ఆరు కోట్ల జనాభా ఉన్న దక్షిణాఫ్రికాలో సగటున యేడాదికి 20,000మంది హత్యకు గురవుతున్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ప్రపంచంలోనే ఇది అత్యధిక హత్యల రేట్ అన్నది గమనార్హం.



## మసీదులో బాంబు పేలుడు..

### 44 మంది మృతి, 150 మందికి గాయాలు

**ఇస్లామాబాద్, జనవరి 30:** పాకిస్తాన్ ముష్కరులు మరోసారి పేట్రేగిపోయారు. ఓ మసీదు లక్ష్యంగా బాంబుదాడికి పాల్పడ్డారు. పెషావర్‌లోని ఓ మసీదులో సోమవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 44మంది మృతిచెందగా,సుమారు 150మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది. పెషావర్‌లోని పోలీస్‌లైన్స్ ప్రాంతంలోని సోమవారం మధ్యాహ్నం మసీదులో ప్రార్థనల సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు పోలీసులు వెల్లడించారు. అనేక మంది క్షతగాత్రులు తమ ఆస్పత్రిలో చేరినట్లు పెషావర్‌లోని లేడీ రీడింగ్ ఆస్పత్రి అధికార ప్రతినిధి మహమ్మద్ అసీం వెల్లడించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. మరోవైపు పేలుడు జరిగిన ప్రదేశాన్ని పూర్తిగా సీజ్ చేసిన పోలీసులు, కేవలం అంబులెన్సులను మాత్రమే అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఈ పేలుడు ధాటికి భవనంలో కొంత భాగం కుప్పకూలిపోగా, ఆ శిథిలాల కింద కొందరు చిక్కుకున్నట్లు పోలీసు అధికారి సికిందర్ ఖాన్ తెలిపారు. గతేడాది కూడా పెషావర్‌లో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. కచా రిసల్దార్ ప్రాంతంలోని షియా మసీదులో జరిగిన ఆత్మాహుతి దాడిలో 63 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ ఘటన మసీదులో బాంబు పెట్టడం వల్ల జరిగిందా, లేదంటే ఆత్మాహుతి దాడా అనే విషయంలో స్పష్టత రాలేదు. రోడ్లను మూసివేసిన అధికారులు రెడ్‌జోన్ ప్రకటించారు. ఈ ఘటనపై పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ స్పందించారు. ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## ఒకే ఒక్కడు..ఏకంగా 33 స్థానాల్లో ఇమ్రాన్ పోటీ



**లాహోర్, జనవరి 30:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. త్వరలో జరగబోయే జాతీయ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఆయన ఒక్కరే 33 స్థానాల నుంచి పోటీ చేయనున్నారు. పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) కోర్ కమిటీ సమావేశంలో నిర్ణయించినట్లు పార్టీ వైస్ చైర్మన్ షా మహ్మద్ ఖురేషీ వెల్లడించారు. ఉప ఎన్నికలు జరిగే మొత్తం 33 పార్లమెంటరీ స్థానాలన్నింటి నుంచి పిటిఐ తరపున ఇమ్రాన్ ఖాన్ ఒక్కరే పోటీ చేయనున్నట్లు ఖురేషీ తెలిపారు. ముందస్తు ఎన్నికల విషయంలో అధికార పార్టీపై మరింత ఒత్తిడి పెంచేందుకే పిటిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ స్థానాలకు మార్చి 16న ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు పాకిస్థాన్ ఎన్నికల సంఘం గత శుక్రవారం వెల్లడించింది. ఇందులో పంజాబ్ ప్రావిన్స్‌లో 12, ఖైబర్ పఖ్తుంఖ్వాల్ 8, ఇస్లామాబాద్‌లో 3, సింధ్‌లో 9, బలోచిస్థాన్‌లో ఒక స్థానానికి ఈ ఎన్నికలు జరగనున్నాయి. గత యేడాది ఏప్రిల్‌లో జరిగిన అవిశ్వాస పరీక్షలో ఓటమి తర్వాత నేషనల్ అసెంబ్లీ సభ్యులు రాజీనామా చేయాలని పిటిఐ అధినేత ఇమ్రాన్ ఖాన్ తమ పార్టీ ఎంపీలకు సూచించారు. అందుకు అనుగుణంగానే పిటిఐ నేతలు రాజీనామా చేశారు. అయితే ఈ రాజీనామాలను జాతీయ అసెంబ్లీ స్పీకర్ ఒకేసారి ఆమోదించలేదు.వ్యక్తిగతంగా పరిశీలించాల్సి ఉందన్న కారణంతో దశల వారీగా రాజీనామాలనుఆమోదిస్తున్నారు.తాజాగా 33మంది రాజీనామాలను అంగీకరించగా,ఆ స్థానాలకు ఎన్నికల సంఘం ఉపఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మిగతా పిటిఐ సభ్యుల రాజీనామాలను కూడా అంగీకరిస్తే, జాతీయ అసెంబ్లీ నుంచి ఇమ్రాన్‌ఖాన్ పార్టీ పూర్తిగా వైదొలగినట్లవుతుంది. కాగా పాక్ ప్రస్తుత అసెంబ్లీ పదవీ కాలం ఈ యేడాది ఆగస్టుతో ముగియనుంది. అక్కడినుంచి 90 రోజుల్లోగా సార్వత్రికఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. అయితే అంతకు ముందుగానే ఎన్నికలను నిర్వహించాలని ఇమ్రాన్ ఖాన్ పార్టీ పట్టుబడుతోంది. ఇదిలాఉండగా, ఇమ్రాన్‌ఖాన్ ఇలా ఒకేసారి ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేయడం ఇదే తొలిసారి కాదు, గతేడాది అక్టోబరులో జరిగిన జాతీయ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో 7 స్థానాల్లో పోటీ చేసి ఆరు చోట్ల విజయం సాధించారు.

## బిబిసి డాక్యుమెంటరీ నిషేధంపై సుప్రీంలో విచారణ



**న్యూఢిల్లీ, జనవరి 30:** 2002 నాటికి గుజరాత్ అల్లర్లతో అప్పటి సిఎం, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ పాత్రపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీ దేశవ్యాప్తంగా కలకలంరేపుతోంది. ఇప్పటికే బిజెపివ్యతిరేక రాజకీయ పార్టీలు,విద్యార్థిసంఘాలు పలు యూనివర్సిటీల్లో దీన్ని పలుమార్లు ప్రదర్శించాయి. కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించినా పట్టించుకోకుండా దీన్ని ప్రదర్శన కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో నిషేధాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రధాని మోడీపై బిబిసి డాక్యుమెంటరీని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సోమవారంసుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. వీటిని విచారణకు స్వీకరించమే కాకుండా వచ్చేవారం విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. దీంతో వచ్చేవారం బిబిసి డాక్యుమెంటరీపై నిషేధం వివా దంలో సుప్రీంకోర్టు వాదోపవాదాలు ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే గుజరాత్ అల్లర్లలో ప్రధాని మోడీకి సుప్రీంకోర్టు గతంలో క్లీన్ చిట్ ఇచ్చేసింది. ఈ నేప థ్యంలో ఈ పిటిషన్ల విచారణ ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధాని మోడీపై బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీని కేంద్రం తమ అత్యవసర అధికారాలు ఉపయోగించి నిషేధించడాన్ని పలువురు ఇప్పటికే తప్పుబడుతున్నారు. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు పిఎస్ నరసింహా, జెబి పార్ది వాలాతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై తమ ప్రత్యేక ప్రజా ప్రయోజన వ్యాజ్యాలను అత్యవసరంగా లిస్ట్ చేయాలని కోరుతూ సీరియల్ లిటిగెంట్ అడ్వకేట్ ఎంఎల్ శర్మ, సీనియర్ న్యాయవాది సియు సింగ్ చేసిన విజ్ఞప్తుల్ని పరిగణనలోకి తీసుకుంది. శర్మతో పాటు, ప్రముఖ జర్నలిస్ట్ ఎన్ రామ్, సామాజిక కార్యకర్త, లాయర్ ప్రశాంత్ భూషణ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మోయిత్రా మరో పిటిషన్ దాఖలు చేశారు.

## చైనా విషయంలో కేంద్రానికి డిడిఎల్ఐ వ్యూహం: కాంగ్రెస్ కౌంటర్



**న్యూఢిల్లీ, జనవరి 30:** తూర్పు లఢఖ్‌లో చైనాతో ఘర్షణ విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాన్ని కాంగ్రెస్ మరోసారి దుయ్యపట్టింది. ప్రభుత్వ వ్యూహాన్ని డిడిఎల్‌జెతో పోలిస్తే చైనాతో సరిహద్దు వివాదంపై వాస్త వాలు వెల్లడించకుండా దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తోందని, తమ చర్యలను సమర్థించుకుంటోందని విమర్శలు గుప్పించింది. డిడిఎల్ఐకు హస్తం పార్టీ చెప్పిన అర్థం–డినీ (తిరస్కరించడం), డిస్ట్రక్ట్ (దృష్టి మరల్చడం), లై (అస త్యాలు, జస్టిస్ (సమర్థించుకోవడం). ఇటీవల విదేశాంగ మంత్రి జై శంకర్ చేసిన వ్యాఖ్యలు, చైనాతో వివాదంవిషయంలో మోడీ ప్రభుత్వ విఫల విధా నాలపై దృష్టి మరల్చడం వంటిదే. తాజాగా వెల్లడైన వివరాల ప్రకారం, 2020 నుంచి తూర్పు లఢఖ్‌లో మొత్తం 65 గస్తీ పాయింట్లలో భారత్ 26 పాయింట్లను కోల్పోయింది. నిజానికి 1962కు ఇప్పటికీ పోలికేలేదు. అప్పుడు భారత్ తన భూభాగాన్ని కాపాడుకోవడానికి యుద్ధం చేసింది. 2020లో మాత్రం చైనా దురాక్రమణను వ్యతిరేకించకుండా బలగాలను ఉపసంహరించుకుంటోంది. దాంతో భారత్ వేలచదరపు కిలోమీటర్ల భూభా గాన్ని కోల్పోయింది అని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్‌అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి మంత్రి చేసిన వ్యాఖ్య లను ఖండించారు. ఒబమా ప్రభుత్వంలో అంబాసిడర్‌గా పనిచేసిన వ్యక్తి జైశంకర్‌ను ఉద్దేశించి అక్కడి విపక్ష నేతలను కలిసే ఉంటారు. అలాంటి వ్యక్తి నుంచి ఈ మాటలు రావడం ఆశ్చర్యంగా ఉంది. విపక్ష నేతలు ఇతర దేశాలకు చెందిన దౌత్యవేత్తలను కలవకూడదా? అని ప్రశ్నించారు. సరిహద్దుల్లో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యల్ని ఇది వరకు విదేశాంగ మంత్రి తిప్పికొట్టిన సంగతి విదితమే. వాస్తవానికి వారు ఆరోపిస్తున్న భూభాగం 1962లోనే ఆక్రమణకు గురైందని తెలిపారు. 2017లో రాహుల్ గాంధీ చైనారాయబారిని కలవడంపైనా విమర్శలుచేశారు.చైనా దురాక్రమణపై ఏదైనా సమాచారం తెలుసుకోవాలంటే తాను చైనా రాయ బారుల దగ్గరకు వెళ్లనని పరోక్షంగా రాహుల్ చర్యను ఎద్దేవా చేశారు. మన దేశ సైనిక నాయకత్వం దగ్గర సందేహాలను నివృత్తి చేసుకుంటానని వ్యాఖ్యా నించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ స్పందన వచ్చింది.

# రాష్ట్ర అభివృద్ధిలో ఐటి కంపెనీలు భాగస్వాములు కావాలి



బేగంపేటలో కోడ్ ఆక్యూటీ కంపెనీని ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్

● బేగంపేటలో కోడ్ ఆక్యూటీ కంపెనీని ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఔత్సాహికులైన వ్యాపారవేత్తలు ఐటీ కంపెనీలు స్థాపించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సోమవారం బేగంపేటలోని క్యాస్సిల్ ప్లాజాలో కోడ్ ఆక్యూటీ కంపెనీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ కంపెనీ భారతదేశంతోపాటు అమెరికాలో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇది కృత్రిమ మేధస్సు, స్టాఫింగ్, మేనేజ్ సర్వీస్ ప్రొవైడర్, ఇతర అంశాలపై దృష్టి పెడుతుందని చెప్పారు. యువత రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ రంగంలో ముందుకెళ్లే యువతకు ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. దేశంలోనే ఐటీ పరిశ్రమలో హైదరాబాద్ ముందువరుసలో ఉందన్నారు. యువత రాష్ట్ర ప్రభుత్వం అందించే ఐటీ రంగ ప్రోత్సాహకాలను అందుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్, ఐటీ డైరెక్టర్ కొంతం దిలీప్, కోడ్ ఆక్యూటీ సిఈఓ అనుదీప్ కాటన్‌గురి, చీఫ్ ఆపరేషన్ ఆఫీసర్ రాజేష్ పోరండ్ల, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ శివదీప్ కాటన్‌గురి, చీఫ్ స్టాఫ్ రాజశేఖర్, అభిషేక్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, ఎల్.కార్తీక్, గుండేటి శ్రీధర్ వినయ్, తెలంగాణ పద్మశాలి మహిళా విభాగం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు పోరండ్ల శారద, గుంటక రూప, చిలువేరు సునీత తదితరులు పాల్గొన్నారు.



ఎన్‌వికె శ్రీనివాస్



వెంకటేశ్వర్ రెడ్డి

## సింగరేణి నూతన డైరెక్టర్ల ఎంపిక పూర్తి

### డైరెక్టర్ ఒపిగా ఎన్‌వికె, పిపిగా జివిఆర్

**రామగిరి, జనవరి 30, ప్రభాతవార్త:** సింగరేణిలో నూతన డైరెక్టర్ల ఎంపిక పూర్తయింది. రామగిరి మండలంలోని లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఎన్‌వికె శ్రీనివాస్‌ను డైరెక్టర్ ఓపి, ఆపరేషన్‌గా, అదేవిధంగా మణుగూరు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న గోవరం వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్ పిపి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టుగా ఇంటర్వ్యూలో ఎన్నికవుతారని గత సంచికల్లో 'వార్త దినపత్రిక' చెప్పిన విధంగా సోమవారం సింగరేణి నుంచి అధికారికంగా వెలువడ్డాయి. వివరాల్లోకి వెళితే.. నల్లబంగారు సంస్థ సింగరేణి సంస్థలో నేటితో ఖాళీ అవుతున్న రెండు డైరెక్టర్ల పోస్టులకు తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలంలో గల మొట్టమొదటి లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న ఎన్‌వికె శ్రీనివాస్‌ను డైరెక్టర్ ఓపి,ఆపరేషన్‌గా,అదే విధంగా మణుగూరు జనరల్ మేనేజర్‌గా పని చేస్తున్న గోవరం వెంకటేశ్వర్ రెడ్డి డైరెక్టర్ పిపి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్టుగా ఎన్నికవుతారని చెప్పినట్లుగా ఫలితాలు వచ్చాయి. సోమవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి నేతృత్వంలో సింగరేణి సిఎండి నడిమెట్ల శ్రీధర్ సమక్షంలో 10మంది సీనియర్ జీయంలకు ఇంటర్వ్యూ నిర్వహించి ఇద్దరు జీఎంలను ఎంపిక చేశారు.

## గవర్నర్ వ్యవస్థపై పార్లమెంట్‌లో చర్చ జరగాలి

### ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కేశవరావు, నామా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 30:** గవర్నర్ వ్యవస్థపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని, కేరళతో సహా.... ప్రతిపక్ష పార్టీలు ఉన్న అనేక రాష్ట్రాల్లో... గవర్నర్ వ్యవస్థ గురించి ఇబ్బందులు ఉన్నాయని బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేశవరావు పేర్కొన్నారు. లోక్‌సభలో బిఆర్ఎస్ పక్ష నేత నామానాగేశ్వరరావుతో కలిసి సోమవారంనాడు ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. సమాఖ్య వ్యవస్థ,ఫెడరలిజం గురించి చర్చ జరగాలని కేశవరావు చెప్పారు. అసెంబ్లీని నిరవధిక వాయిదా వేయనుందన, గవర్నర్ ప్రసంగం అవసరం లేదని కేశరావు వెల్లడించారు. అసెంబ్లీలో ప్రసంగం గురించి గవర్నర్‌కు అభ్యంతరాలు ఉంటే రాష్ట్ర ప్రభుత్వంతో కూర్చుని మాట్లాడాలని సూచించారు. రాష్ట్రపతి ప్రసంగం బహిష్కరణపై నిర్ణయం తీసుకున్నాక వెల్లడిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేశవరావు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ కోసం కోర్టు సహాయం కోరాల్సి వస్తుందని, ఇలాంటి పరిస్థితి ఎప్పుడు ఎదురు కాలేదని పేర్కొన్నారు. బడ్జెట్‌కు ఆమోదం తెలపకుండా గవర్నర్ వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు.

**దేశ సమస్యలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలి**

కేంద్రం రైతుల పంటల మద్దతు ధర రెట్టింపు చేయలేదని లోక్‌సభలో బిఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు ఆరోపించారు. నిరుద్యోగ అంశంపైనా చర్చ జరగాలని అఃఖిల పక్ష సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. దేశ సమస్యలపై చర్చ జరపాలని డిమాండ్ చేశామని వివరించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర సమస్యలు లేవనెత్తుతామని నాగేశ్వరరావు వివరించారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అన్ని ప్రధాన అంశాలను పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, తెలంగాణపై కుట్రలను పెద్ద ఎత్తున ఎండగడతామని ఆయన స్పష్టం చేశారు. బిల్లుల ఆమోదం మీద మాత్రమే కాదని దేశ సమస్యలపై దృష్టి పెట్టాలని కేంద్రానికి చెప్పామని తెలిపారు.

## సిమెంట్ పరిశ్రమలో ప్రమాదం

### ఇద్దరు మృతి.. మరొకరికి గాయాలు

**మట్టంపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలకేంద్రంలోని స్థానిక గ్రేగోల్డ్ సిమెంట్ పరి శ్రమలో సోమవారం జరిగిన ప్రమా దంలో ఇద్దరు మృతి చెందగా ఒకరికి గాయాలయ్యాయి. పరిశ్రమలోని కిలన్ వద్ద బ్యాక్‌ఫైర్ కావడంతో ప్రమాదం జరిగింది. మట్టంపల్లికి చెందిన మునగపాటి సైదులు (46), పట్టేటి సాయి(23) మృతి చెందగా మల్లెబోయినసైదు లుకు గాయాలు కావడంతో వైద్యం అందిస్తున్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు పరిశ్రమలో మృతి చెందటంతో స్థానికులు, బంధువులు పరిశ్రమ గేట్ వద్ద ధర్నా చేపట్టారు. యాజమాన్యం బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కాగా గత మూడు నెలలక్రితం ఒక కార్మికుడు పరిశ్రమలో మృతి చెందటం, సోమవారం ఇద్దరు కార్మికులు మృతి చెందటంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మట్టంపల్లి ఎస్ఐ ఇరుగు రవి కేసు నమోదు చేసుకొని దరా ్యప్తు చేస్తున్నారు.

## పెన్షనర్లకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్‌కు అనుమతివ్వాలి

### రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పెన్షనర్లకు ఈహెచ్ఎస్ స్కీమ్‌లో క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ జరిగేలా అనుమతించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. అలాగే రాష్ట్రంలోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని సంఘం సెక్రటరీ జనరల్ దామోదర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగినట్టు తెలిపారు. సమావేశంలో సంఘం నాయకులు బీఆర్‌మోహన్, శ్రీపాద సోమయ్య, గోపాల్‌రెడ్డి, సురేష్, తిరువరంగం ప్రభాకర్, నాగయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

## అదానీ అప్పుల మాఫీ జనాన్ని దివాలా తీయించడమే

### మోసాన్ని విజిలెన్స్‌తో విచారణ జరిపించాలి

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ఆదాని అప్పులు మాఫీ చేయడం ప్రజలను దివాలా తీయడమేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి ఆరోపించారు.సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అణభేరి సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఆదాని ఆస్తు పెరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం దివాలా పేరుతో లక్షల రూపాయలు దివాలా తీసినట్లు కథనాలు సృష్టిస్తూ అతి తెలివిగా లక్షల కోట్లు ఆదాని అప్పులను మాఫీ చేసి,బ్యాంకులు,దేశ ప్రజలను నష్టాలకు గురిచేయాలని ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మోడీ ప్రభుత్వం దివాలా పేరుతో కార్పోరేట్ సంస్థలకు లాభాలను,ప్రజలకు నష్టాలను పంచుతూ మోసం చేస్తుందన్నారు.దివాలా అనేది బోగస్ మోసమని,దీనిపై విజిలెన్స్ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.కేంద్రం ప్రభుత్వం దివాలా పేరుతో కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశ ప్రజలను నష్టపరిస్తే సహించబోమని హెచ్చరించారు.ఒక్క ఆదాని అప్పులు మాఫీ చేస్తే అదే అదునుగా తీసుకుని మిగతా వారు సైతం దివాలా తీస్తారన్నారు. దివాలాకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్, జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర నాయకులు ఎడల వనేష్, బోయిని అశోక్, జేరిపోతుల జనార్ధన్, బెక్కంటి సం పత్, కనుకుంట్ల శంకర్, అయిలేని సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోర్డు సమావేశం తీర్మానం మేరకే ఆన్‌లైన్ మూల్యాంకనం

● అనవసరపు అపోహలు కల్పిస్తున్న సంబంధంలేని వ్యక్తులు
● ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్



**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2022-23 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్న ఇంటర్మీడియట్ విద్యార్థుల జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనం.. ఇంటర్ బోర్డు మీటింగ్‌లో తీసుకున్న రెసెల్యూషన్ మేరకే టెండర్లను ఆహ్వానించినట్టు బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ స్పష్టం చేశారు. ఇంటర్ బోర్డుతో సంబంధంలేని వ్యక్తులు కావాలనే దీనిపై అనవసరపు అపోహాలను సృష్టిస్తూ.. గందరగోళాన్ని సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఇందుకు సంబంధించిన వివరాలను నవీన్ మిత్తల్ సోమవారం ఇంటర్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఆయనతోపాటు సీవోఈ జయప్రదబాయి, జాయింట్ సెక్రటరీ(పరీక్షలు) శ్రీనివాస్, టెక్నికల్ బోర్డు కార్యదర్శి శ్రీనాథ్, ఓయూ అడిషన్ సీవోఈ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏవిఎన్ రెడ్డి తదితరులతో కలిసి నవీన్ మిత్తల్ మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలోని పాలిటెక్నిక్ కాలేజీల్లో ఆన్‌లైన్ మూల్యాంకనం ప్రారంభించి సక్సెస్‌ఫుల్ కొనసాగిస్తున్నారని తెలిపారు. అలాగే ఉస్మానియా యూనివర్సిటీలోనూ ఆన్‌లైన్ మూల్యాంకనం ప్రారంభించి ఒక్క సెమిస్టర్‌లో సుమారు 30 లక్షల వరకు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేయాలని భావించి ఇంటర్ బోర్డు మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్న అనంతరమే టెండర్లను పిలిచామన్నారు. బోర్డు మీటింగ్‌లో ఆర్ట్స్, లాంగ్వేజెస్ వాటిలో మొదటి విడతలో ప్రారంభించి మిగిలిన సైన్స్ సబ్జెక్టులను తరువాత చేరాల్చని నిర్ణయించిన నేపథ్యంలోనే ఆర్ట్స్, లాంగ్వేజెస్, హ్యూమానిటీస్ కలిపి ఈ ఏడాది ఆన్‌లైన్ మూల్యాంకనం ప్రారంభించనున్నట్టు తెలిపారు. అయితే వీటిలో మొత్తం 35 లక్షల జవాబు పత్రాలు అవుతాయని.. టెండర్లలో వచ్చే ఏజెన్సీ సామర్థ్యంతోపాటు.. వార్షిక పరీక్షలు ముగిసే నాటికి ఉన్న పరిస్థితుల మేరకు ఎంత వరకు అవకాశం ఉంటే అంత మేరకు జవాబు పత్రాల ఆన్‌లైన్ మూల్యాంకనాన్ని కొనసాగిస్తామని నవీన్ మిత్తల్ తెలిపారు. ఆన్‌లైన్ మూల్యాంకనంతో సంబంధం లేని వ్యక్తి.. అవినీతి ఆరోపణలు, సెక్సువల్ హరాస్‌మెంట్ కేసులు, ఉద్యోగులను బెదిరించిన కేసులు ఎదుర్కొంటూ.. ఏసీబీ కేసు కొనసాగుతూ సస్పెన్షన్‌లో ఉన్న జూనియర్ లెక్చరర్ ఒకతను ఇంటర్ ఆన్‌లైన్ మూల్యాంకనంపై ఆరోపణలు చేయడం సిగ్గుగా ఉందన్నారు. ఆయనకు ఈ అంశంతో ఎలాంటి సంబంధం లేదని.. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు ఆన్‌లైన్ మూల్యాంకనాన్ని స్వాగతిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల నుంచి కూడా ఎటువంటి అభ్యంతరం వ్యక్తం కాలేదన్నారు. పైగా 5 ఏళ్లుగా ఆన్‌లైన్ మూల్యాంకనానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని నవీన్ మిత్తల్ గుర్తు చేశారు. బ్లాక్ లిస్టులో ఉన్నవారు టెండర్లలో పాల్గొనడానికి అవకాశం కల్పించలేదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ మూల్యాంకనంతో ఫలితాలను త్వరగా ఇవ్వడానికి అవకాశం ఉంటుందని.. ఎటువంటి పొరపాట్లకు తావుండదని తెలిపారు. అలాగే ఖర్చు కూడా మూడింతలు తగ్గుతుందని నవీన్ మిత్తల్ మీడియాకు తెలిపారు.

**ఆన్‌లైన్ మూల్యాంకనానికి సంపూర్ణ మద్దతు**

ఇంటర్మీడియట్‌లో ఈ ఏడాది వార్షిక పరీక్షల నుంచే ప్రారంభించనున్న ఆన్‌లైన్ మూల్యాంక నానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్టు ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి, టీజీవో ఇంటర్ విద్యా ఫోరమ్ ప్రకటించాయి. ఈ మేరకు ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి నాయకులు మాచర్ల రామకృష్ణ గౌడ్, కొప్పిశెట్టి సురేష్, జంగయ్య, వస్కుల శ్రీనివాస్.. టీజీవో ఇంటర్ విద్యా ఫోరమ్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఇస్మాయిల్, కార్యదర్శి ఆసనాల శ్రీనివాస్ ప్రకటించారు. ఈ మేరకు వారు ఇంటర్ విద్య కమిషనరేట్‌లో మీడియాతో మాట్లాడుతూ ఇంటర్‌లో ఆన్‌లైన్ మూల్యాంకనం ప్రారంభిస్తే తక్కువ సమయంలో ఫలితాలను వెల్లడించడానికి అవకాశం ఉంటుందన్నారు. నవీన్ మిత్తల్ ఇంటర్ బోర్డు కార్యదర్శిగా.. ఇంటర్ విద్య కమిషనర్‌గా తీసుకుంటున్న నిర్ణయాలు ఇంటర్ విద్యారంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. కొందరు కావాలనే దీనిపై రాద్ధాంతం చేస్తూ విద్యార్థులకు నష్టం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు.

## కరెంట్ లేక పంటలు ఎండే పరిస్థితి ఎక్కడా లేదు

● రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ అందిస్తున్నాం ● విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తాం ● అసిస్టెంట్ ఇంజనీర్ల డైరీ ఆవిష్కరణలో ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 24గంటల నిరంతర విద్యుత్ అందిస్తున్నామని టిఎస్ ట్రాన్స్‌కో,జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు అన్నారు. సోమవారం విద్యుత్‌సౌధలో అసిస్టెంట్ ఇంజనీర్ల సంఘం డైరీని టిఎస్ఎస్పీడిసిఎల్ సిఎండీ జి.రఘుమారెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరెంట్ లేక పంటలు ఎండే పరిస్థితి ఎక్కడా లేవన్నారు. విద్యుత్ సంస్థల ఆర్థిక పరిస్థితి బాగాలేదని, డిస్కంల నష్టాలకు కేంద్రం తీసుకువస్తున్న విధానాలు కూడా ఒక కారణమన్నారు. ఉద్యోగుల పిఆర్సీపై త్వరలో నిర్ణయం తీసుకుని ప్రకటిస్తామన్నారు. కొవిడ్‌తో రెండేళ్లపాటు విద్యుత్ సంస్థలు రూ.4300 కోట్ల వరకు నష్టం వాటిల్లిందన్నారు. వినియోగదారుల సేవలకు అధిక ప్రాధాన్యతనివ్వాలని, ఫోన్ ఎవరూ చేసినా లేపి సమాధానం చెప్పాలన్నారు. కరోనా సమయంలో విద్యుత్ సిబ్బంది 24గంటలు కష్టపడి పనిచేశారన్నారు. అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయో చూస్తున్నామని ప్రభుత్వం రంగ సంస్థల్లో ఉద్యోగ భద్రత ఉంటుందన్నారు. కొవిడ్ సమయంలో ఆర్టిజన్లకు సైతం అన్‌లిమిటెడ్ క్రెడిట్ లిమిట్ కల్పించిన విషయం గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ ఇజనీర్ల అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, అడ్వైజర్ వినోద్‌కుమార్, జనరల్ సెక్రటరీ విజయ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్రాన్, జాయింట్ సెక్రటరీ యాదగిరి, అసోసియేషన్ నేతలు ప్రియాంక, నాజర్, సమీర్, రాజు, అనిల్‌రెడ్డి, నాగరాజు రామకృష్ణ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



డైరీ ఆవిష్కరిస్తున్న సిఎండి పభాకర్‌రావు,రఘుమారెడ్డి, రమేష్, వినోద్‌కుమార్ తదితరులు

## రేపటి వరకు ఉపాధ్యాయుల బదలీల దరఖాస్తు గడువు

### నేటి నుంచి వెరిఫికేషన్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయుల బదలీలకు దరఖాస్తుల ప్రక్రియ మరో రెండు రోజులపాటు కొనసాగిస్తూ విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. విద్యా శాఖ ప్రకటించిన బదలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో భాగంగా బదలీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ సోమవారంతో ముగుస్తుంది. అయితే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటున్న నేపథ్యంలో సర్వర్‌లో సమస్యలు తలెత్తడంతో దరఖాస్తు చేసుకోవడానికి మరో రెండు రోజుల సమయం ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. ఈ నేపథ్యంతో రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో ఉపాధ్యాయుల నుంచి బదలీలకు సంబంధించి దరఖాస్తులను ఫిబ్రవరి 1 వరకు స్వీకరించాలని విద్యా శాఖ నిర్ణయించింది. అయితే నేటి నుంచి కొనసాగాల్సిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ యధావిధిగా కొనసాగుతుందని విద్యా శాఖ ఉన్నతాధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 2తో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ముగియ నుంది. సోమవారం సాయంత్రం వరకు 50,123 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు ప్రకటించారు. అయితే మరో రెండురోజులపాటు దరఖాస్తులకు అవకాశం కల్పించిన నేపథ్యంలో మరో 20వేల వరకు దరఖాస్తులు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా సుమారు 70వేల వరకు దరఖాస్తులు వస్తాయని.. వాటిలో 40వేల నుంచి 50 వేల వరకు బదలీలు జరిగే అవకాశం ఉంటుందని ఉపాధ్యాయ సంఘాలు, అధికారులు చెబుతున్నారు.



డిటి వద్ద ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకున్న నగదు

## ఎసిబి వలలో కోడేర్ డిప్యూటీ తహసీల్దార్

### విరాసత్ కోసం రూ.10వేలు డిమాండ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 30, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి 10 వేలు లంచం తీసుకున్న డిప్యూటీ తహసీల్దార్ పురుషోత్తంను పట్టుకున్నారు. మహబూబ్‌నగర్ ఏసీబీ డీఎస్పీ శ్రీకృష్ణగౌడ్ తెలిపిన వివరాల మేరకు.. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు మండలం రాజాపూర్‌కు చెందిన చికిరాల నాగేంద్రం చిన్నాన్నకు చెందిన వారసత్వ భూమి విరాసత్ చేసేందుకు గత 6 నెలలుగా కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. పైగా విరాసత్ చేసేందుకు రూ.10వేలు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులకు సమాచారమివ్వడంతో సోమవారం రూ.10వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నామన్నారు. విచారణ పూర్తైన వెంటనే నాంపల్లి కోర్టులో హాజరుపరుస్తామని, ప్రభుత్వాధికారులు లంచం అడిగితే టోల్‌ఫ్రీ నెంబరుకు సమాచారమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ధరణిలోని లోపాలతో కొందరు అధికారులు లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితుడు నాగేంద్రం తెలిపారు.

# రాష్ట్రంలో భారీగా పోలీసు కొలువుల భర్తీలు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి సంబంధించి గతంలో జరిగిన అర్హత పరీక్షలో తప్పుడు ప్రశ్నలకు మరిన్ని మార్కులు కలపాలని సర్కారు నిర్ణయించడంతో అప్పట్లో ఫెయిల్ అయిన అనేక మంది తాజాగా పాస్ అవడం తెలిసిందే. వీరికి తాజాగా దేహదా రుఢ్య పరీక్షలతో పాటు రన్నింగ్, లాంగ్ జంప్, షార్ట్ ఫుట్ అంశాలలో పోటీలు నిర్వహించేందుకు పోలీసు నియామక మండలి సిద్ధమవడం విదితమే. ఈ క్రమంలో ఇదివరకు జరిగిన దేహదారుఢ్య పరీక్షలు, పరుగు పందెంలో పాస్ అయి లాంగ్ జంప్, షార్ట్ ఫుట్ అంశాలలో ఒకదాంట్లో ఫెయిల్ అయిన వారు తమను కూడా సర్కారు కరు ణించాలని వేడుకుంటున్నారు. ఈ విషయంలో కొద్ది రోజులుగా తాము చేస్తున్న పోరాటాన్ని తీవ్రతరం చేయాలని అభ్యర్థులు నిర్ణయించారు. అర్హత పరీక్షలో ఫెయిల్ అయిన వారిని సర్కారు ఆదుకున్నట్లుగానే తమకు కూడా అవకాశం ఇవ్వాలని వారు కోరుతున్నారు.

పోలీసు కొలువుల భర్తీ సర్కారుకు పెద్ద తకరారు తెచ్చిపెట్టింది. మామూలుగా అయితే ఈ అంశం సాధారణంగా జరిగిపోవాల్సిన విషయం. అయితే ఇందులో మొదట జరిగిన అర్హత పరీక్షలో ఏడు ప్రశ్నలు తప్పుడుగా వచ్చాయని నిపుణులు తేల్చారు. ఈ ఏడు ప్రశ్నలకు ఏడు మార్కులు కలపాలని నిపుణులతో పాటు ఈ పరీక్షలు రాసి న అభ్యర్థులు కోరారు. వాస్తవానికి తప్పుడు ప్రశ్నలు ఏడుకుకన్నా ఎక్కువగానే వున్నాయని కొందరు వాదించారు. అయితే తప్పుడు ప్రశ్నలకు మార్కులు కలిపే విషయం లో సర్కారు స్పందించక పోవడంతో అభ్యర్థులతో పాటు ప్రజా సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి. దీనిపై విచారించిన హైకోర్టు పోలీసు నియామకాల్లో భాగంగా జ రిగిన అర్హత పరీక్షలకు సంబంధించి అందరు అభ్యర్థులకు మరిన్ని మార్కులు కలపాలని మూడు నెలల క్రితమే ఆదేశిం చింది. అయితే ఈ ఆదేశాలను సర్కారు అమలు చేయలేదు. ఇదే సమ యంలో అర్హత పరీక్షల్లో హైకోర్టు ఆదేశాల మేరకు మరిన్ని మార్కులు కలపకుండగానే నియామక మండలి ఫలితాలను విడుదల చేసింది. దీనిపై అర్హత పరీక్షల్లో ఒకటి నుంచి ఐదు మార్కుల తేడాతో ఫెయిల్ అయిన అభ్యర్థులు పోరుబాట పట్టారు. వీరి పోరాటానికి రాజకీయ పార్టీల మద్దతు కూడా లభించినా సర్కారు నుంచి హామీ లభించక లేదు. మరోవైపు అర్హత పరీక్షల ఫలితాలను ప్రకటించిన నియామక మండలి తదుపరి అంకంలో భాగంగా ఉత్తీర్ణులైన వారికి పరుగు ప ందెం, లాంగ్ జంప్, షార్ట్ ఫుట్ పోటీలను నిర్వహించి, వీటి ఆధారంగా చివరం అంకంగా నిర్వహించాల్సి న రాత పరీక్షకు తేదీలను కూడా ప్రకటించింది. ఇక ఇదే స మయంలో పరుగు పందెంలో పాస్ అయిన వారు ఆ తదుపరి నిర్వహించిన లాంగ్ జంప్, షార్ట్ ఫుట్ పోటీలలో ఒక దాంట్లో కొద్ది తేడాతో ఫెయిల్ అభ్యర్థులు తమకు అన్యాయం జరిగిందని పోరుబాట పట్టారు. జాతీయ ప్రమాణాలకు విరుద్ధంగా లాంగ్ జంప్, షార్ట్ ఫుట్ అంశాలలో పోటీలు నిర్వహించారని, ఇదే సమయంలో ఎత్తు కొలతల్లో మాన్యువల్ కాకుండా డి జిటల్ పద్ధతిలో నిర్వహించారని, దీనివల్ల చాలా మందికి అన్యాయం జరిగిందని అభ్యర్థులు వాపోయారు. దీనిపై అనేక మంది అ భ్యర్థులు సర్కారుకు వినతి పత్రం ఇచ్చినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇదే విషయమై లాంగ్ జంప్, షార్ట్ ఫుట్‌లో ఒక దాంట్లో ఫెయిల్ అయిన అభ్యర్థులతో పా టు ఎత్తు కొలతల్లో అన్యాయం జరిగిందని ఇంకొందరు కొద్ది రోజులుగా పోరాటం చేస్తున్నారు. వారం రోజుల క్రితం గాంధీ భవన్‌లో అర్థరాత్రి వేళ వీరంతా దీక్షకు దిగ గా పోలీసులు దీనిని భగ్నం చేసిన అంశం ఉద్రిక్తతలకు దారితీసింది. ఇదే సమయంలో వీరంతా పలుమార్లు డిజిపి కార్యాలయాన్ని ముట్టడించారు కూడా. ఈ క్రమంలో డిజిపి కార్యాలయం వద్ద పలుమార్లు లాఠీఛార్జి కూడా జరిగి పలువురు గాయపడ్డారు. మొత్తం మీద లాంగ్ జంప్, షార్ట్ ఫుట్‌లో ఒక దాంట్లో ఫెయిల్ అయిన అభ్యర్థు లతో పాటు ఎత్తు కొలతల్లో అన్యా యం జరిగిందని ఇంకొందరు చేస్తున్న పోరాటం ఇలా కొనసాగుతుండగానే సర్కారు ఆదివారం గతంలో అర్హత పరీక్షల్లో తప్పు డు ప్రశ్నలకుగానూ కొన్ని మార్కులు కలపాలని సంచలన నిర్ణయించింది. ఈ మార్కులు ఎన్ని అనేది స్పష్టంగా తెలియనప్పటికీ ఏడు నుంచి తొమ్మిది మార్కుల వరకు వుండే అవకాశం వుందని తెలుస్తోంది. వాస్తవానికి ఈ నిర్ణయం అర్హత పరీక్షలు ముగిసి, దానికి సంబంధించిన ఫలితాలు వెలువడక ముందు తీసుకుని వుంటే నియా మక మండలికి కూడా కొంత పనిభా రం తగ్గేది. కానీ సర్కారు దీనిపై కాలాయాపన చేయడంవల్ల నియామక మండలి ఫలితాలను ప్రకటించి తదుపరి ప్రక్రియను కూడా పూర్తి చేసింది. తీరా ఇప్పుడు అర్హత పరీక్షలో తప్పుడు ప్రశ్నలకుగానూ మరిన్ని మార్కులు కలపాలని నిర్ణయించడంతో అప్పటి పరీక్షలో తాజా ఫలితాలను బట్టి ఎస్ఐ. కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు కనీసం 50 వేల నుంచి లక్ష మంది వరకు ఉత్తీర్ణులయ్యే అవకాశం వుంది. వీరందరికి నియామక మండలి ఇప్పుడు దేహదారుఢ్య ప రీక్షలతో పాటు పరుగు పందెం, లా ంగ్ జంప్, షార్ట్ ఫుట్ అంశాలలో పోటీలు నిర్వహించి ఇందులో ఉత్తీర్ణులైన వారిని రాత పరీక్షకు ఎంపిక చేయాల్సి వుంది. ఈ నేపథ్యంలో మొదటి విడతగా రాత పరీక్షకు ఎంపికైన వారితో పాటు లేదా వారి తరువాత రెండోవిడతలో ఉత్తీర్ణులైన వారికి రాత పరీక్ష నిర్వహించాల్సి వుంది. దీనివల్ల పనిభారం పడడంతో పాటు చివరి అంకం రాత పరీక్ష, దీని తాలూకు ఫలితాలు తీవ్ర జాప్యం అయ్యే వీలుంది. అర్హత పరీక్షలో తప్పుడు ప్రశ్నల కారణంగా ఫెయిల్ అయిన వారు పోరాటం చేసి సర్కారు నుంచి తమకు అనుకూలంగా నిర్ణయం వచ్చేలా విజయం సాధించడంతో ఇప్పుడు లాంగ్ జంప్, షార్ట్ ఫుట్‌లో ఒక దాంట్లో ఫెయిల్ అయిన అభ్యర్థులతో పాటు ఎత్తు కొలతల్లో అన్యాయం జరిగిందని పోరుబాట పట్టిన వారు తమ విషయంలోనూ సర్కారు కరుణ చూపాలని కోరుతున్నారు. ఇదే విషయమై వారు సోమవారండిజిపి కార్యాలయం వద్ద ఆందోళన చేబట్టారు.

**లాంగ్‌జంప్, షార్ట్‌ఫుట్‌లో ఒకదాంట్లో ఫెయిలైన అభ్యర్థుల పోరుబాట**

### ఫిల్మ్‌ఛాంబర్, మూవీ ఆర్టిస్ట్స్ ఆధ్వర్యంలో

## తెలుగు రాష్ట్రాల్లో షార్ట్ ఫిల్మ్ పోటీల

## దరఖాస్తులకు 5 చివరి తేదీ

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో షార్ట్ ఫిల్మ్ పోటీలు నిర్వహించనున్నారు. రెండు రాష్ట్రాల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు ఫిబ్రవరి 10వ తేదీ నుండి మూడు రోజుల పాటు షార్ట్ ఫిల్మ్‌ల పోటీలు నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఎపి మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఈ పోటీలను నిర్వహిస్తోంది. ఈ మేరకు వీటికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షులు అంబటి మధుమోహన్ కృష్ణ మీడియాకు వివరించారు. నేటి యువత తమ ప్రతిభను ఉపయోగించుకోవంలో నైపుణ్యం కలిగి ఉన్నారని, మంచి మంచి షార్ట్ ఫిల్మ్‌లను నిర్మిస్తు న్నారని చెప్పారు. యువత తమ ప్రతిభను, నైపుణ్యాలను, మెళుకువలను ప్రదర్శించేందుకు వేదికగా షార్ట్ ఫిల్మ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా 50 వేల రూపాయలు, రెండో బహుమతిగా 30 వేల రూపాయలు, మూడవ బహుమతిగా 20 వేల రూపాయలు ఉంటాయని వెల్లడించారు. అలాగే ఉత్తమ దర్శకుడు, ఉత్తమ కెమెరామెన్, ఉత్తమ సంగీత దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమనటికి ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు బహుమతి ఇవ్వబడు తుందని పేర్కొన్నారు. పోటీలో పాల్గొనదలచిన వారు తమ ఎంట్రీలను నమోదు చేసుకునేందుకు ఫిబ్రవరి 5వ తేదీ వరకు గడువు ఇచ్చారు..

## ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్

## పరీక్ష ఫీజు గడువు ఫిబ్రవరి 10

### ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ఓపెన్ స్కూల్ సొసైటీ అధ్వరంలో కొనసాగుతున్న టెన్త్, ఇంటర్ విద్యార్థులకు వార్షిక పరీక్ష ఫీజు చెల్లించడానికి గడువును ప్రకటించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు ఓపెన్ స్కూల్ సొసైటీ డైరక్టర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపరాధ రుసుం రూ. 25తో ఫిబ్రవరి 11 నుంచి 16 వరకు.. రూ. 50 అపరాధ రుసుంతో ఫిబ్రవరి 17 నుంచి 22 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఫీజు చెల్లింపులను మీ సేవా, టీఎస్ ఆన్‌లైన్, సొసైటీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా చెల్లించడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు.

## కామారెడ్డి మాస్టర్‌ప్లాన్‌పై

## ప్రభుత్వ నిర్ణయం చెప్పండి

### మాస్టర్ ప్లాన్‌పై విచారణ 13కు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 30:** కామారెడ్డి మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి కేప పాల్ దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఫిబ్రవరి 13లోపు ప్రభుత్వం తన నిర్ణయాన్ని చెప్పాలని ఆదేశించింది. రైతులను సంప్రదించకుండానే మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారని పాల్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. మాస్టర్ ప్లాన్‌ను రద్దు చేస్తూ మున్సిపల్ కౌన్సిల్ చేసిన తీర్మానంపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. పిటీషనర్ వాదనలు విన్న న్యాయస్థానం తన నిర్ణయం చెప్పాలని ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 13కు వాయిదా వేసింది.

### ఐఆర్‌డిఎఐ నిబంధనలకు అనుగుణంగా

## అదానీ గ్రూప్ పెట్టుబడి

#### జీవిత బీమా సంస్థ వెల్లడి

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఐఆర్‌డిఎఐ) పెట్టుబడి నిబంధనలకు అనుగుణంగా ఆదానీ గ్రూప్ కంపెనీల పెట్టుబడి జరిగిందని జీవిత బీమా సంస్థ వెల్లడించింది. ఆదానీ గ్రూప్‌కు సంబంధించి జరుగుతున్న ప్రచారంపై స్పందించిన జీవిత బీమా దీనిపై సోమవారం వివరణ ఇచ్చింది. వాస్తవ పరిస్థితుల సమాచారాన్ని తెలియచేస్తున్నట్లు ఈ ప్రకటనలో తెలిపింది. ఆదానీ గ్రూప్ మొత్తం 36,474.78 కోట్ల రూపాయలను పెట్టుబడి ఉందని వెల్లడించింది. ఈక్విటీ, డెట్ విభాగాల్లో ఆదానీ గ్రూప్ కంపెనీల షేర్ల లాభాల్లో ఉన్నాయి. జీవిత బీమా మొత్తం ఈక్విటీ, డెట్లకు 35,917.31 కోట్లు అని, ఆదానీ గ్రూప్ కంపెనీల మొత్తం కొనుగోలు విలువ, గత డిసెంబరు చివరి నాటికి 30,127 కోట్ల రూపాయలుగా ఉందని వెల్లడించింది. ఈ పెట్టుబడులు చాలా కాలం పాటు ఉనాయని పేర్కొంది. జీవిత బీమా కలిగి ఉన్న ఆదానీ డెట్ సెక్యూరిటీల క్రెడిట్ రేటింగ్ ఎఎ అని ప్రశంసించింది. జీవిత బీమా సంస్థ మొత్తం ఆస్తులు సెప్టెంబరు నెల నాటికి 41.66 లక్షల కోట్ల రూపాయలుగా ఉందని తెలిపింది. కాబట్టి 2022 నాటికి ఆదానీ గ్రూప్‌లో ఎల్ఐసికి ఎక్స్‌పోజర్ 0.975 శాతంగా ఉందని వివరించింది. మార్గదరశకాలు, నిబంధనలకు అనుగుణంగా పెట్టుబడి ఫ్రేమ్ వర్క్ ఉంటుందని జీవిత బీమా సంస్థ స్పష్టం చేసింది. ఆస్తుల మార్కెట్ విలువ ఏ దిశలో అయినా జీవిత బీమ సంస్త మారగలదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపింది.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## బిసిల బడ్జెట్‌ను రూ. 20వేల కోట్లకు పెంచాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలబడ్జెట్‌ను 20వేలకోట్లకు పెంచాలని జాతీయ బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం కాచిగూడలో బిసిసంక్షేమసంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిసిసంఘాల ప్రతినిధుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకోసం 4వేలకోట్లు, ఎంబిసి కార్పొరేషన్‌కు 2వేలకోట్లు, 12బిసికులాల ఫెడరేషన్లకు జనాభా నిష్పత్తిలో 2వేలకోట్లు బడ్జెట్ కేటాయించాలన్నారు. ఇంజనీరింగ్, ఎంబిఏ, ఎంసిఏ, పిజీ, డిగ్రీ ఇంటర్ తదితర కాలేజీల్లో కోర్సులు చదివే విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీంను పునరుద్ధరించాలని ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు ఇస్తున్న విధంగా బిసిలకు కూడా పూర్తిఫీజులు మంజూరు చేయాలన్నారు. అలాగే ఐఐటి,ఐఐఎం ఎన్ఐటి తదితర కోర్సులకు పూర్తి ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అదనంగా రెండు బిసి గురుకుల పాఠశాలలు మంజూరు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని అన్నారు. విదేశీ విద్యస్టైఫండ్ స్కీంకింద అర్హులందరికీ స్టైఫండ్ ఇవ్వడానికి దీని బడ్జెట్ రూ.60కోట్ల నుంచి 300కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు. బిసి స్టడీ సర్కిళ్లకు రూ.200కోట్లు అర్హులైన విద్యార్థులందరికీ డిఎస్సీ,పోలీస్ ,ఎస్ఐ,గ్రూప్ 1,2,3,4సివిల్స్, బ్యాంకింగ్, రైల్వే ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకునే బిసికులాలకు వారికి ప్రోత్సాహక పారితోషికం రూ.2.50 లక్షలకు పెంచాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భూపేష్‌సాగర్, కోలజనార్ధన్, నీలం వెంకటేష్, సుధాకర్, నందగోపాల్, వేముల రామకృష్ణ, అనంతయ్య, రఘు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రాయితీకి బ్రేక్

### కరెంటు బిల్లుల కోసం అధికారుల ఒత్తిళ్లు

### లాండ్రీలు, సెలూన్లకు ఉచితవిద్యుత్ నిలిపివేత

### తీవ్ర ఇబ్బందులు పడుతున్న కులవృత్తిదారులు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** కులవృత్తిదార్లకు సర్కార్ ఇస్తున్న విద్యుత్ రాయితీకి బ్రేక్ పడింది. రాష్ట్రంలోని లాండ్రీలు, సెలూన్లకు ఇస్తున్న రాయితీని అధికారులు నిలిపివేశారు. అంతేకాకుండా కరెంటు బిల్లులు చెల్లించాలని విద్యుత్ శాఖ అధికారులు వత్తిడి తెస్తుండడంతో రజకులు, నాయీబ్రాహ్మణుల పరిస్థితి దయనీయంగా తయారైంది. రజకులు వినియోగించే లాండ్రీలు, నాయీబ్రాహ్మణుల సెలూన్ షాపులకు 2021 జూన్ నెల నుండి విద్యుత్ సబ్సిడీ పథకాన్ని వెనుకబడిన తరగతుల శాఖ దరఖాస్తులను అహ్వానించింది. లాండ్రీలు, సెలూన్లకు వినియోగించే కరెంటులో 250 యూనిట్ల వరకూ ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రకటించింది. ఈ పథకం వల్ల తెలంగాణ వ్యాప్తంగా 2 లక్షల రజక కుటుంబాలు, 70 వేల నాయీబ్రాహణ కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని బిసి సంక్షేమ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలోనే 250 యూనిట్లకు పైబడి కరెంటు బిల్లు వచ్చినట్లయితే వాటికి మాత్రమే అధికారులు బిల్లులు ఇచ్చేవారు. 80 శాతానికి పైగా లాండ్రీలు, సెలూన్లకు నెలకు 250 యూనిట్ల లోపే రావడంతో వారంతా బిల్లు చెల్లించాల్సిన అసరం లేకుండా పోయింది.

ఈ నేపథ్యంలోనే ఇస్త్రీకి ఉపయోగించే బొగ్గుల పెట్టెను పక్కనపెట్టిన రజకులు వాటి స్థానంలో విద్యుత్ బాక్సులు ఉపయోగిస్తున్నారు. ఈ విధంగా రజకులు, నాయీబ్రాహ్మణులు విద్యుత్‌తో నడిచే పరికరాలను సమకూర్చుకున్నారు. అయితే ఇప్పుడు రాయితీ విద్యుత్‌ను నిలిపివేయడంతో వారంతా అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు.

ఉచిత విద్యుత్ ఇస్తామంటే వ్యక్తిగత వివరాలు, షాపు వివరాలు, మొబైల్, ఆధార్ నెంబర్లు, కుల ధృవీకరణ పత్రం, ఉపకులం, యూనిట్ పేరు, యూనిట్ చిరునామాతో పాటు, సొంత లేక అద్దె నివాసానికి చెందిన కమర్షియల్ ఎలక్ట్రికల్ వినియోగదారుల కరెంట్ మీటరు వంటి వివరాలు, పంచాయితీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్లకు చెందిన కార్మిక లేదా వాణిజ్య లైసెన్సులను సైతం ఎంతో ఇబ్బందులు పడి వాట న్నిం టినీ తీసుకో వాల్సి న వచ్చిందని, ఇప్పుడు రాయితీ లేదు అంటూ కరెంటు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు చెబుతున్నారు. దీనికి తగినట్లుగా మూడు నెలల నుండి రాయితీలు రాకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు ఆయా నెలల్లో వాడిని విద్యుత్‌కు యూనిట్లకు బిల్లులు చెల్లించాల్సిందేనని నోటీసులు ఇస్తున్నట్లు పలువురు వాపోతున్నారు. ఈ కరెంటు బిల్లులు కోసం వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని, ఇప్పుడు బిల్లులు చెల్లించాలంటే ఎక్కడ నుండి తీసుకురావాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

### ● ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేబుల్ ఆపరేటర్‌ల సమస్యల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎక్సైజ్ శాఖామంత్రి శ్రీనివాసగౌడ్ తెలిపారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో మినిస్టర్ ఆఫ్ బ్రాడ్ కాస్టింగ్ సూచనల మేరకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా న్యూటారిఫ్ ఆర్డర్ 3 ని వ్యతిరేకిస్తూ తెలంగాణ స్టేట్ మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిధిగా హాజరై శ్రీనివాసగౌడ్ మాట్లాడుతూ కేబుల్ రంగంలో పంపిణీదారుల దాష్టికాన్ని నిలువరించటానికి రాష్ట్ర ప్రభుత్వం నుండి పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. కేబుల్ ఆపరేటర్ వ్యవస్థ భారతదేశంలో గొప్ప మార్పు తీసుకువచ్చిందని, ప్రజలను చైతన్యం చేసిన చరిత్ర కేబుల్ ఆపరేటర్ వ్యవస్థదేనని అన్నారు. కేబుల్ టీవీ కస్టమర్లపై వినోదపు భారం మునుపటి కంటే తగ్గే విధంగా కొత్త టారిఫ్ ఆర్డర్ ను ప్రజల ముందుకు తీసుకువచ్చేలా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ట్రాయ్ అసంబద్ధ విధానాలతో రేట్లు పెంచుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీ ఫైబర్ ప్రాజెక్టులో కేబుల్ ఆపరేటర్లకు భాగస్వామ్యం కల్పించి, గ్రామాలలో చిట్టచివరి ఇంటి వరకు టీ ఫైబర్ సేవలు అందించే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 25 వేల కేబుల్ ఆపరేటర్‌ల కుటుంబాలకు న్యాయం చేస్తామని ప్రభుత్వ పక్షాన హామీ ఇచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ సంక్షేమ సంఘం కన్వీనర్ పామ్మి సురేష్, సుభాష్‌రెడ్డి, రమేష్, కిషోర్, కోటి, ఉపేందర్, అంజిరెడ్డి, జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# 'పోడు' పట్టాల పంపిణీకి సిద్ధం చేయాలి

### జిల్లా కలెక్టర్లకు మంత్రులు, సిఎస్ దిశా నిర్దేశం

### కంటి వెలుగు, మన ఊరు-మన బడిపై సమీక్ష

### పారదర్శకంగా టీచర్ల బదిలీల ప్రక్రియ చేపట్టాలి

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త:** పోడు భూములకు సంబంధించిన తుది దశ ప్రక్రియ పూర్తిచేసి, ఫిబ్రవరి మొదటి వారంలో ఆర్ఓఎఫ్.ఆర్ పట్టాలు అందించేలా అన్ని విధాల సిద్ధంగా ఉండాలని గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, రాష్ట్ర అటవీ శాఖా మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లాల కలెక్టర్లుకు సూచించారు. సోమవారం సాయంత్రం జిల్లాల కలెక్టర్లతో పోడు భూములు, కంటి వెలుగు, మన ఊరు-మన బడి, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు తదితర అంశాలపై సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోడు భూములకు సంబంధించిన సమీక్షలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్ పాల్గొన్నారు. ప్రభుత్వ అభిమతం మేరకు పోడు భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న అర్హులైన వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, ఇప్పటికే పోడు భూములకు సంబంధించి కరసరత్తు దాదాపుగా తుదిదశకు చేరినందుకు, ఫిబ్రవరి మాసంలో అర్హులైన వారికి ఆర్ఓఎస్ఆర్ పట్టాలు అందించాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రతి క్లెయిమ్‌ను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, ప్రభుత్వం నిర్దేశించిన నియమ, నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని నిశితంగా పర్యవేక్షణ చేయాలని, ఆన్లైన్‌లో వివరాలు నమోదులో తప్పులు, పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రతి శనివారం డాటా ఎంట్రీ ఆపరేటర్లు, ఇతర సిబ్బందికి శిక్షణ అందించాలని సీఎస్ సూచించారు. ఉపాధ్యాయులు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో ఎలాంటి అపోహలు, అనుమానాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు ఆర్ఓఆర్ పట్టాలు అందించేలా అన్ని విధాల సిద్ధంగా ఉండేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఆన్లైన్లో వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రతి వారం డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఇతర సిబ్బంది శిక్షణ ఇవ్వడానికి ప్రణాళిక చేసామన్నారు. టీచర్ల బదిలీల పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియ పూర్తి పారదర్శకతతో జరుగుతుందన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్సులో జిల్లా నుండి అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఎఫ్ఓ శ్రీధర్‌రావ్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫిరంగి, డిఈఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతికుమారి

# కంటి వెలుగు వైద్య శిబిరాలకు అనూహ్య స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి30:** ప్రభుత్వం నిర్వహిస్తున్న 'కంటి వెలుగు' వైద్య శిబిరాలలో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నాటికి 14లక్షల 92వేల 450 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. సోమవారం రోజు 2 లక్షల 11వేల 184 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 42వేల మంది కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 3లక్షల 38వేల 608 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో,ప్రతి మున్సిపల్ వార్డుల్లో కంటి పరీక్షల క్యాంపులు నిర్వహిస్తున్నారు. ప్రజలందరికీ కంటి పరీక్షలు,చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అవసరం ఉన్నవారికి ఉచితంగా అద్దాల పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండోవ దశ కార్యక్రమం ఉన్నతాధికారుల నిరంతర పర్యవేక్షణలో విజయవంతంగా కొనసాగుతున్నది. ఈనెల 19వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు వైద్య శిబిరాలు ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నాయి. స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో వైద్య శిబిరాలు సందడిగా ఉన్నాయి. జిల్లా అధికారులు క్యాంపుల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడంతో ఎక్కడ ఎలాంటి ఫిర్యాదులు నమోదు కాలేదు. వైద్య శిబిరాలలో నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో ప్రజలు భారీ ఎత్తున పాల్గొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ,మున్సిపల్ వార్డు కేంద్రంగా క్యాంపులు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్య శిబిరాలు కంటి పరీక్షలు చేస్తున్నాయి. వైద్య శిబిరాల్లో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో కంటి పరీక్షలు చేస్తున్నారు. డీఈఓ,ఏఎన్ఎంలు ట్యాబ్‌ల ద్వారా ఎప్పటికప్పుడు డేటా నమోదు చేస్తున్నారు. కంటి పరీక్షల తర్వాత అదే వైద్య శిబిరంలో అక్కడికక్కడే రీడింగ్ గ్లాసుల పంపిణీ చేస్తున్నారు. కంటి వైద్య శిబిరాల నిర్వహణపై ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నది. ప్రభుత్వ సిబ్బందికి సంబంధిత కార్యాలయాల్లో పత్రిక విలేకరులకు ఆయా ప్రెస్ క్లబ్‌ల వద్ద, పోలీస్ బెటాలియన్ సిబ్బందికి వారి కార్యాలయాల్లో ప్రత్యేకంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

# ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ సమాజంలో మార్పు తెస్తోంది

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ఎస్‌బిఐ లేడీస్ కల్బ్ సమాజంలో తక్కువ ఆధిక్యత కలిగిన వారి జీవితంలో మార్పును తీసుకురావడానికి ఎప్పటికప్పుడు వివిధ స్వచ్ఛంధ కార్యకలాపాలను నిర్వహిస్తోంది. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ప్రయత్నాల్లో భాగంగా దేశ వ్యాప్తంగా ఉన్న ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ తమ స్వచ్ఛంద సేవలను విస్తరించినట్లు వెల్లడించింది. హైదరాబాదన సర్కిల్ ఎస్‌బిఐ లేడీస్ క్లబ్ బంజారాహిల్స్ వద్ద ఈ నెల 28వ తేదీన సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకూ ఫన్ అండ్ ఫుడ్ కార్నివాల్ నిర్వహించినట్లు పేర్కొంది. ఈ కార్యక్రమాన్ని క్లబ్ అధ్యక్షురాలు నుపుర్‌జింగ్రాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం 55 స్టాల్స్‌ను ప్రదర్శించినట్లు తెలిపారు. స్టాల్స్ నుండి వచ్చే ఆదాయాన్ని దానధర్మ ప్రయోజనాల కోసం వినియోగిస్తామని చెప్పారు.





## రైతు ఆత్మహత్యలపై తప్పుడు ప్రచారం

### రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతుల ఆత్మహత్యలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని రైతు బంధు రాష్ట్ర అధ్యక్షుడు పి రాజేశ్వర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. లేని లెక్కలు చెబుతూ తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం 2015 సంవత్సరంలో 1,400 మంది రైతులు చనిపోయారని వెల్లడించిందన్నారు. అయితే క్రమంగా తగ్గి ఇప్పుడు అసలు ఒక్కటి కూడా లేకుండా జీరో స్థాయికి వచ్చాయన్నారు. రైతుల ఆత్మహత్యలు జరిగినట్లు ఇప్పటి వరకూ ఒక్క రైతు సంఘం కూడా ధర్నా చేయలేదని పేర్కొన్నారు. తెలంగాణలో వేగంగా ఆత్మహత్యలు తగ్గుతున్నాయని కేంద్రమంత్రి నరేంద్రసింగ్ తోమర్ ప్రకటించారని గుర్తు చేశారు. అయితే రాష్ట్రంలో 10 వేల మంది రైతులు చనిపోయినట్లు కొందరు బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వ్యవసాయ అభివృద్ధిలో తెలంగాణ నవంబర్ వన్‌గా ఉందని నీతి ఆయోగ్ చెప్పిందని వెల్లడించారు. భూస్వాములకే రైతు బంధు వస్తుందనడం తప్పని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 91 శాతం భూమి సన్న, చిన్నకారు రైతుల వదన దుందని, 50 ఎకరాలకు మించి భూమ ఇ ఉన్న రైతులు తెలంగాణలో 0.8 శాతం మ్రామే ఉన్నారని తెలిపారు.

## కంటి వెలుగు కార్యక్రమానికి

## ఎన్‌డిసి బృందం ప్రశంస

### తెలంగాణలో మూడు రోజులు పర్యటన

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని నేషనల్ డిఫెన్స్ కాలేజ్(ఎన్‌డీసీ) బృందం ప్రశంసించింది. రాష్ట్రంలో నివారణ అంధత్వాన్ని నివారించడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగును ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే కంటి వెలుగు కార్యక్రమాన్ని మొదటి విడతలో పూర్తి చేయగా.. ఈ ఏడాది జనవరి 18 నుంచి రెండో విడతను సైతం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో నేషనల్ డిఫెన్స్ కాలేజ్ బృందం వారు తెలంగాణ రాష్ట్రంలో 3 రోజులపాటు పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రాటజిక్‌పై రాష్ట్రంలో అధ్యయనం చేయనున్నారు. అందులో భాగంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి ప్రశంసించారు. సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి, కంటి పరీక్షలు చేయించుకుంటున్న వారిని బృంద సభ్యులు వైద్యులతోపాటు ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను గురించి ఆరా తీశారు. అనింటిని పరిశీలించిన అనంతరం వారు కంటి వెలుగు కార్యక్రమం మంచి కార్యక్రమం అని అభినందించారు.

## రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు

## బాధ్యతగా వ్యవహరించాలి

### మండలి చైర్మన్ గుత్తా , స్పీకర్ పోచారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి30:** రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు బాధ్యతతో వ్యవహరించాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వక్రబుద్ధితో ఆలోచన చేసే వాళ్లకు మంచి బుద్ధి కలగాలని ఆకాంక్షించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా అసెంబ్లీ ఆవరణలోని ఆయన విగ్రహం వద్ద మండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ గాంధీ లేని లోటు కనిపిస్తోందని, ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజ్యాంగానికి ఆటంకాలు కలుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

### భూసమస్య పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా

## దళితరైతు ఆత్మహత్యాయత్నం

**హత్నూర జనవరి 30,ప్రభాతవార్త:** భూసమస్యను పరిష్కరించడంలో అధికారులు, పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ, తమకు న్యాయం జరిగే పరిస్థితి కనిపించకపోవడంతో ఒక దళిత రైతు సోమవారం హత్నూర పోలీస్‌స్టేషన్ ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడి, ప్రాణాలు దిక్కించుకోవడానికి పోరాటం చేస్తూన్నాడు, మండల కేంద్రమైన హత్నూరలో సోమవారం జరిగిన సంఘటన మండలంలో సంచలనం కలిగించింది. స్థానికులు, బాదితుని బందువుల కథనం ప్రకారం హత్నూర మండలం నాగారం గ్రామానికి చెందిన ఎం.బలరామ్, ఎం.పోచయ్య, ఎం.కిష్టయ్యలు సోదరులు, వీరికి గ్రామంలో కొన్న గుంటల భూమీ ఉంది. ఇందులో ముగ్గురికి కొంత చొప్పున భూమీ ఉంది. భూమీ పంపకాల విషయంలో అన్నదమ్ముల మధ్య భూవివాదం జరుగుతందని అన్నారు. ఇదే విషయమై గ్రామపెద్దల సమక్షంలో కూడ చర్చ జరిగింది. పోచయ్య తనకు సంబందించిన భూమీ ఒక గుంటను ఆదే గ్రామానికి చెందిన మీసాల స్వామీకి విక్రయించాడు. మీసాల స్వామీ కొనుగోలు చేసిన భూమీలో తనకు వాట ఉందంటూ, కిష్టయ్య వాదించడంతో, మీసాల స్వామీకి, కిష్టయ్యకు మధ్యగోడవ జరిగిందని గ్రామస్థులు తెలిపారు. తాను కొనుగోలు చేసిన భూమీలో కిష్టయ్య జోక్యం చేసుకుంటూ, తనను కొట్టాడని, బూతు మాటలు తిట్టాడని తనకు న్యాయం చేయాలని మీసాల స్వామీ ఆదివారం హత్నూర పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. పిర్యాదును పురస్కరించుకొని సోదరులలో చిన్న వాడైన కిష్టయ్యను సోమవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. ఇదే విషయంలో పోలీస్‌స్టేషన్‌లో ఏంజరిగిందో కాని, కిష్టయ్య హత్నూర పోలీస్‌స్టేషన్ నుండి బయటకు వస్తూ, తనవెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను తన వొంటిపై పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ప్రత్యక్షసాక్షులు తెలిపారు.. కాలుతున్న శరీతంతో రోడ్డుపైకి రావడంతో స్థానికులు గమనించి వెంటనే కిష్టయ్యకు అంటుకున్న మంటలను ఆర్పించారు. అక్కడ ఉన్న వారు స్థానికులు కొందరు ఎందుకు ఆత్మహత్యకు పాల్పడ్డావని కిష్టయ్యను ప్రశ్నించగా, హత్నూర ఎస్.ఐ.దురుసుగా ప్రవర్తించాడని, తన వాదన వినకుండానే కోప్పడ్డాడని బదులిచ్చాడు. స్తానికులు వెంటనే 108కు ఫోన్ చేయడంలతో దానిలో కిష్టయను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటతో గాంధీ ఆసుపత్రికి తరలించారని కిష్టయ్య బందువులు తెలిపారు. రైతు కిష్టయ్య పెట్రోల్ పోసుకొని మంటల్లో ,విలవిలలాడుతుంటే స్థానికులు మంటలను ఆర్పి,108ఫోన్‌చేసి ఆసుపత్రికి తరలించారని, ఇంత జరుగుతున్న సమీపంలోనే ఉన్న పోలీస్‌స్టేషన్ నుండి, ఒక్క పోలీస్ అధికారి కూడ ఘటన స్థలానికి రాలేదని స్థానికులు తెలిపారు. సంఘటప విషయం తెలుసుకున్న జిన్నారం సి.ఐ.వేణుకుమార్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని సంఘటన విషయాలపై ఆరా తీశారు. ఈవిషయమై జిన్నారం సి.ఐ.వేణుకుమార్ మాట్లాడుతూ అన్నదమ్ముల పంచాయతీ, ఆది సివిల్ మ్యాటర్ దానిని బయట న్యాయం పరంగా పరిష్కరించుకోవాలని హత్నూర ఎస్.ఐ.వారికి నచ్చచెప్పారని అన్నారు. గ్రామస్థులతో మాట్లాడటానికి అందరు బయటకు పోయరని సి.ఐ.అన్నారు. కిష్టయ్యను ఎస్.ఐ.బెదిరించలేదని, కొట్టలేదని అన్నారు. కిష్టయ్య ఆత్మహత్య యత్నానికి పాల్పడటంలో హత్నూర ఎస్.ఐ.ప్రమేయంలేదని సి.ఐ.అన్నారు. ఆసుపత్రికి తరలించడానికి పోలీసులు ముందుకు రాలేదనే విషయంలో వాస్తవంలేదని అన్నారు. ఎఎస్ఐ.ఒక జవాను సివిల్ డ్రస్‌లో ఘటన స్థలానికి వచ్చి కిష్టయ్యను ఆసుపత్రికి తరలించారని సి.ఐ.వేణుకుమార్ అన్నారు.

# సింగిల్ షాట్‌లో సింగిల్ క్యారెక్టర్!


వరల్డ్ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే తొలి ప్రయత్నంగా సింగిల్ షాట్‌లో సింగిల్ క్యారెక్టర్‌తో హన్సిక ప్రధాన, ఒకే పాత్ర పోషించగా, రాజు దుస్సా రచన, దర్శకత్వంలో ఎడ్జ్ ఆఫ్ ది థ్రిల్లర్‌గా రుద్రాన్స్ సెల్యూలాయిడ్స్ పతాకంపై బొమ్మక్ శివ నిర్మిస్తున్న చిత్రం 'వన్ నాట్ ఫైవ్ మినిట్స్'. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని తొలికాపీకి రెడీ అయ్యింది.. ఈచిత్రం త్వరలోప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. అతి త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇందులో



ఒక గంట 45 నిముషాలు పాటు సాగే ఒక ఉత్కంఠ రేపే కథను సింగిల్‌షాట్‌లోఅంతే ఎంగేజింగ్‌గా తెరకెక్కించారు.. హాలీవుడ్‌లో సింగిల్ షాట్ టెక్నిక్‌లో తెరకెక్కిన బర్డ్‌మన్.. 1917 చిత్రాల తరహాలో ఈచిత్రాన్ని రూపొందించారు. ఈ వినూత్న ప్రయోగాన్ని ఇండియాఓలనే తొలిసారిగా తెలుగులో చేయటం గొప్పవిషయం.. ఈచిత్రానికి ఎక్కడా గ్రీన్ మ్యాట్ వాడకుండా లైవ్‌గాషూట్ చేసి సిజి వర్క్ యాడ్ చేయటం ప్రత్యేక ఆకర్షణ... ఇది డైరెక్టర్ విజన్‌కు డిఓపి ప్రతిభకు తార్కాణంగా చెప్పొచ్చు. అనుకున్నదానికంటే బాగా వచ్చిందని మేకర్స్ తెలిపారు.. సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కింది.. ఈచిత్రంలో పాత్రకు హన్సిక్ యాప్ట్.. ఆమె సినిమాకు చాలా హెల్ప్ అయ్యారని యూనిట్ పేర్కొంది.. తన పాత్రకుఆమె న్యాయం చేసిందని పేర్కొన్నారు. హన్సిక కెరీర్‌లోనే బెస్ట్ ఫిల్మ్ అవుతుందని అన్నారు. ఈచిత్రాన్ని అతిత్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్ 'వేద'

కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ చేసిన తాజా చిత్రం వేద.. ఈచిత్రం ఆయనకు ప్రత్యేకమైంది.. ఆయన 125 చిత్రాల మైలురాయిని గుర్తించటమే కాకుండా ఆయన భార్య గీతా శివరాజ్‌కుమార్ నేతృత్వంలోని గీతా పిక్చర్స్ ఆయన హోమ్ బ్యానర్‌లో ఇది మొదటి వెంచర్‌గా కూడ రావటం విశేషం..ఇటీవల కన్నడలోవిడుదలైన సంచలన సృష్టించిన ఈసినిమా త్వరలో తెలుగు రిలీజ్‌కు సిద్ధమైంది. కంచి కామాక్షి కలకత్తా క్రియేషన్స్ ద్వారా ఈసినిమా తెలుగులోరిలీజ్



కానుంది. దీనికి సంబంధించిన ట్రైలర్, మోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. నిర్మాత విఆర్ కృష్ణ మండలపాటి మాట్లాడారు.. ఈసినిమాను కథ నచ్చి కొనటం జరిగిందన్నారు. ఒక మంచిసినిమాకు ఎపుడూ తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారని అన్నారు. ఈసినిమాను తెలుగులో రిలీజ్ చేయటానికి ప్రయత్నాలు చేశారు కానీ నాకు అవకాశం దక్కిందన్నారు. త్వరలో ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందన్నారు. ఎ.హర్ష దర్శకత్వం వహించిన ఈ యాక్షన్‌డ్రామాచిత్రం కన్నడలో విడుదలైన సంచలన విజయం అందుకుంది.. శివన్న, ఘనవి లక్ష్మణ్, ఆదితి సాగర్ ,శ్వేత చంగప్ప , ఉమాశ్రీ తదితరులు నటించారు.

## 'ఎన్త్ హవర్' కాన్సెప్ట్ పోస్టర్ రిలీజ్


లేడీ లయన్ క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రం ఎన్త్ హవర్.. పాన్‌ఇండియా స్థాయిలో తెలుగు, హిందీ, తమిళ,కన్నడ, మలయాళ భాషల్లో తెరకెక్కుతోంది.. ఈసినిమాలో యువ హీరో విశ్వకార్తికేయ హీరోగా నటిస్తున్నారు. యువపారిశ్రామిక వేత్త రాజు గుడిగుంట్ల స్వీయ




దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు ఎవ్వరూ టచ్ చేయని పూర్తి విభిన్నమైన పాయింట్‌తో పాన్‌ఇండియా లెవల్‌లో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.. ఈసినిమా కాన్సెప్ట్ పోస్టర్‌ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, యూనిట్‌కు శుభాకాంక్షలు చెబుతూ, మంచి హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు, నిర్మాత రాజుగుడిగుంట్ల, హీరో విశ్వకార్తికేయ, లైన్ ప్రొడ్యూ సర్ లంక దాసరి ప్రసాద్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నాదెండ్ల సురేష్‌బాబు, డిఓపి శ్రీవెంకట్ పాల్గొన్నారు.

## 'రెబెల్స్ ఆఫ్ తుపాకులగూడెం'

ప్రవీణ్ కండెలా, శ్రీకాంత్ రాథోడ్, జయెత్రి మకానా, శివరామ్‌రెడ్డి ఇలా నలభై మంచి కొత్త నటీనటులతో రాబోతున్న చిత్రం రెబెల్స్ ఆఫ్ తుపాకుల గూడె.. వారధి క్రియేషన్స్ ప్రై.లి. బ్యానర్‌పై ఈసినిమాను జైదీప్ విష్ణుదర్శకుడిగా తెరకెక్కిస్తున్నారు. సంతోష్ మురారికర్ కథ అందించటమే కాకుండా కోడైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఫిబ్రవరి 3న ఈచిత్రం విడుదల కానుంది..



తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. దర్శకుడు జైదీప్ విష్ణు మాట్లాడుతూ, మంచి దొరికిందని అందరూ చాలా సపోర్ట్‌చేశారన్నారు. మ్యాగీ, దీక్షిత్‌లు ఈసినిమా కోసం చాలా కష్టపడ్డారన్నారు.. వినయ్ లేటుగా వచ్చాడని ఈ ముగ్గురు కలిసి బాగా హ్యాండిల్ చేశారన్నారు. తెలంగాణ పోలీసుశాఖ ఎంతో సాయం చేసిందన్నారు.. ఇద్దరు హీరోలు, హీరోయిన్లకు థాంక్స్ అన్నారు. మణిశర్మగారు మంచి సంగీతం అందించారన్నారు. ఫిబ్రవరి2న యుఎస్‌లో రిలీజ్ అవుతుందని, ఫిబ్రవరి3న తెలుగు రాష్ట్రాల్లో విడుదల కాబోతోందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు మణిశర్మ, ప్రవీణ్ కండేలా , శ్రీకాంత్ రాథోడ్,గౌతమ్, జయెత్రి, కెమెరామెన్ శ్రీకాంత్ అరుపుల, రైటర్ సంతోష్, కాసర్ల శ్యామ్, శివరామ్ తదితరులు ప్రసంగించారు.

### పవన్‌కళ్యాణ్- సుజీత్- డివివి దానయ్య క్రేజీ కాంబినేషన్

# యాక్షన్ డ్రామా మూవీ షూటింగ్ ప్రారంభం

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ తెలుగు సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిభ గల యువ దర్శకుల్లో ఒకరైన సుజీత్‌తో ఒక భారీ యాక్షన్ డ్రామా ఫిల్మ్ కోసం చేతులు కలుపుతున్నట్టు కొన్ని రోజుల క్రితం అధికారికంగా ప్రకటన వచ్చింది.. సుజీత్ రచన, దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని ప్రముఖ నిర్మాత డివివి దానయ్య నిర్మిస్తున్నారు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో సురేష్‌బాబు కెమెరా స్విచ్చాన్ చేశారు. అల్లు అరవింద్, దిల్‌రాజు చేతులమీదుగా చిత్ర దర్శక, నిర్మాతలకు స్క్రిప్టు అందించారు. రన్ రాజా రన్ , సాహో చిత్రాలతో ప్రతిభగల దర్శకుడిగా సుజీత్ మంచి పేరు తెచ్చుకున్నారు. ఇపుడు పవన్‌కళ్యాణ్‌తో కలిసి పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను అందించటానికి సిద్ధమవుతున్నారు. భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి ప్రముఖ






రూపొందుతున్న చిత్రమిది.. ఈ ప్రతిష్టాత్మక చిత్రం పూజా కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో జరిగింది. పవన్‌కళ్యాణ్‌తోపాటు సుజీత్, నిర్మాతలు అల్లు అరవింద్, సురేష్‌బాబు, ఎఎం రత్నం, దిల్‌రాజు, డాక్టర్ కెఎల్ నారాయణ, కెఎల్ దామోదర ప్రసాద్, బివిఎస్‌ఎన్ ప్రసాద్ ,జెమిని కిరణ్, పీడీవీ ప్రసాద్, నిర్మాత కార్తికేయ,దర్శకులు హరీశ్ శంకర్, శ్రీవాస్ , వివేక్ ఆత్రేయ, కోన వెంకట్, ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయి, నర్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. తొలి షాట్‌కు అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. సినిమాటోగ్రాఫర్ రవికె చంద్రన్ కెమెరా బాధ్యతలు చూస్తున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత డివివి దానయ్య మాట్లాడుతూ, పవన్‌కల్యాణ్‌గారి ఇమేజ్‌కు సరిగ్గా సరిపోయే కథతో యాక్షన్ డ్రామాగా సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈచిత్రం, థమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం, అద్భుతమైన ఇతర సాంకేతిక వర్గం ప్రతిభ తోడై అటు యాక్షన్ ప్రియులను, ఇటు పవన్‌కళ్యాణ్ అభిమానులకు పండుగలా ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

## మార్చి 30 తర్వాత 'దసరా' గురించే టాపిక్ ఉంటుంది: నాని

యూనివర్సల్ అప్పీల్ ఉన్న సినిమాలు భాషాఅడ్డంకులను బద్దలు కొడుతున్నాయి.. కంటెంట్ అన్ని అన్నివర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అయితే సినిమా అల్‌ఇండియా సినిమా గా ప్రేక్షకుల మన్ననలుపొందుతుంది.. సినిమా మరింత లోకలైజ్డ్, ఒరిజినల్ డీప్ రూటెడ్‌గా ఉన్నట్టయితే అది మరింత యూనివర్సల్ అప్పీల్‌ను కలిగి ఉంటుంది.. నాచురల్‌స్టార్ నాని నటించిన 'దసరా' చిత్రం కూడ యూనివర్సల్ అప్పీల్ ఉన్న చిత్రం. ఇపుడు విడుదలైన టీజర్ కూడ అదే




సూచిస్తోంది.. దర్శకధీరుడు రాజమౌళి దసరా 'రా', రస్టిక్, ఇంటెన్స్ టీజర్‌ను విడుదల చేశారు., దర్శకుడు శ్రీకాంత్ ఓదెల , హీరోనాని కలిసి ఒక అద్భుతాన్ని అందించారు.. నాని క్యారెక్టరైజేషన్ లోని కీలకమైన అంశాలను గ్రేట్ యూజ్‌తో ప్రజెంట్ చేశారు. ఈసందర్భంగా నాని మాట్లాడుతూ, దసరా నాకు చాలా స్పెషల్ మూవీ అన్నారు. మార్చి 30న అందరూ దసరా గురించి మాట్లాడుకుంటారని అన్నారు. అది తప్పితే మరో టాపిక్ ఉండదన్నారు. తెలుగు సినిమా గురించి నా కాంట్రిబ్యూషన్ ఏమిటని చాలాసార్లు ఆలోచించే వాడిని అని, చాలా గర్వంగా ఒక మాట చెబుతున్నానని అన్నారు. తెలుగు, ఇండియన్ సినిమాకు ఈఏడాది నా తరపునుంచి బిగ్గెస్ట్ ట్రిబ్యూషన్ అన్నారు. శ్రీకాంత్ ఓదెల.. అది ఎందుకో ఎలాంటి సినిమా తీశాడో మార్చి 30న తెలుస్తుందన్నారు. టీజర్ జస్ట్ శాంపిల్ మాత్రమే అన్నారు. సినిమా అదిరిపోతుందన్నారు. చాలా నమ్మకంగా చెబుతున్నా 2023లో తెలుగుసినిమా నుంచి దసరా వస్తుందని, సినిమా విడుదల తర్వాత కలిసి సెలబ్రేట్ చేసుకుందామన్నారు.కార్యక్రమంలో నిర్మాత శ్రీకాంత్ మాట్లాడుతూ, దసరా చిత్రాన్ని మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల అవుతుందన్నారు.

## 'మాయగాడు' ట్రైలర్‌కు విశేష స్పందన

వీరసింహారెడ్డి సినిమాలో కీలకపాత్ర పోషించి మంచి హిట్ అందుకున్న నవీన్ చంద్ర 'అందాల రాక్షసి' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే..ఆ తర్వాత నేను లోకల్,



దేవదాస్, అరవింద సమేత మూవీస్ లో నవీన్ చేసిన పాత్రలు ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి.. నేను లేని నా ప్రేమకథ, జమ్నా ప్యార్, కళా విప్లవం, ప్రణవం వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకుంది గాయత్రీ సురేష్.. ప్రస్తు తం నవీన్‌చంద్ర, గాయత్రీ సురేష్ పూజా జవేరి హీరో హీరోయిన్లుగా అడ్డా ఫేం జిఎస్ కార్తీక్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం మాయగాడు. స్వాతి పిక్చర్స్ బ్యానర్‌పై భార్గవ్ మన్నె ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు. పైరసీ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న లవ్‌స్టోరీ ఇది.. ఈసినిమాలో హీరో కొత్త సినిమాలను పైరసీ చేస్తుంటాడు.. పైరసీ వలన సినీ పరిశ్రమకు ఏర్పడే నష్టాలను ఈ సినిమాలో చూపించబో తున్నట్టు తెలుస్తోంది. త్వరలో ఈచిత్రం రిలీజ్ కానుంది..

## 'యమునా నది ' ట్రైలర్



సాయిలక్ష్మి గణపతి మూవీ క్రియేషన్స్ పతాకంపై రోషన్‌బాల్ భోగట్టి, ఊర్విజ జంటగా ఎన్‌కెసాయి స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం యమునా నది.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈచిత్రం యూనిట్ మీడియాతో మాట్లాడింది. ముఖ్య అతిథిగా తెలంగాణ ఫిల్మ్‌ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్, నటుడు దర్శక, నిర్మాత లయన్ సాయి వెంకట్, జబర్దస్త్ రాము, తాండవ కృష్ణచే చిత్రంలోని పాటలను , ట్రైలర్‌ను విడుదల చేశారు. చిత్ర దర్శక, నిర్మాత ఎస్‌కె సాయి మాట్లాడుతూ, మంచి కంటెంట్ ఉన్న సినిమాలు తీసి ఇండ్రస్టీలో మంచి పేరు తెచ్చుకోవాలనే ప్యాషన్ ఉండటంతో ఇండస్ట్రీకి రావటం జరిగిందన్నారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకని త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతున్న ఈచిత్రాన్నిప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో రోషన్,సంగీత దర్శకుడు శ్రీరామ్ తదితరులు మాట్లాడారు.

## ఆజన్మాంతం వారిద్దరికీ రుణపడి ఉంటా: దాసరి కిరణ్‌కుమార్

ఓ సామాన్యుడు అసమాన్య టిటిడి బోర్డు మెంబర్‌గా సేవ చేసుకునే అవకాశాన్ని ఎలా దక్కించుకున్నాడు? చిన్న వయసులోనే దేవుని సన్నిధిలోకి ఎలా ఎంట్రీ దొరికింది అనే ప్రశ్నలకు సమాధానం వచ్చింది.. దాసరి కిరణ్‌కుమార్ నిర్మాతగా పరిచయమే.. ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితు య్యారు.. ఈసందర్భంగా దాసరి కిరణ్ కుమార్ మాట్లాడారు.. 2005 నుంచి ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డిగారితో ప్రత్యక్ష పరిచయం ఉందన్నారు. ఆ పరిచయంతో మచిలీ పట్నం ఎంపి బాలశౌరిగారిని నాకు పరిచయం చేశారని అన్నారు. ఆ రోజు నుంచి ఈ రోజుఎ వరకు బాలశౌరికి కుడి భుజంగా వ్యవహరిస్తూ ఉన్నానన్నారు.. వారిద్దరి పరిచయ భాగ్యమే నాకు భగవంతునికి సేవ చేసే అదృష్టం దక్కిందన్నారు. వారి కోసం నా చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకూ పనిచేస్తానన్నారు.. నాకు ఆ శ్రీవారి సేవ చేసుకునే అదృష్టాన్ని కల్పించిన ఆ ఇద్దరికీ ఆజన్మాంతం రుణపడి ఉంటానన్నారు.. ఈసందర్భంగా తాజాగా తెనాలిలో జరిగిన అభినందనలో దాసరి కిరణ్‌కు ఘనంగా సత్కరించారు. తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌గారు దగ్గరుండి ఈసన్మాన కార్యక్రమం జరపటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సొంతూరులో సన్మానం పొందటం ఆనందంగా ఉందన్నారు. నా ప్రతి అడుగులో ఇక్కడున్నవారందరూ ఏదోరకంగా వారికి చేతనైన సాయం చేయటంతో ఈ రోజున మీ ముందు ఇలా నిల్చున్నానని అన్నారు.. మీఅందరికీ పాదాభివందనలు అని పేర్కొన్నారు. శ్రీవారికి సేవ చేసుకుంటూ అందరితో కలిసి మెలిసి ఉండి ఇంకా ఎంతో కష్టపడతానని అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోకి ప్రవేశించిన దాసరి కిరణ్‌కుమార్‌కు తొలుత నందివెలుగు నుంచి భారీ ర్యాలీతో స్వాగత కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజ్యసభ్యుడు మోపిదేవి వెంకటరమణ, ఎంపి నందిగం సురేష్, మంత్రి మేరుగ నాగార్జున, దర్శకుడు నక్కిన త్రినాధరావు, తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నిర్మాత సత్యారెడ్డి, రచయిత విస్సు, చిరంజీవిఫ్యాన్స్ ప్రెసిడెంట్ రవణం స్వామినాయుడు తదితరులు దాసరిని, దాసరి మిత్రమండలిని అభినందించారు.



**యువ ప్రతిభానటుడు సుహాస్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'రైటర్ పద్మభూషణ్'.. నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఛాయ్ బిస్కట్ ఫిల్మ్స్, లహరి ఫిల్మ్స్ బ్యానర్‌పై అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర, చంద్ర మనోహర్ నిర్మించారు. ఈచిత్రాన్ని జి.మనోహర్ సమర్పిస్తున్నారు. ఇప్పటికే సినిమా ప్రీమియర్స్ కు స్పందన వచ్చింది.. ఫిబ్రవరి 3న విడుదల చేయనున్నారు. ఈనేపథ్యంలో హీరోయిన్ టీనా శిల్పరాజ్ మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు.**



**ఈ ప్రాజెక్టు జర్నీ ఎలా మొదలైంది?**
నేను తెలుగు అమ్మాయినే. మాది హైదరాబాద్.. రైటర్ పద్మభూషణ్‌కు పనిచేసిన కాస్ట్యూమ్స్ డిజైనర్ ద్వారా ఆడిషన్ కాల్ వచ్చింది.. అంతకుముందు ది బేకర్ అండ్ ది బ్యూటీ కి మేం కలిసి పనిచేశాం. ఈచిత్రం ఆడిషన్‌సన ఇచ్చాను. తర్వాత సుహాస్‌గారితో లుక్ టెస్ట్ జరిది.. ఈసినిమా వస్తుందని బలంగా నమ్మాను. నేను నమ్మినట్టే సినిమా రావటం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

## హైదరాబాద్ అమ్మాయినే

**ఈమూవీ ఎలా ఉండబోతుంది? ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతి కల్గిస్తుంది?**
ప్రేక్షకులకు ఒక ఎమోషనల్ రైడ్‌కి తీసుకెళ్తుం ది.. చాలా కామెడీ ఉంటుంది.. హ్యాపీ ఎమో షన్స్ ఉంటాయి.. ఒక మంచి ఫీల్‌గుడ్ మూవీని ప్రేక్షకులు ఎక్స్‌పీరియన్స్ చేస్తారు.

**ట్రైలర్‌లో మీ కామెడీ టైమింగ్‌కు చాలా మంచి స్పందన వచ్చింది.. మీ పాత్ర గురించి?**
ఇందులో నా పాత్ర పేరు సారిక.. విజయవాడకు చెందిన అమ్మాయి పాత్ర.. పద్మభూషణ్ జీవితం లో కీలకపాత్ర పోషిస్తుంది.. కథలో చాలా కీలకమైన ఊపాత్ర.. దర్శకుడు పాత్రను అద్భుతంగా రాసుకున్నారు.. నా పాత్రకు మంచి స్పందన రావటం ఆనందంగా ఉంది.. ఈ క్రెడిట్ అంతా దర్శకుడు ప్రశాంత్‌కే దక్కుతుంది.

**హీరో సుహాస్‌తో పనిచేయటం ఎలా అన్పించింది? దీన్నుంచి ఎలాంటి విషయాలు నేర్చుకున్నారు?**
సుహాస్ అద్భుతమైన ప్రతిభగల నటుడు.. కలర్‌ఫొటో నన్ను ఆకట్టుకుంది.. ఆయన సినిమాతో పరిచయంకావటం నాకు చాలా స్పెషల్. ఈ ప్రాజెక్టు గ్రేట్ జర్నీ.. ఇంతకుముందు ఒక సినిమాకు సహాయ దర్శకురాలిగా పనిచేయం వలన సినిమా గురించి అవగాహన ఉంది. అయితే ఒక యాక్టర్‌గా మనల్ని మనం తెలుసుకోవటం చాలా ముఖ్యం.. మన బలాలు ఏంటి.? బలహీనతలు ఏంటి? ఎక్కడ మనం బాగా చేయగలుగుతున్నాం.. ఎక్కడా ఇంకా మెరుగుపరుచుకోవాలి.? ఇలా చాలా విషయాలు ఈసినిమా ప్రయాణంలో నేర్చుకున్నాను.

**ఛాయ్ బిస్కట్ ఫిలిమ్స్ గురించి?**
వండర్‌ఫుల్ ప్రొడక్షన్ హౌస్... కొత్త ప్రతిభను ఎంతగానో ప్రోత్సహిస్తారు. తెలుగు కల్చర్ చాలా పాపులర్.. ఈ సంస్థలో నా మొదటి చిత్రం కావటం చాలా ఆనందంగా ఉంది..

**ఈచిత్రం గురించి ప్రేక్షకలకు ఏం చెబుతారు?**
ఇది తప్పకుండా అందరూ చూడాల్సిన సినిమా.. అందరూ కనెక్ట్ అవుతారు.. రైటర్ పద్మభూషణ్ ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుపెట్టుకునే గొప్ప అనుభూతి ఇస్తుంది.

# స్కిన్ బ్రషింగ్‌తో ప్రయోజనం



స్కిన్ బ్రషింగ్.. చర్మం మీద పేరుకుపోయిన మృతకణాలను తొలగిస్తూ నిగారింపు తీసుకొచ్చే వాటిలో ఇది కూడా ఒక పద్ధతి. మెత్తని బ్రిసిల్స్ ఉన్న బ్రష్ లేదా స్పాంజిని ఉపయోగించి చర్మాన్ని శుభ్రపరిచే ఈ ప్రక్రియ వల్ల కేవలం సౌందర్యపరంగానే కాదు. ఆరోగ్యపరంగా కూడా ఎన్నో ప్రయోజనాలున్నాయి. సరైన రక్తప్రసరణకు, మానసిక ప్రశాంతతకు.. ఇలా ఈ ప్రక్రియ వల్ల ఆరోగ ఆయనికి మేలు జరుగుతుంది. ఇంతకీ ఏంటి ఈ స్కిన్ బ్రషింగ్? దానివల్ల కలిగి ఉపయోగాలు తెలుసుకుందాం...

మెత్తని, పొడవాటి బ్రిసిల్స్ ఉన్న బ్రష్ ఉపయోగించి చర్మంపై మృదువుగా రుద్దుతూ పైపొరల్లో పేరుకుపోయిన దుమ్ము, ధూళి, మృతకణాలు.. వంటి వాటిని తొలగించే ప్రక్రియనే 'స్కిన్ బ్రషింగ్' అంటారు. అలాగ ఇదేమీ అంత కష్టమైనదీ కాదు.. ఇందుకు వేరొకరి సహాయం కూడా అవసరం లేదు. ఎవరికి వారు సులభంగా బ్రషింగ్ చేసుకోవచ్చు.



**ప్రయోజనాలివి...** స్కిన్ బ్రషింగ్ వల్ల చర్మంపై ఉండే మృతకణాలు, దుమ్ము, ధూళి.. వంటివి తొలగిపోవడమే కాదు.. రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. ఫలితంగా చర్మం కాంతివంతంగా మారుతుంది. వృద్ధాప్య ఛాయలు కూడా అంత తొందరగా దరి చేరవు. ఈ



ప్రక్రియ వల్ల కేవలం సౌందర్యపరంగానే కాదు.. ఆరోగ్యపరంగా కూడా పలు ప్రయోజనాలున్నాయి.

- స్కిన్ బ్రషింగ్ వల్ల చర్మం మెరిసి పోవడంతోపాటు, మానసిక ప్రశాంతత లభిస్తుంది. ప్రస్తుత జీవన శైలిలో ప్రతిఒక్కరికీ సమస్యగా మారుతోన్న ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి ఇది బాగా దోహదపడుతుంది.
- అలాగే ఈ ప్రక్రియ చర్మంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. కాబట్టి శరీరానికి ఇదో మంచి డీటాక్సిఫయర్ అని చెప్పుకోవచ్చు.
- లింఫాటిక్ వ్యవస్థ మీద ప్రభావం చూపి శరీరంలోని మలినాలు బయటకు పోయేలా చేస్తుంది. ఫలితంగా వ్యాధి నిరోధక శక్తి కూడా మెరుగవుతుంది.
- జీర్ణవ్యవస్థను క్రమబద్ధీకరిస్తుంది.
- శరీరంలో ఒకేచోట కొవ్వులు పేరుకుపోకుండా కాపాడుతుంది. అలాగే బ్రషింగ్ వల్ల సెల్యులైట్ బారిన పడకుండా కూడా జాగ్రత్తపడచ్చు.

**ఎలా చేసుకోవాలి... ?.......** సాధారణంగా చాలామంది పొడి చర్మం మీదే బ్రష్ లేదా స్పాంజ్ ఉపయోగించి బ్రషింగ్ చేసుకుంటూ ఉంటారు. అయితే దానికి బదులు స్నానం చేసే సమయంలోనే శరీరంపై ఒకసారి నీళ్ల పోసుకున్న తర్వాత కాస్త ఆరనిచ్చి ఆ తర్వాత స్కిన్ బ్రషింగ్ చేసుకోవడం వల్ల చర్మంపై పేరుకున్న మలినాలు, మృతకణాలు.. చాలా సులభంగా తొలగిపోతాయి. అంతేకాదు.. చర్మం కూడా మృదువుగా తయారై, నిగారింపు సతరించుకుంటుంది. అయితే బ్రష్‌ని ఎప్పుడూ కూడా గుండె వైపుకి వచ్చే దివశలోనే ఉపయోగించాల్సి ఉంటుంది

**ఉదా:** కాళ్లపై చర్మాన్ని శుభ్రం చేసుకునేటప్పుడు బ్రష్ లేదా స్పాంజిని కింద నుంచి పై దిశగా అంటే గుండె వైపుగా వచ్చేలా ఉపయోగిం చాలి. అలాగే మెడ వద్ద శుభ్రం చేసుకునేటప్పుడు పై నుంచి కిందకు అంటే మెడ నుంచి ఎద భాగం వైపుగానే ఉపయోగించడం మంచిది. శరీరానికి పొడవాటి బ్రిసిల్స్ ఉన్న బ్రష్‌ని లేదంటే స్పాంజిని ఉపయోగిస్తే ముఖానికి మాత్రం చిన్న చిన్న, మెత్తని బ్రిసిల్స్ ఉన్న బ్రష్‌ని ఉపయోగించాలి. శరీరానికి ఉపయోగించిన బ్రష్ లేదా స్పాంజిని ముఖానికి వాడకూడదు. ❑

# వ్యాపారంలో రాణిస్తూనే ఎంతో మందికి ఉపాధి..



కష్టాలన్నీ ఒకేసారి దాడిచేయడం అంటే ఏంటో ఈమె జీవితాన్ని చూస్తే అర్థమవుతుంది. డిగ్రీ అయినా పూర్తికాలేదు.. నాన్న మరణించారు. వ్యాపార నష్టంతో చేతిలో చిల్లిగవ్వ మిగల్లేదు. కొత్తవ్యాపారంలోకి అడుగుపెడితే అక్కడా సవాళ్లు.. ఆపై అనారోగ్యం! మరణం అంచులదాకా వెళ్లింది. వీటన్నింటినీ చిరునవ్వుతోనే దాటింది నిధి. విజయ చిహ్నాలు, జ్ఞాపికలు, బహుమతుల వ్యాపారంలో రాణిస్తూనే ఎంతోమందికి ఉపాధినీ కల్పిస్తోన్న ఆమె గూర్చి తెలుసుకుందాం..

డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నప్పుడు నాన్న అకస్మాతుగా చనిపోయారు. ఆయన నీడలో భద్రంగా ఉన్న మాకు అప్పటి నుంచి కష్టాలు పరిచయమయ్యాయి. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. మాది మహారాష్ట్రలోని గుడ్‌గావ్. నాన్నది కంప్యూటర్స్ వ్యాపారం. నాన్న పోయాక మాకు రావాల్సిన మొత్తం రాలేదు. ఎంతోమంది ముఖం చాటేశారు. ఇల్లు తప్ప ఏమి మిగల్లేదు. అమ్మకు ఇల్లే లోకం. తమ్ముడు చిన్నవాడు. దీంతో ఇంటి బాధ్యత తీసుకున్నా. ఏం చేయాలన్నా కనీసం డిగ్రీ ఉండాలనిపించింది. నాన్న వ్యాపారాన్ని చూసుకుంటూనే చదువు కొనసాగించా. ఈసారి నష్టంతో చిల్లిగవ్వ కూడా మిగల్లేదు. ఇక కొనసా గించలేనని అర్థమైంది.

**తాజ్‌మహల్ కావాలన్నారు. ...** నాకు ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అంటే ఆసక్తి. ఇంట్లో పనికిరాని వస్తువులతో బొమ్మలు తయారు చేసేదాన్ని. కాస్త శిక్షణ ఉంటే బాగుంటుందనుకుంటున్న తరుణంలో స్నేహితురాలు అమెరికాలో ట్రోఫీల డిజైనింగ్‌పై జరుగుతోన్న పెద్ద ప్రదర్శన గురించి చెప్పింది. అక్కడికెళితే ట్రోఫీల డిజైన్లు, వాటిని రూపొందించే సంస్థల విధానాల తెలుసుకోవచ్చు. పైగా మన దగ్గర అలాంటి పెద్ద సంస్థలేవీ లేవు. కానీ డబ్బులేవి? స్నేహితులకు పరిస్థితి చెబితే రూ. 10 లక్షలు పోగు చేసిచ్చారు. అలా 2000లో అమెరికా వెళ్లా. ట్రోఫీల తయారీ పరికరాల దగ్గర్నుంచి ఎన్నో అంశాలు తెలుసుకున్నా. శిక్షణా తీసుకున్నా. నాపై నాకు నమ్మకం వచ్చాక 2001లో ఢిల్లీలో 'పినాకిల్ రివార్డ్స్ అండ్ రికగ్నైజేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభించా. మా ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సంస్థలను సంప్రదిస్తున్నప్పుడు 'పిజ్జా హట్' 'గ్లాస్ లోపల తాజ్‌మహల్ వేయగలరా' అనడిగారు. మొదటి ఆర్డరు.. వెంటనే ఒకే చెప్పేశా. ఎన్నో ప్రయోగాలు చేశాక కానీ.. వాళ్లు కోరినట్లుగా రాలేదు. దాంతో సంపాదించింది రూ. వెయ్యే అయినా ఆత్మ విశ్వాసం పెరిగిన రోజది. అందుకే ఆ మొత్తం నాకు చాలా ప్రత్యేకం ఆ రోజు నుంచి ఈ 22 ఏళ్లలో ఆ సంస్థ నుంచి ఎన్నో ఆర్డర్లు. వాళ్ల ట్రోఫీలు, జ్ఞాపికలు, సిబ్బందికి కానుకలు వంటివన్నీ నేనే డిజైన్ చేసిస్తున్నా. రెండో ఆర్డరు ఓ పెద్ద కంప్యూటర్ సంస్థది. గ్లాస్, క్రిస్టల్‌తో మొమెంటోలు చేసిచ్చా. అప్పుడూ పేరొచ్చింది. క్రమేపీ ఆర్డర్లిచ్చే సంస్థల సంఖ్య పెరిగింది. ఇప్పుడు వేలాది సంస్థలకు పర్మినెంట్ డిజైనర్‌నయ్యా.

**సవాళ్లెన్నో....** ప్రశంసలే కాదు.. సవాళ్లూ ఎన్నో ! కారణం చెప్పకుండా కొన్ని ఆర్డర్లు రద్దయ్యేవి. అతుకుల వద్ద వస్తోన్న బబుల్స్, మృదుత్వం లేకపోవడం వంటివి కారణాలని తెలిసింది. రెండేళ్లు సిబ్బందికి సరిగా జీతాలూ ఇవ్వలేకపోయా. ఎన్నో పరిశోధనలతో ఒక్కోదాన్నీ ఓపిగ్గా అధిగమించా! అయిదేళ్లకు ఆర్డర్లు పెరిగాయి. రోహిత్‌సేథ్‌తో వివాహ బంధమూ బాగుంది అంతా సవ్వంగా సాగుతోందనుకుంటే తీవ్ర కడుపునొప్పి.. గిలగిల్లాడేదాన్ని. ఆసుపత్రులెన్ని తిరిగినా ఫలితం లేదు. చివరకు బెంగళూరులో అనారోగ్య కారణాన్ని గుర్తించి, ఒక కిడ్నీ సగం తొలగించారు. అప్పుడు కానీ పదేళ్ల ప్రత్యక్ష నరకం దూరం కాలేదు. అంత అనారోగ్యం లోనూ సంస్థ మీద శ్రద్ధ తగ్గించలేదు. కాబట్టే. నెలకు 10వేలకుపైగా ఆర్డర్లు. 100 మందికి పైగా సిబ్బంది పనిచేస్తున్నారు. వార్షికాదాయం రూ.కోటి వరకూ వస్తోంది. ఎల్‌అండ్‌టి, బాష్, వోల్వోతోపాటు 3000కు పైగా దేశ, విదేశీ సంస్థలతో పనిచేశా. ఢిల్లీ బెంగళూరుల్లోనే ఉన్న శాఖలను దేశావ్యాప్తం చేయడం నా లక్ష్యం. ❑

# తినాలి... సన్నగా మారాలి

ఇష్టమైన ఆహారం కనిపిస్తే.. తినేవరకూ మనసు అదుపులో ఉండదు కొన్నిసార్లు. కానీ ప్రతిసారీ అదుపు తప్పి తింటుంటే మాత్రం కెలోరీలు ఒంట్లో కొండలా పేరుకుపోతాయి. ఇలా కాకుండా.. తీసుకునే ఆహారాన్ని అని పోషకాలూ అందేలా పద్ధతుల్లో తీసుకోగలిగితే.. బరువు అదుపులో ఉంటుందంటారు పోషకాహార నిపుణులు.

- తినే తిండి ఏదో ఒకటిలే అనుకోవద్దు. దానికీ సరైన ప్రణాళిక అవసరం. ఉదయాన్నే.. మాంసకృత్తులు ఎక్కువగా ఉండే అల్పాహారాన్ని తీసుకోండి. దీంతో చాలా సేపు కడుపు నిండుగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఎక్కువ శక్తినీ ఇస్తుంది. శరీరంలో అదనపు ఇన్సులిన్ సమస్య కూడా తలెత్తదు. గుడ్డులోని తెల్లసొన, మొలకలతో చేసిన టిఫిన్‌లూ, చీజ్, పాలు, ఓట్స్ వంటివన్నీ ఈ తరహావే. ఇవి జీవక్రియల్ని చురుగ్గా ఉంచే పిండిపదార్థాలను శరీరంలో విడుదల చేస్తాయి. ఫలితంగా బరువు అదుపుతప్పే సమస్య ఉండదు.



- గుప్పెడు బాదం గింజల్ని నానబెట్టి తినడం కష్టంగా ఉంటే.. వాటిని మెత్తగా చేసి ఏ ఇడ్లీ చట్నీలోనో కలిపేయండి. పొద్దున్నే నూనె ఆహారానికి బదులు.. ఆవిరి మీద ఉడికించినవి తినండి. మల్టీగ్రెయిన్స్‌తో చేసిన ఇడ్లీలూ, వడలూ వంటివి ప్రయత్నించండి. ఇవి నిదానంగా జీర్ణమై ఏదో ఒకటి తినాలనే తపనకు అడ్డుకట్ట వేస్తాయి. వారంలో సోయా, సెనగలూ ఉండేలా చూసుకోండి. ఇవి ఫోలిక్ యాసిడ్‌తో పాటు.. శరీరానికి కావలసినంత ప్రొటీన్, క్యాల్షియంలను అందిస్తాయి. మొక్కజొన్న, మొలకల చాట్ వంటివి.. స్నాక్స్‌గా మేలు.
- రాత్రి భోజనం ఎంత తేలిగ్గా ఉంటే అంత మంచిది. మసాలాలు లేని ఆహారం తినాలి. రాత్రుళ్ల మాంసాహారానికి దూరంగా ఉండండి. మరీ తినాలని అనుకుంటే గ్రిల్డ్ చికెన్ లేదా సూప్‌లని ప్రయత్నించండి.
- ఘనాహారం బదులు ద్రవరూపంలో ఉండే ఆహారం ఎంచుకుంటే బరువు సమస్య ఉండదు. సూపులూ, చక్కెరలు లేని పండ్ల రసాలూ వంటివి పిండి పదార్థాలను అదుపులో ఉంచి..బరువు పెరగకుండా చేస్తాయి. ఇందుకు సంబంధించిన ఆహార విధానాలని కచ్చితంగా పోషకాహార నిపుణుల సలహా మేరకు తీసుకుంటే మంచిది.

❑

# పర్యావరణంపై పిల్లలకు..

చిన్నారులకు పర్యావరణ కాలుష్యానికి గల కారణాలను అవగాహన కలగించాలి. మనం రోజూ వినియోగించే వాటిని రీ సైకిల్ ద్వారా ఎలా పునర్వినియోగించుకోవచ్చో నేర్పాలి. ప్రయెగాత్మకంగా చేసి చూపిస్తూ వారినీ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములను చేయాలి.

బొమ్మలు కావాలని అడిగినప్పుడు పాతవాటినేం చేశారో చూడాలి. అవి పనిచేయడం లేదంటే తిరిగి వాటిని బాగుచేయడం నేర్పాలి. వాటితో బోర్ కొట్టిందంటే మరొకరికిద్దామని ఒప్పించాలి. వాటన్నింటినీ చక్కగా ప్యాక్ చేసి పేద పిల్లలకు కానుకగా ఇవ్వడం అలవాటు చేయాలి. అందులో ఉండే సంతోషమెలా ఉంటుందో చిన్నారులకు బోధపడుతుంది. అలాగే కొత్తబొమ్మల ఎంపికలో చెక్కని ఎంచుకునేలా ప్రోత్సహించాలి. ప్లాస్టిక్, మెటల్ వంటివి త్వరగా భూమిలో కలవవు అనేది వారికి అగాహన కలిగించాలి.



**క్రాఫ్టతో...** క్రాఫ్ట్ వర్క్ నేర్పిస్తే వారిలోని సృజనాత్మకత బయటకొస్తుంది. పాత అట్టపెట్టెలతో బొమ్మలు తయారు చేయడం, పనికి రాని వస్తువులతో గృహోపకరణాలు చేసి వరి గది గోడకు తగిలించడం వంటివి చేయించాలి. ఇవన్నీ పిల్లల్లో రీసైకిల్ పద్ధతిని అలవడేలా చేస్తాయి. పాత అట్టలపై రంగులేసి అందమైన పెయింటింగ్స్‌గా మలిస్తే ఎలా ఉంటుందో చేసి చూపిస్తే చిన్నారులూ దాన్ని అనుసరిస్తారు.

**నీటిని...** శరీరానికి తగినంత మంచి నీటిని ఎలా తీసుకోవాలో చెప్పడంతోపాటు నీటిని వృథా చేయకూడదనేది నేర్పాలి. స్నానాలగది, వాష్‌బేసిన్ వద్ద అనవసరంగా నీటిని వృథా చేయకుండా మెలకువలు నేర్పాలి. పెద్దవాళ్లు ఇదే విధానాలను పాటిస్తే, పిల్లలూ వాటిని అనుసరించడానికి అవకాశం ఉంటుంది. వాతావరణ కాలుష్యం పర్యావరణంపై ఎటువంటి ప్రభావం చూపుతుందో తెలియజేయాలి. అలా జరగకుండా ఉండాలంటే మనవంతు కృషి చేయాలని చెప్పాలి. వాతావరణంలో మార్పులు మన మనుగడకు ఎంత ప్రమాదమో చెబుతూ.. వాటి గురించి అవగాహన కలిగించే పుస్తకాలను చదివి వినిపించాలి.

**రీ సైకిల్‌తో...** బొమ్మలేకాదు, దుస్తులనూ రీసైకిల్ చేయడమెలాగో చెప్పాలి. పాత దుస్తులను కొత్తవాటిగా మార్చుకోవడంతోపాటు బిగుతైనవి పేద పిల్లలకు అందించేలా చేయాలి. వంటింటి వ్యర్థాలను పడేయకుండా మొక్కలకు ఎరువుగా ఎలా మారుతుందో చెప్పి, తయారీలో వారినీ భాగస్వాములను చేయాలి. కొన్ని మొక్కలను వారికి దత్తత ఇచ్చి పెంచే బాధ్యత నివ్వాలి. పర్యావరణానికి పచ్చదనం ఎలా దోహదపడుతుందో చెబితే చాలు, వారిలో మొక్కల పెంపకంపై అవగాహన దానందటదే వస్తుంది. ❑

# వస్తువులు దొరకడం లేదా ?

ఉదయాన్నే పని హడావుడిలో ఉంటాం. సాధారణంగానే ఏదెక్కడ పెట్టామో త్వరగా గుర్తుకురాదు. దీనికితోడు ఆయనా, పిల్లలూ.. తాళాలు, పుస్తకాలు ఎక్కడో పెట్టుకొని కనిపించడం లేదంటూ గోల! ఈ తిప్పలు తప్పాలా.. ఈ చిట్కాలు పాటించేయండి.



- ఎక్కువగా ఎక్కడో పెట్టి వెతికేది ఏది? దీన్ని ఆలోచించండి. వాటిని ఎక్కడ పెడుతున్నా ఒకచోట నోట్ చేయడం తప్పని సరి చేసుకోండి. కొద్దిరోజులకు ఒకేచోట పెట్టడం అలవాటుగా మారుతుంది. ఇక మరచిపోలేరు. తాళాలు, చెవిదిద్దులు, కళ్లజోడు దేనికైనా ఇదే సూత్రం.
- ఆఫీసు నుంచి రాగానే పర్సు అలా పడేస్తారు. పిల్లలూ బ్యాగులు విసిరేయడం, హోం వర్క్ చేశాక పుస్తకాలు వగైరా సరిగా సర్దుకోకపోవడమే ప్రధాన సమస్య. తీరా ఉదయాన్నే మనల్ని హడావుడి పెట్టేస్తారు. వస్తువులకు ఫలానా చోటని కేటాయించండి. వాటిని అక్కడే ఉంచాలని చెప్పేయండి. పుస్తకాలూ సర్దుకున్నాకే లేవాలన్న నిబంధన పెడితే సరి. కొన్నాళ్లు పర్యవేక్షిస్తే క్రమంగా వాళ్లే అనుసరిస్తారు.
- ఇల్లు గజిబిజిగా ఉన్నా ఇదే సమస్య! ఇల్లంతా చిందరవందరగా ఉందనుకోండి. మనసూ చిరాగ్గా ఉంటుంది. దీంతో కళ్లముందే ఉన్నా కొన్ని సార్లు కనపడవు. పని పేరుకు పోనివ్వకండి. ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉంటే పనీ సులువవుతుంది. మనసుకీ ప్రశాంతంగా ఉంటుంది. తీసిన వస్తువుని అవసరం తీరాక అదే స్థానంలో ఉంచుతుంటే పోగుపడే సమస్యా ఉండదు.
- గుర్తుకు రాకపోవడానికి మతిమరపే కారణమనిపిస్తే.. వస్తువును ఒకచోట పెట్టాక కళ్లు మూసుకొని అక్కడ పెడుతున్నట్లుగా ఊహించుకోండి. రోజులో రెండు మూడుసార్లు అలాచేస్తే గుర్తుండిపోతుందట. దీన్ని విజువలైజేషన్ థెరపీ అంటారట. ముఖ్యమైనవి, తరచూ అవసరమైన వాటి విషయంలో ఇలా ప్రయత్నిస్తే సరి. ❑

## చెలి చిట్కా

వెన్న కరిగించే టప్పుడు అందులో కళ్లుప్పు రెండు పలుకులు వేయండి.. నెయ్యి పూసల్లా మృదువుగా వస్తుంది.



# మునగాకు రసం



**కావాల్సినవి :** మునగాకు - 50 గ్రా, నీళ్లు-100, ఎమ్.ఎల్, చింతపండు- నిమ్మకాయంత, వెల్లుల్లి రెబ్బలు - రెండు, చారుపొడి - చెంచా, టమాటా- ఒకటి, పంచదార-కొద్దిగా, ఉప్పు-రుచికి తగినంత, తాలింపు కోసం, ఆవాలు, మెంతులు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, కరివేపాకు.

**తయారీ :** మునగాకుని శుభ్రంచేసి కచ్చాపచ్చాగా దంచి మరుగుతున్న నీటిలో వేసుకోవాలి. ఐదు నిమిషాల తర్వాత వడకట్టుకోవాలి. ఒక పాత్రలో 100 ఎమ్.ఎల్ నీటిని మరిగించుకుని అందులో చింతపండు, వెల్లుల్లి, పంచదార, ఉప్పు, చారుపొడి, సన్నగా తరిగిన టమాటా ముక్కలు వేసి మరిగించుకోవాలి. ఆవాలు జీలకర్రతో తాలింపు వేసుకుని అందులో చింతపండు రసం, మునగాల్లరసం వేసి రెండు నిమిషాల తర్వాత దింపుకోవాలి. ❑

# స్వామి విరజానంద

ప్రపంచంలోని మహామహులు ఎవరికీ తెలియకుండానే గతించారు. ఉత్తమోత్తములు ఎప్పుడూ తమ జ్ఞానం చేత పేరు ప్రతిష్ఠలను పొందాలని ఆశించరు, అని అంటారు స్వామి వివేకానంద. 'ఫుట 71-లేవండి, మేల్కొనండి-02) నిజమే ఒక్కొక్కసారి శిష్యులు ప్రపంచ ప్రఖ్యాతి చెందుతారు కానీ వారిని అంతటి వారిగా తీర్చిదిద్దిన వారి గురువులు వెలుగులోకి రారు. విరజానందస్వామి అలాంటి ఒక గురువే. ఆర్య సమాజాన్ని స్థాపించి పేరుపొందిన స్వామి దయానంద సరస్వతికి జ్ఞాన భిక్ష పెట్టిన గురువు ఆయన విరజానంద స్వామి క్రీ.శ.1778 సంవత్సరములో పంజాబులోని గంగాపూర్‌లో బ్రాహ్మణ వంశంలో జన్మించారు. వారి అసలు పేరు ఎవరికీ తెలీదుగాని ఆయన్ను విరజానందుడని దండీజీ అని పిలిచే వారు. 'ఐదేండ్ల చిరుప్రాయంలో మశూచి వ్యాధి సోకి విరజానందుడు అంధుడయ్యాడు. భౌతికదృష్టిని కోల్పోయిన ఆయన అత్యంత కృషి చేసి జ్ఞాన నేత్రాన్ని పొందాడు. వేదాధ్యయనము, వ్యాకరణములో ప్రావీణ్యత సంపాదించి పండితులతో చర్చించేవాడు భారతదేశ పతనానికి కారణము ఆర్ష గ్రంథాలకు దూరం కావటం, మానవ రచిత గ్రంథాలను అంటి పెట్టుకోవటమని ఆయన విశ్వాసము. దోష పూర్ణ గ్రంథాలను నిశితంగా పరిశీలించి ఖండించాడు. ఆయన గొప్పతనాన్ని గూర్చివిని ఎవరైనా వారిని ఊరకే దర్శించటానికి వస్తే వారు తలుపువేసు కొనేవారు. జజ్ఞాసతో వచ్చేవారికే ఆయన ఆశ్రమంలో ప్రవేశముండేది. దయానందుని మేధాశక్తిని గ్రహించి, ఆయన్ను శిష్యునిగా చేసికొని జ్ఞాన బోధ చేశారు. గురుదక్షిణ ఏమీ సమర్పించాలన్న దయానందునితో, దయానందా! జీవించినంతకాలం భారతదేశమున ఆర్షగ్రంథ ప్రచారము చేయుచు, వైదిక ధర్మ విస్తరణ కొరకు ప్రాణములనైనా ఇస్తానని ప్రతిజ్ఞ చెయ్యి. అదే గురుదక్షిణ, అన్నాడు విరజానందస్వామి దయానందుడు అలాగే చేశాడు. విరజానందుడు తన తొంభైవ ఏట క్రీ.శ.1868లో తన తనువు చాలించారు.

- రాచమడుగు శ్రీనివాసులు



ఆధ్యాత్మికం

# మహిళలకు పెట్టుబడుల సామర్థ్యం..

సంపాదిం చడం సరే.. మరి సరైన పద్ధతిలో పెట్టుబడులు పెట్టే సామర్థ్యం మహిళలకు ఉంటోందా? దీనికి సమాధానం కోసం 'డీఎస్పీ మ్యూచువల్ ఫండ్ విన్‌వెస్టర్, యూగవ్ (పరిశోధన సంస్థ)' సంయుక్తంగా ఒక అధ్యయనం చేశాయి. అందులో తేలిన వాస్తవాలివి..

- సంపాదించే మహిళల్లో 44 శాతం మంది మాత్రమే పెట్టుబడుల విషయంలో సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారట. అదే మగవాళ్లైతే.. 65 శాతం మంది ఎవరి జోక్యం లేకుండానే పెట్టుబడులు పెడుతున్నారు.
- ఆర్థిక నిర్ణయాల్లో 67 శాతం మంది కచ్చితంగా భర్త అనుమతి తీసుకుంటున్నారు. మరి మగవాళ్ల కూడా ఇంట్లో ఆడవాళ్ల అభిప్రాయం తీసుకుంటారా అంటే.. 40 శాతం మందే ఇంట్లో చెబుతారట.
- ఇక తండ్రి నిర్ణయాన్ని అనుసరించే విషయానికొస్తే.. మగవాళ్లే ఎక్కువగా తండ్రి నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఆడవాళ్లు భర్త తర్వాతే తండ్రి అనుకుంటున్నారట.
- ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే ఆడపిల్లలని పెంచేటప్పుడే, స్వతంత్రంగా ఆర్థిక నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించాలని అంటున్నారు. ఆర్థిక నిపుణురాలు అధితికొఠారీ దేశాయ్. ఈ సర్వేలో మరో ఆసక్తికర కోణమూ ఉంది. సొంతంగా పట్టుబడులు పెడుతున్న మహిళల్లో అధికశాతం ఆర్థిక నిపుణుల సలహాలతోనే ముందడుగు వేస్తున్నారు.

5. పిల్లల చదువులు పదవీ విరమణ తర్వాత సౌకర్యవంతమైన జీవితం కోసం ఆడవాళ్లు ఎక్కువ దృష్టి పెడుతున్నారు. కొవిడ్ తర్వాత ఆర్థిక నిర్ణయాల్లో స్వతంత్రంగా ఉండాలని కోరుకొనే మహిళల సంఖ్య పెరిగిందట. ❑



# అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన టీమిండియా స్టార్ ఓపెనర్!




**చెన్నై, జనవరి 30:** టీమిండియా స్టార్ ఓపెనర్, తమిళనాడు క్రికెటర్ మురళి విజయ్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. 16 ఏళ్ల తన సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నానని సోమవారం ట్వీటర్ వేదికగా వెల్లడించాడు. ఈ సందర్భంగా సుదీర్ఘ పోస్ట్‌ను షేర్ చేసిన మురళీ విజయ్ కెరీర్‌లో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపాడు. 16 ఏళ్ల పాటు టీమిండియాకు ప్రాతినిథ్యం వహించే అవకాశం లభించడం గౌరవంగా భావిస్తున్నానని మురళీ విజయ్ పేర్కొన్నాడు. నాకు అవకాశాలు కల్పించిన బిసిసిఐ, తమిళనాడు క్రికెట్ అసోసియేషన్, చెన్నై సూపర్‌కింగ్స్, చెమ్‌ప్లాస్ట్ సన్మార్ ఫ్రాంచైజీ యాజమాన్యాలకు కృతజ్ఞతలు. నాతో కలిసి ఆడిన ఆటగాళ్లు, మార్గనిర్దేశకం చేసిన కోచ్‌లు, మెంటార్స్‌కు స్పెషల్ థాంక్స్. కెరీర్‌లో ఒడిదొడుకులు ఎదుర్కొన్నప్పుడు అండగా నిలిచిన అభిమానులకు జీవితాంతం రుణపడి ఉంటాను. నాపై అన్ కండిషనల్ లవ్ చూపిన నా ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. నా సెకెండ్ ఇన్నింగ్స్‌ను క్రికెట్‌కు సంబంధించిన వ్యాపారంలో కొనసాగించాను కుంటున్నాను అని మురళీవిజయ్ స్పష్టం చేశాడు. ఇక 38 ఏళ్ల మురళీ విజయ్ భారత్ తరపున చివరిసారిగా 2018 డిసెంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనలో ఆడాడు. భారత్ తరఫున 61 టెస్ట్‌లు, 17 వన్డేలు, 9 టీ20లు ఆడాడు. టెస్ట్‌ల్లో 12 సెంచరీలు, 15 హాఫ్ సెంచరీల సాయంతో 3982 పరుగులు చేసిన విజయ్ వన్డేల్లో ఒక హాఫ్ సెంచరీ సాయంతో 339 పరుగులు, టీ20ల్లో 169 పరుగులు చేశాడు. ఐపిఎల్‌లో 106 మ్యాచ్‌లు ఆడిన విజయ్ 2 సెంచరీలు, 13 హాఫ్ సెంచరీల సాయంతో 2619 పరుగులు చేశాడు. గౌతమ్ గంభీర్ రిటైర్మెంట్ అనంతరం టెస్ట్‌ల్లో ప్రధాన ఓపెనర్‌గా కొనసాగిన మురళీ విజయ్ తర్వాత పేలవ ఫామ్‌తో జట్టులో చోటు కోల్పోయాడు. రోహిత్ శర్మ ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకున్న తర్వాత అతనికి అవకాశమే లేకుండా పోయింది. ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్, కింగ్స్ ఎలెవెన్ పంజాబ్ జట్లకు మురళీవిజయ్ ప్రాతినిథ్యం వహించాడు. అలాగేకౌంటీల్లో ఎసెక్స్, సోమర్‌సెట్ జట్ల తరఫున ఆడాడు. విజయ్‌కు ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌తో పాటు లిస్ట్ ఎ క్రికెట్‌లోనూ మంచి ట్రాక్ రికార్డు ఉంది. రిటైర్మెంట్ వయసుకు సంబంధించి విజయ్ ఇటీవలే కొన్ని సంచలన వ్యాఖ్యలు చేసాడు. ఇండియన్ క్రికెట్‌లో 30 ఏళ్లు దాటితే 80 ఏళ్ల వృద్ధుడిలా చూస్తారని షాకింగ్ కామెంట్స్ చేశాడు. ఈ ప్రకటన చేసిన కొద్ది రోజుల వ్యవధిలోనే విజయ్ తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. తన క్లోజ్ ఫ్రెండ్ అయిన దినేశ్ కార్తీక్ మొదటి భార్యను పెళ్లి చేసుకున్న మురళీ విజయ్ అభిమానుల దృష్టిలో ఓ విలన్‌లా మారిపోయాడు. దినేశ్ కార్తీక్ సక్సెస్ సాధించిన ప్రతిసారి మురళీవిజయ్‌ని అతని ఫ్యాన్స్ ట్రోల్ చేస్తూ ఉంటారు. క్లోజ్‌ఫ్రెండ్ అయిన మురళీ విజయ్, దినేశ్ కార్తీక్‌కు తెలియకుండా అతని మొదటి భార్యతో ఎఫైర్ కొనసాగించాడు. తమిళనాడుకు ఆడే సమయంలో దినేశ్ కార్తీక్‌కు మినహా జట్టులో ఉన్న వారందరికీ ఈ విషయం తెలుసు. ఈ మోసంతో కుంగిపోయిన కార్తీక్ దీపికా పల్లికల్ ప్రేమతో తేరుకున్నాడు.

# గిల్‌ను పక్కన పెట్టి పృథ్వీషాను ఆడించాలి!

### -పాక్ మాజీ క్రికెటర్ దానిష్ కనేరియా

**న్యూఢిల్లీ, జనవరి 30:** ఈ ఏడాదిలో టీమిండియా ఆడిన అన్ని టి20 మ్యాచుల్లో శుభ్ మన్ గిల్ ఓపెనర్‌గా వచ్చాడు. ఇషాన్ కిషన్, గిల్ జోడీ ఒక్క మ్యాచ్‌లో కూడా ఆకట్టుకో లేదు. ముఖ్యంగా గిల్ ఆటతీరుపై పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. గిల్ ఆట వన్డేలకు సరిగ్గా సరిపోతుందని, కానీ టి20ల్లో అతను రాణించడం కష్టమని అంతకుముందు నుంచే కొందరు అంటున్నారు. కానీ వన్డేల్లో అదరగొడుతున్న అతనిపై టీం మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచింది. ముఖ్యంగా కివీస్‌తో సిరీస్‌లో పృథ్వీ షా వంటి విధ్వంసకర బ్యాటర్‌ను ఎంపిక చేసినా కూడా మేనేజ్‌మెంట్ మాత్రం గిల్‌కే అవకాశం ఇచ్చింది. అతనే తమ తొలి ఎంపిక అని హార్దిక్ పాండ్యా కూడా చాలా స్పష్టంగా చెప్పేశాడు. అయితే తనకు వచ్చిన అవకాశాలను గిల్ ఏ మాత్రం ఉపయోగించుకోవడం లేదు. శ్రీలంకతో జరిగిన మూడో టి20లో 46 పరుగులు చేసిన అతను ఆ తర్వాత ఒక్కసారి కూడా 15 పరుగులు కూడా చేయలేదు. కివీస్‌తో జరుగుతున్న టీ20ల్లో కూడా రాణించడం లేదు. ఈ క్రమంలో అతన్ని పక్కన పెట్టి పృథ్వీషాకు అవకాశం ఇవ్వాలని పాక్ మాజీ క్రికెటర్ దానిష్ కనేరియా అంటున్నాడు. పృథ్వీషా ఎగ్జయిటింగ్ బ్యాటర్ అని కనేరియా అభిప్రాయపడ్డాడు.



# ఈయన నా కోచ్.. చాహల్‌పై జోకులు పేల్చిన సూర్యకుమార్!

**లక్నో, జనవరి30:** కివీస్‌తో జరిగిన లో స్కోరింగ్ థ్రిల్లర్ మ్యాచ్‌లో భారత జట్టు విజయం సాధించింది. ఈ విజయంలో స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ పాత్ర చాలా కీలకం. అప్పటికే నాలుగు కీలక వికెట్లు కోల్పోయిన స్థితిలో క్రీజులోకి వచ్చిన అతను తన అలవాటుకు భిన్నంగా చాలా నెమ్మదైన ఇన్నింగ్స్ ఆడాడు. మ్యాచ్ చివర్లో మాత్రమే ఒక్క ఫోర్ కొట్టాడు. అతని ఇన్నింగ్స్‌లో అదే ఒక బౌండరీ. అసలు ఈ మ్యాచ్‌లో ఒక్కటంటే ఒక్క సిక్సర్ కూడా లేదంటే పిచ్ ఎంత కష్టంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే మ్యాచ్‌లో పరిస్థితిపై సూర్యకుమార్ యాదవ్‌ను యుజ్వేంద్ర చాహల్ ఇంటర్వ్యూ చేశాడు. బిసిసిఐ తన సోషల్ మీడియాలో ఈ వీడియోను పంచుకుంది. రెండో టీ20లో మరో వికెట్ పడి ఉంటే టీమిండియా గెలవడం చాలా కష్టమయ్యేది. అలాంటి సమయంలో తన స్వభావానికి భిన్నంగా ఆడి జట్టును గెలిపించిన సూర్యకే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. దీనిపై మాట్లాడిన చాహల్ నా బ్యాటింగ్ చూసి ఏమైనా నేర్చుకున్నావా? అని సూర్యను సరదాగా అడిగాడు. దీనికి సూర్య ఇచ్చిన సమాధానం ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీనికి చాలా సీరియస్‌గా బదులిచ్చిన సూర్య జోకులు పేల్చాడు. లాస్ట్ సిరీస్‌లో నువ్వు ఇచ్చిన సలహా మేరకు చాలా కష్టపడి నా ఆటతీరు మార్చుకున్నా. భవిష్యత్తులో కూడా ఇలాగే మంచి సలహాలు ఇస్తావని ఆశిస్తున్నా. వ్యూయర్స్ దీన్ని సరదాగా తీసుకోవద్దు. ఈయన నా బ్యాటింగ్ కోచ్ అని చెప్పాడు. ఆ తర్వాత మ్యాచ్ గురించి మాట్లాడుతూ క్రీజులో తను, పాండ్యా ఎప్పటికప్పుడు మాట్లాడుకుంటూనే ఉన్నామన్నాడు. ఏదైనా షాట్ కొట్టబోయి ఎవరు మిస్ అయినా విజయానికి ఒక్క బౌండరీ దూరంలోనే ఉన్నామని చెప్పుకుంటూ వచ్చాం. దాంతో అంత ఒత్తిడి లేదు అని చెప్పాడు.

# వాషింగ్టన్ సుందర్ విషయంలో నాదే తప్పు

### వైరల్‌గా మారిన సూర్య వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జనవరి 30:** ఉత్కంఠభరితంగా సాగిన రెండో టీ20 మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై భారత్ విజయం సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్‌లో టీమిండియా 1,1తో సమంగా నిలిచింది. ఈ క్రమంలో జట్టును గెలిపించిన సూర్యకుమార్ యాదవ్ చేసిన కీలక వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పది ఓవర్లు, స్కోరు బోర్డుపై 49 పరుగులు, ఓపెనర్లు అప్పటికే ఔట్. ఇక చివరి 10 ఓవర్లలో భారత్ లక్ష్యం 51. చేతిలో ఇంకా ఏడు వికెట్లు ఉన్నాయనే ధీమా. డ్రింక్స్ బ్రేక్ ముగిసిన తర్వాతి ఓవర్‌లోనే కుదురుగా ఆడుతున్న రాహుల్ త్రిపాఠి పెవిలియన్‌కు చేరాడు. ఆ ఓవర్‌లో రెండే పరుగులు వచ్చాయి. దీంతో విజయసమీకరణం 9 ఓవర్లలో 49 పరుగులకు చేరింది. ఇలాంటి సమయంలో సూర్యకుమార్‌తో కలిసి వాషింగ్టన్ సుందర్ ఇన్నింగ్స్‌ను నిలబెట్టేందుకు ప్రయత్నించాడు. అయితే 36 బంతుల్లో 30 పరుగులుగా భారత విజయ సమీకరణం మారింది. కానీ గ్లెన్ ఫిలిప్స్ బౌలింగ్‌లో



సూర్యకుమార్ చేసిన తప్పిదంతో వాషింగ్టన్ సుందర్ తన వికెట్‌ను త్యాగం చేయాల్సి వచ్చింది. 15వ ఓవర్ మూడో బంతిని ఆడిన సూర్యకుమార్ బాల్ పక్కనే పెట్టుకుని మరీ పరుగు కోసం ముందుకొచ్చేశాడు. అప్పటికీ వాషింగ్టన్ సుందర్ వద్దని చెబుతున్నా సరే ఆగకుండా నాన్‌స్ట్రైకింగ్ వైపు దూసుకొచ్చాడు. దీంతో సూర్యకుమార్ వికెట్ విలువను గుర్తెరిగిన సుందర్ అడుగులు ముందుకేసి రనౌట్ రూపంలో తీవ్ర అసంతృప్తితో డగౌట్‌కు వెళ్లిపోయాడు. ఈ క్రమంలో చివరి వరకూ క్రీజ్‌లో ఉండి భారత్‌ను విజయతీరాలకు చేర్చిన సూర్య కుమార్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకొన్నాడు. ఈ సందర్భంగా వాషింగ్టన్ సుందర్ రనౌట్ విషయంలో తనదే తప్పు అని అంగీకరించాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ మాట్లాడుతూ రనౌట్ విషయంలో పూర్తిగా నాదే తప్పు. బంతి ఎక్కడికి వెళ్లిందనేది నేను గమనించలేదు. అక్కడయితే ఖచ్చితంగా పరుగు రాదు అని వెల్లడించాడు. కఠినమైన పిచ్ మీద ప్రతి పరుగూ రాబట్టడం కష్టంగా మారింది. అయితే చివరి వరకు బ్యాటింగ్ చేసి జట్టును గెలిపించడం ఆనందంగా ఉందని పేర్కొన్నాడు. సుందర్‌ను రనౌట్ చేయడంపై సూర్య చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నిజాయితీగా అంగీకరించిన సూర్యను అభిమానులు, నెటిజన్లు ప్రశంసించారు. అలాగే టీమిండియాను గెలిపించినందుకు అభినందనలు తెలిపారు.

# ప్రపంచకప్ విజయం వెనుక తండ్రి త్యాగం!

**హైదరాబాద్, జనవరి 30:** గొంగడి త్రిష ప్రస్తుత భారత క్రికెట్‌లో మారుమోగుతున్న పేరు. సౌతాఫ్రికా వేదికగా జరిగిన అండర్ 19 ప్రపంచకప్ ఫైనల్లో టాప్ స్కోరర్‌గా నిలిచిన ఈ తెలంగాణ తేజం, భద్రాచలం ముద్దు బిడ్డ. భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించింది. తొలి అండర్ 19 టీ20 ప్రపంచకప్‌లో 17 ఏళ్ల త్రిష తన ప్రదర్శనతో మెప్పించింది. 7 మ్యాచ్‌ల్లో 116 పరుగులు చేసింది. అందులో స్కాట్లాండ్‌పై ఓ అర్ధశతకమూ చేసింది. అవకాశం వచ్చిన ప్రతిసారి సత్తా చాటింది. కీలకమైన ఫైనల్లో తీవ్ర ఒత్తిడిలోనూ గొప్పగా ఆడింది. పిచ్‌ను అర్థం చేసుకుని, పరిస్థితులకు తగినట్లుగా ఆడి జట్టును విజయం వైపు నడిపించింది. సౌమ్య తివారితో కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేసి అండర్ 19 వరల్డ్‌కప్‌ను దేశానికి అందిం చింది. ఉమెన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన ఇంగ్లండ్ కెప్టెన్‌ను స్టన్నింగ్ క్యాచ్ ద్వారా ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపుతిప్పింది. త్రిష పట్టిన క్యాచ్ ఈ టోర్నీకే హైలెట్‌గా నిలిచింది. దాంతో త్రిష సొంతూరైన భద్రాచలంలో క్రీడాభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. మ్యాచ్ ఆద్యంతం టీవీల్లో వీక్షించిన అభిమానులు గెలిచిన అనంతరం రోడ్లపైకి వచ్చి సంబరాలు జరిపారు. బాణాసంచా కాల్చుతూ జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. భద్రాచలంలో జిమ్ నిర్వహించే గొంగడి రామిరెడ్డి కుమార్తె అయిన త్రిషను చిన్నతనం నుంచే క్రికెట్‌లో తీర్చిదిద్దారు. ఎనిమిదేళ్ల వయసులోనే జిల్లాస్థాయి క్రికెట్ పోటీ ల్లో రాణించి ఉమెన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచింది. స్థానిక కళా శాల క్రీడా మైదానంలో త్రిషకు ఓనమాలు నేర్పిన రామిరెడ్డి, తన కూతురును అంతర్జాతీయ క్రీడాకారిణిగా తీర్చిదిద్దేందుకు హైదరాబాద్‌కు కుటుంబాన్ని తరలించి, త్రిషను ఆల్‌రౌండర్‌గా తీర్చిదిద్దారు. కూతురుకు మెరుగైన శిక్షణ ఇప్పించేందుకు ఉద్యోగం కూడా మానేసి ఆమె సక్సెస్ కోసం పరితపించాడు. చివరకు తాను అనుకున్న విధంగా త్రిష అంతర్జాతీయ స్థాయిలో అదరగొట్టడం, మహిళల క్రికెట్‌కు తొలి ఐసిసి టైటిల్ అందించడంతో అతని ఆనందానికి హద్దేలేకుండా పోయింది. మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్ యాంకర్‌తో మాట్లాడుతూ భావోద్వేగానికి గురైంది. ప్రపంచకప్ గెలిచిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. గాల్లో తేలిపోతున్నట్లు ఉంది. టోర్నీలో నాకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ప్రయత్నించా. స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో ఓపెనర్‌గా పంపించారు. ఆ పిచ్ కాస్త భిన్నంగా స్పందించింది. స్పిన్నర్స్‌కు అనుకూలించింది. అందుకే జాగ్రత్తగా ఆడా. ఈ కప్పు గెలవడమే ఇప్పటి వరకు నా జీవితంలో అత్యుత్తమ క్షణం అని త్రిష చెప్పుకొచ్చింది. తమ విజయానికి కృషి చేసిన కోచ్‌లకు కృతజ్ఞతలు తెలిపింది.



# 6వేల మందికి ఫిలిప్స్ ఉద్వాసన!

**న్యూఢిల్లీ, జనవరి 30:** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఫిలిప్స్ మరోసారి కోతలను ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా తమ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల్లో మరో 6వేల మందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీ ఉత్పత్తుల్లో ఒకటైన స్లీప్ రెస్పిరేటర్స్‌లో లోపాల కారణంగా భారీ నష్టాలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకుంది. కాగా కంపెనీ నుంచి వేల సంఖ్యలో ఉద్యోగుల కోతల ప్రకటన వెలువడడం మూడు నెలల్లో ఇది రెండోసారి. తాజా కోతల గురించి కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాయ్ జాకోబ్స్ ప్రకటన చేశారు. కఠినమైన నిర్ణయమే అయినప్పటికీ ఉద్యోగుల సంఖ్యను మరింత తగ్గించుకోక తప్పని పరిస్థితి నెలకొందని వెల్లడించారు. మా పనితీరును మెరుగుపర్చుకోవడం, ఉత్పాదకతను పెంచుకోవడానికి మా పని విధానాన్ని సులభతరం చేసుకోవడం ఇప్పుడు అత్యవసరం. అందుకే కష్టమైనా సరే, 2025 నాటికి దాదాపు 6వేలమంది ఉద్యోగులను తొలగించక తప్పట్లేదు అని జాకోబ్స్ ప్రకటించారు. తాజా లేఆఫ్‌ల్లో భాగంగా 2023లోనే దాదాపు 3వేల మందిని విధుల నుంచి తప్పించనున్నట్లు తెలుస్తోంది. కాగా గతేడాది అక్టోబరులో కంపెనీ 4వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక ఫలితాలను ప్రకటిస్తూ సిఇఒ జాకోబ్స్ ఆ నిర్ణయాన్ని ప్రకటించారు. అంటే రానున్న రెండేళ్లలో కంపెనీ మొత్తంగా 10వేల మంది ఉద్యోగులను తొలగించనుంది.





# అదానీకి హిండెన్‌బర్గ్ స్ట్రాంగ్ వార్నింగ్ !

**వాషింగ్టన్, జనవరి 30:** భారత వ్యాపార వేత్త అదానీని హిండెన్‌బర్గ్ ఇటీవల విడుదల చేసిన సంచలన రిపోర్టు కలలను చిదిమేసింది. దీనిపై ఆయన స్పందిస్తూ భారత్‌పై హిండెన్‌బర్గ్ క్యాలిక్యులేటెడ్ దాడి అని అదానీ అన్నారు. వేగవంతమైన భారత వృద్ధిని అడ్డుకునేందుకు చేసిన కుట్రపూరిత చర్య అని అదానీ అభివర్ణించారు. తన రిపోర్టును విడుదల చేసి గంటలు గడచిన తర్వాత కూడా హిండెన్ బర్గ్ అదానీ విషయంలో వెల్ల డించిన రిపోర్టుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడించింది. దాదాపుగా 413 పేజీల రిపోర్టులో అనేక ప్రశ్నలు లేవనెత్తింది. సోమవారం మరోసారి స్పందించిన హిండెన్ బర్గ్ రీసెర్చ్ జాతీయవాదంతో మోసాన్ని కప్పిపుచ్చలేరని ఘాటు వ్యాఖ్యలు చేసింది. అదానీ గ్రూప్ తన సమాధానంలో వాస్తవ సమస్యల నుంచి దృష్టి మరల్చడానికి ప్రయత్నించిందని ఆరోపించింది. ఆరోపణలకు సమాధానం చెప్పకుండా అదానీ గ్రూప్ జాతీయవాదాన్ని ఆశ్రయిస్తోందని హిండెన్‌బర్గ్ మరోసారి వ్యాఖ్యానించింది. అమెరికా సంస్థ రీసెర్చ్ రిపోర్ట్ విడుదలతో అదానీకి కంటి మీద కునుకు లేకుండా పోయింది. దీంతో నష్టనివారణ చర్యలు ప్రారంభించిన అదానీ గ్రూప్ జాతీయ వార్తా పత్రికలను ఆశ్రయించింది. వాటిలోని మొదటి పేజీల్లో పెద్దపెద్ద యాడ్స్‌తో ఇన్వెస్టర్లు, ప్రజల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేసింది. అదానీ గ్రూప్ హైడ్రోజన్, విమానాశ్రయాలు, రోడ్లు డేటా సెంటర్లు, డిజిటల్‌పై దృష్టిసారించిన వ్యూహాత్మక వ్యాపార పెట్టుబడులను కలిగి ఉందంటూ ప్రకటనలో పేర్కొంది. రీసెర్చ్ రిపోర్ట్ కారణంగా పతనం కొనసాగడంతో గందరగోళంలో ఉన్న ఇన్వెస్టర్లు అదానీ ఎఫ్‌పివోకు కొంతదూరం పాటించారు. అయితే సోమవారం అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్టాక్ పుంజుకోవడంతో రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లకు మొగ్గుచూపారు.



# కోలుకున్న సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జనవరి 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. గత వారం రెండు సెషన్లలో ఏకంగా రూ.10 లక్షల కోట్లు నష్టపోయిన ఇన్వెస్టర్లకు సోమవారం ట్రేడింగ్ కొంత ఊరటనిచ్చింది. సోమవారం ట్రేడింగ్‌లో మధ్యాహ్నం వరకు కొంత నష్టాల్లో ఉన్నా, ఆ తర్వాత మెల్లగా లాభాల బాటపట్టాయి. అదానీ గ్రూప్‌లోని పలు కంపెనీలు షేర్లు కోల్పోయాయి. చివరికిసెన్సెక్స్ 169 పాయింట్లు పుంజుకొని 59,500 వద్ద, నిఫ్టీ కూడా 44 పాయింట్లు క్షీణించి 17,648 పాయింట్ల వద్ద నిలిచింది. ఒక దశలో అత్యధికంగా సెన్సెక్స్ 550 పాయింట్లు కోల్పోయింది. మళ్లీ చివరికి కోలుకుంది. రిలయన్స్ 1.2శాతం, టెక్ మహీంద్రా 0.8శాతం, హెచ్‌సిఎల్ టెక్ 2శాతం చొప్పున లాభపడ్డాయి. వొడాఫోన్ ఐడియా 6శాతం పెరిగింది. అదానీ ఎనర్జీ, అదానీ టోటల్ గ్యాస్ 20శాతం విలువ కోల్పోయాయి. ఇక అదానీ ట్రాన్స్‌మెషీన్స్ 15శాతం నష్టపోయింది. అదానీ విల్మర్, అదానీ పవర్ షేర్ల విలువ కూడా 5శాతం మేర క్షీణించాయి.




# చిప్‌ల కొరతతో ఉత్పత్తిపై ప్రభావం: మారుతి

**న్యూఢిల్లీ, జనవరి 30:** సెమీకండక్టర్ల కొరత ఇంకా కొనసాగుతూనే ఉందని, చిప్‌ల సరఫరాపైనా అనిశ్చితి నెలకొనే ఉందని ఆటోమొబైల్ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా సిఎఫ్ఒ అజయ్ సేత్ తెలిపారు. ఫలితంగా కార్ల ఉత్పత్తిపై ప్రభావం పడుతోందని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ విడిభాగాలతోనే గరిష్ట స్థాయిలో ఉత్పత్తిని పెంచుకునేందుకు కంపెనీ ప్రయత్నాలు చేస్తోందని అజయ్ వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంతో పోలిస్తే మూడో త్రైమాసకంలో సరఫరా కొంత మెరుగుపడినప్పటికీ, ఇంకా పరిస్థితి పూర్తిగా చక్కబడకపోవడంతో డిసెంబర్ త్రైమాసికంలో మారుతి 46వేల పైచిలుకు వాహనాలను ఉత్పత్తి చేయలేకపోయింది. మూడో త్రైమాసికం చివరి నాటికి మారుతి వద్ద 3.63 లక్షల వాహనాలకు ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం కంపెనీకి ఉన్న రెండు యూనిట్లకు మొత్తం 15 లక్షల యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉంది. మరోవైపు కొత్తగా ప్రవేశపెడుతున్న జిమ్నీ, ఫ్రాంక్స్ వాహనాల ద్వారా స్పోర్ట్స్ యుటిలిటీ వాహనాల విభాగంలో లీడర్‌గా ఎదగాలని భావిస్తున్నట్లు అజయ్ చెప్పారు. అటు అమ్మకాలపరంగా చూస్తే పరిశ్రమను మించే స్థాయిలోనే తమ సంస్థ విక్రయాల వృద్ధి ఉండగలదని భావిస్తున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ భారతీ తెలిపారు. మూడో త్రైమాసికంలో మారుతీ సుజుకీ ఇండియా మొత్తం 4,65,911 వాహనాలను విక్రయించింది.




# భారత్ ఎలక్ట్రానిక్స్ తయారీ రూ.1.28 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, జనవరి 30:** రాబోయే ఆర్థిక సంవత్సరంలో భారత ఎలక్ట్రానిక్స్ తయారీ రూ.1.28 లక్షల కోట్లను దాటుతుందని అంచనా వేస్తున్నట్లు ఎలక్ట్రానిక్స్, ఐటి శాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ రంగాన్ని విస్తరించే చర్యలు తీసుకుంటోందని, ఐటి హార్డ్‌వేర్, కాంపొనెంట్ తయారీదారులకోసం ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకాన్ని అమలు చేయనుందని ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. దానివల్ల ఎలక్ట్రానిక్స్ తయారీ వచ్చే యేడాది ప్రారంభానికి రూ.1.28 లక్షల కోట్లకు చేరుకోగలదని అన్నారు. ఇదివరకే మొబైల్‌ఫోన్‌ల ఉత్పత్తి కూడా రూ.లక్ష కోట్లకు అందుకోగలదని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ విభాగం గణనీయంగా వృద్ధి సాధించగలదని తెలిపారు. తయారీకి విలువను జోడించేందుకు ఉత్పత్తిని పెంచాల్సి ఉంటుందని, దీనికోసం తాము కాంపొనెంట్స్, వేరబుల్, ఐటి సర్వర్‌లకు పిఎల్ఐ పథకాన్ని అందించడం లక్ష్యంగా ఉన్నట్లు మంత్రి పేర్కొన్నారు. కాగా ఇప్పటికే ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీ సంఘం ఇఎల్‌సిఐఎన్ఎ సెమీకండక్టర్లు కాకుండా ఇతర ఎలక్ట్రానిక్స్ భాగాలు, కీలక మాడ్యూళ్ల తయారీని పెంచేందుకు ఎనిమిదేళ్ల పాటు 80 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. రాబోయే బడ్జెట్‌లో ఎలక్ట్రానిక్స్ కాంపొనెంట్స్, సెమీ కండక్టర్ తయారీని ప్రోత్సహించే పథకాన్ని మరో నాలుగేళ్ల పాటు పొడిగించాలని అభ్యర్థించింది.




# వాణిజ్యం

## అదానీ గ్రూప్‌ను ప్రశ్నించే హక్కు మాకుంది: ఎల్ఐసి

**న్యూఢిల్లీ, జనవరి 30:** హిండెన్ బర్గ్ రీసెర్చ్ దెబ్బకు అదానీ సామ్రాజ్యం షేక్ అవుతోంది. స్టాక్ మార్కెట్లో ఈ కంపెనీ షేర్ల విలువ భారీగా పడిపోతోంది. లక్షల కోట్లు ఆవిరి అయిపోతున్నాయి. అదానీకి సంబంధించిన కంపెనీల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్‌ఆఫ్‌ఇండియా (ఎల్ఐసి), ఎస్‌బిఐ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు కూడా పెట్టుబడులు పెట్టాయి. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్ యాజమాన్యంతో మాట్లాడుతామని ఎల్ఐసి తాజాగా ప్రకటించింది. తాము అదానీ సంస్థల్లో భారీగా పెట్టుబడులు పెట్టామని, అవసరమైన మేరకు ప్రశ్నించే హక్కు తమకు ఉందని వ్యాఖ్యానించింది. ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ కుమార్ సోమవారం మాట్లాడుతూ 'వాస్తవ స్థితి ఏమిటో మాకు తెలియదు, మేం అదానీ గ్రూప్‌లో పెద్ద పెట్టుబడిదారులం. కాబట్టి అవసరమైన ప్రశ్నలు అడిగే హక్కు మాకు ఉంది. మేం కచ్చితంగా వారితో సంప్రదింపులు జరుపుతాం' అని వెల్లడించారు. మరోవైపు తమ కంపెనీపై హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణలన్నీ అబద్ధాలని అదానీ గ్రూప్ చెప్పింది. తమ గ్రూప్ వ్యాపారాల్లో ఎలాంటి అవకతవకలు కనుగొనలేకపోయిందని అదానీ గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జుగేశ్ ఇందర్ సింగ్ చెప్పారు. ఈ ఆరోపణలను తమ కంపెనీపై చేసిన దాడిగా మాత్రమే చూడకూడదని, దేశీయ సంస్థల స్వాతంత్ర్యం, సమగ్రత, విశ్వసనీయత, దేశ అభివృద్ధిపై దురుద్దేశపూర్వక దాడిగా చూడాలని కోరారు.

## పతంజలి ఫుడ్స్ నికరలాభం రూ.269 కోట్లు

**న్యూఢిల్లీ, జనవరి 30:** ప్రైవేట్ రంగ సంస్థ పతంజలి ఫుడ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. అక్టోబర్-డిసెంబర్‌లో నికర లాభం 15శాతం వృద్ధితో 269 కోట్ల రూపాయలకు చేరింది. గతేడాది ఇదే కాలంలో 234 కోట్ల రూపాయలు సాధించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా 26శాతం పెరిగి 7,964 కోట్ల రూపాయలకు చేరింది. గతంలో రుచీ సోయా ఇండస్ట్రీస్‌గా కార్యకలాపాలు సాగించిన కంపెనీ గత మూడవ త్రైమాసికంలో 6,301 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించింది. కాగా ఈ యేడాది తొలి 9 నెలల్లో నికర లాభం రూ.572 కోట్ల నుంచి రూ.623 కోట్లకు బలపడింది. మొత్తం ఆదాయం రూ.17,608 కోట్ల నుంచి రూ.23,858 కోట్లకు పెరిగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.